అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 24-3-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 31 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50



బీజేపీ పీడను వదిలించాలి

ఆ పార్టీకి మానవ ధర్మం అక్కర్లేదు.. మనుధర్మం కావాలి

ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా కాలరాస్తోంది

CPIM జన చైతన్య యాత్ర



- హామీలు ఇచ్చి గెలిచిన ఎంపీ ఏం చేస్తున్నారు :సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవి రాఘవులు
- ఆదిలాబాద్‌లో జన చైతన్య యాత్ర ప్రారంభం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి(మెదపట్ల సురేష్)

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ దుష్ట పరిపాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వ పీడను వదిలించుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవి రాఘవులు స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం మానవ ధర్మాన్ని చెబితే బీజేపీ మాత్రం మనుధర్మం అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. వ్యక్తుల స్వేచ్ఛను హరిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని... కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం దళితులు, గిరిజనులను బతకనీయడం లేదని తెలిపారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రెండోదశ జనచైతన్యయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైంది. పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు ...2లో

ఎకరానికి రూ. 10 వేలు..

పంట సాగు చేసిన రైతులకే సాయం

- కౌలు రైతులనూ ఆదుకుంటాం
- సహాయం కింద వెంటనే రూ.228 కోట్లు విడుదల చేస్తాం
- గతంలో కేంద్రానికి నివేదిక ఇచ్చినా పైసా ఇవ్వలే..
- అందుకే ఈసారి పంట నష్టంపై నివేదిక ఇవ్వం : సీఎం కేసీఆర్
- కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో పంటల పరిశీలన
- రైతుల పరిస్థితిని వివరించిన సీపీఐ(ఎం),సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు

నవతెలంగాణ- బోనకల్(ఖమ్మం)/ వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ కరీంనగర్

అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కౌలు రైతులు కూడా నష్టపోయారని, వారినీ ఆదుకుంటామని చెప్పారు. ఎకరాకు రూ.10 వేలు పరిహారం అందిస్తామన్నారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను గురువారం సీఎం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలో అకాల వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో సీఎం కేసీఆర్ సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్ రాజుతో ...9లో




ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇవ్వాలి

కౌలు రైతులకు నేరుగా సాయం చేయాలి : సీఎంకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వినతి 9లో..

రాహుల్‌కు జైలు

పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు తీర్పు..

- 2019లో 'మోడీ' ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యల ఫలితం
- హైకోర్టులో అప్పీలుకు బెయిల్ మంజూరు
- 30 రోజుల పాటు శిక్ష నిలుపుదల



న్యూఢిల్లీ : పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనాయకుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీని గుజరాత్‌లోని సూరత్ కోర్టు దోషిగా తేల్చింది. ఆయనకు రెండేండ్ల జైలు శిక్షను విధించింది. అనంతరం హైకోర్టులో అప్పీలుకు వెళ్లడానికి బెయిల్‌ను కూడా మంజూరు చేసింది. ఈ మేరకు శిక్షను 30 రోజుల పాటు నిలుపుదల చేసింది. 2019లో 'మోడీ' ఇంటిపేరుపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఈ శిక్ష ఖరారైంది.

భారత శిక్షా స్మృతిలోని సెక్షన్లు 499, 500 కింద రాహుల్ గాంధీ దోషిగా తేలారని న్యాయవాది కేతన్ రేషమ్‌వాలా తెలిపారు. " రెండేండ్ల శిక్షను విధించారు. అప్పీలు కోసం 30 రోజుల పాటు కోర్టు ఆయనకు (రాహుల్ గాంధీ) బెయిల్‌ను ప్రసాదించింది. శిక్ష సస్పెండ్ అయింది" అని రేషమ్‌వాలా తెలిపారు.

రాహుల్ ట్వీట్

సూరత్ కోర్టు తీర్పు అనంతరం రాహుల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. " నా మతం సత్యం, అహింసపై ఆధారపడి ఉంటుంది. సత్యం నా దైవం. అహింసా దానిని సాధించే ఆయుధం" అని మహాత్మా గాంధీ వ్యాఖ్యలను ఆయన జోడించారు.

ఏమిటీ ఈ కేసు?

2019 సాధారణ ఎన్నికల సందర్భంగా రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై బీజేపీ సూరత్ పశ్చిమ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేశ్ మోడీ ఆయనపై పరువు నష్టం దావా వేశారు. "దొంగలందరికీ మోడీ అనే సాధారణ ఇంటి పేరు ఎలా వచ్చింది" అని రాహుల్ వ్యాఖ్యానించారని సూరత్ కోర్టును ఆశ్రయించారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్నాటకలోని కోలార్‌లో జరిగిన ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుదారు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. మొత్తం మోడీ వర్గాన్ని ఇది అవమానపర్చేలా ఉన్నదని పూర్ణేశ్ మోడీ చెప్పారు.

గత శుక్రవారమే తుది వాదనలు

ఈ పిటిషన్‌పై కోర్టు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేటు హె.హెచ్. వర్మ గత శుక్రవారమే తుది వాదనలు విన్నారు. తుది తీర్పును గురువారం ...9లో



విప్లవ వీరులకు వందనం

భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ(ఎం) నేతల ఘన నివాళి

న్యూఢిల్లీ : స్వాతంత్ర సమరయోధులు, యువ విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు సీపీఐ(ఎం) ఘన నివాళి అర్పించింది. ఈ మేరకు షహీద్ దివస్ సందర్భంగా గురువారం నాడిక్కడ భగత్ సింగ్ రోడ్డులోని భగత్ సింగ్ విగ్రహానికి పూలతో పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, సుభాషిణీ అలీ, తపన్ సేన్, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్, మురళీధరన్, రాజేంద్ర శర్మ, కేంద్ర కమిటీ సభ్యులు ఎఆర్ సింధూ, ఏఐకేఎస్ కోశాధికారి కృష్ణప్రసాద్ తదితరులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమరవీరులు భగత్ సింగ్, ...9లో

బయటపడుతున్న బాగోతం

పేపర్ లీకేజీ కేసులో 12కు చేరిన నిందితులు

- సిట్ ఆఫీస్‌కు వెళ్లిన రేవంత్ రెడ్డి
- ఉద్రిక్తత.. పోలీస్ బందోబస్తు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ ఇంటి దొంగల బాగోతం బయటపడుతోంది. ప్రశ్నాపత్రం లీకేజ్ కేసులో సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే, గురువారం సిట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లీకేజ్ కేసులో తొలుత 9మందిని సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా గ్రూప్-1 రాసి టాప్ మార్కులు సాధించిన రమేష్, షమీమ్, సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. రమేష్ టీఎస్‌పీఎస్సీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కాగా, షమీమ్ శాశ్వత ఉద్యోగి, సురేష్ గతంలో టీఎస్‌పీఎస్సీ టెక్నికల్ సెక్షన్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేశాడు. గ్రూప్1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 127మార్కులు రాగా, రమేశ్‌కు 122 వచ్చాయి. ముగ్గురి అరెస్టుతో ఈ కేసులో నిందితుల సంఖ్య 12కు చేరింది. గురువారం మరోసారి లక్ష్మిని సిట్ అధికారులు విచారించారు. రాబోయే రోజుల్లో ఈ కేసులో మరిన్ని అరెస్టులు పెరిగే అవకాశముంది.

20 మంది వారే..

గ్రూప్ 1 పరీక్షలో 103 మందికి వందకుపైగా మార్కులు వచ్చినట్టు సిట్ గుర్తించింది. అయితే, అందులో 20 మంది టీఎస్‌పీఎస్సీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. దీంతో సిట్ అధికారులు టీఎస్‌పీఎస్సీలో పని చేస్తున్న రాజశేఖర్ రెడ్డి సహా 42 మందికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఎఫ్ఐఆర్ జాబితాలో చేర్చారు.

నిందితుల కస్టడీ పొడిగింపు

పేపర్ లీకేజీ కేసులో నిందితుల కస్టడీ గురువారంతో ముగియడంతో పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో మరిన్ని ఆధారాలు ...2లో

48 గంటల్లో నివేదిక సమర్పించాలి

సీఎస్‌కు రాజ్‌భవన్ లేఖ 9లో..

అంగట్లో వ్యక్తిగత డేటా

16.8 కోట్ల మంది వివరాలు చోరీ..విక్రయం

- దేశంలో అతిపెద్ద సైబర్ స్కామ్
- ముఠా అరెస్టు : సీపీ స్టీఫెన్ రవీంద్ర



వివరాలు 2లో..

గ్యాస్ సబ్సిడీకి కోత

రూ.44,647 కోట్లు

రూ.861 పెరిగిన గ్యాస్ ధర



వివరాలు 2లో..

బ్లాక్ ఇంక్‌పై హిండెన్‌బర్గ్ బాంబు

ట్విటర్ మాజీ బాస్ డోర్సే అక్రమాలు వెల్లడి




వివరాలు 9లో..



జనచైతన్య యాత్రపై పోలీసుల వీరంగం

నిర్మల్‌లో అడ్డుకునే యత్నం

- వేదికపైకి వచ్చి మైక్ కట్ చేసిన డీఎస్పీ
- ఆర్ఎస్ఎస్, బీజేపీ వంత పాడిన పోలీసులు : ఎస్.వీరయ్య
- దాడిపై తమ్మినేని ఖండన



నవతెలంగాణ విలేకరి- నిర్మల్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రపై పోలీసులు దాడి చేశారు. నిర్మల్ జిల్లాలో యాత్ర ప్రధాన ప్రచారకర్త.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతుండగానే.. డీఎస్పీ జీవన్‌రెడ్డి వేదిక మీదకు దూసుకొచ్చారు. మైక్ కట్ చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీ వేదిక మీదకు దూసుకురావడమే కాకుండా.. వారించిన కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించారు. మైక్ వైర్లు లాగేశారు. లైట్లు ఆపేశారు. కరెంటు వైర్లను తెంచేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కార్యకర్తలపై కేసులు పెడతామని డీఎస్పీ బెదిరించారు.

"రాష్ట్ర డీజీపీ పర్మిషన్ ఇచ్చిన తరువాత మీరెలా మా సభను ఆపుతారు? మా వేదిక మీదకు మీరెలా వస్తారు? రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీ పోలీసులంతా పని చేస్తున్నారా? మేము బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తే మీరెందుకు ఉలిక్కి పడుతున్నారు? నిర్మల్ పోలీసులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ముసుగుగా పని చేస్తున్నారా?' అని ఎస్.వీరయ్య, యాత్ర ప్రతినిధి బృందం అడివయ్య, స్కైలాబ్, ఆశయ్య, జయలక్ష్మి, జగదీష్, లెల్లెల బాలకృష్ణ నిర్మల్ డీఎస్పీని వేదిక మీదనే నిలదీశారు. దాంతో ఎలాంటి సమాధానమూ చెప్పకుండా వెళ్లిపోయిన డీఎస్పీ.. మళ్లీ సభ పున:ప్రారంభమవ్వగానే వేదిక వద్దకు దూసుకొచ్చి అరాచకం ...2లో



బిజినెస్

ఇంధన ధరలపై ఆందోళన

- 52 శాతం మంది అసహనం • మొబిలిటీ సర్వేలో వెల్లడి



హైదరాబాద్:దేశంలోని మెజారిటీ మధ్య తరగతి ప్రజలు అధిక ఇంధన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాలలో కార్ల యజమానులు అసహనం ప్రకటించారు. ఇంధన ధరల పెంపుదల తమపై తీవ్ర ప్రభావం చూపిందని దాదాపు 52 శాతం మంది ప్రజలు ఎంజి మోటార్స్ సర్వేలో పేర్కొన్నారు. ఈ సంస్థ కోసం నీల్సన్ సంస్థ అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేను నిర్వహించింది. దేశంలోని అహ్మదాబాద్, బెంగళూరు, పూణె, ముంబయి, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నయ్, హైదరాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది నగరాల ప్రజలను భాగస్వామ్యం చేసింది. ఈ నగరాలలో ఎక్కువ భాగం వారి రోజువారీ ప్రయాణ సమయంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను గుర్తించింది. అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేకు స్పందించిన వారిలో 18 నుంచి 37 ఏళ్ల వయస్సు ఉన్న పురుషులు, స్త్రీలు ఉండగా, వారి ఇంట్లో కనీసం ఒక కారు ఉంది.

రిపోర్ట్ వివరాలు.. సర్వేలో పాల్గొన వారిలో దాదాపు 50 శాతం మంది ప్రతి నెలా ఇంధనం కోసం నెలకు రూ.6,000 కన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదలతో 56 శాతం మంది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందని హైదరాబాద్ వాసులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సమీక్షకు స్పందించిన వారిలో 62శాతం మంది ట్రాఫిక్ రద్దీతో ప్రయాణ సమయం పెరిగిందని అభిప్రాయపడ్డారు. పలు నగరాల్లో సర్వేకు స్పందించిన వారిలో 74 శాతం మంది తగినంత పార్కింగ్ మౌలిక సదుపాయాలను సాధారణ సమస్యగా ఉందన్నారు. దాదాపు 64 శాతం మంది వ్యక్తులు పార్కింగ్ అందుబాటులో లేకపోవడం వల్ల తమ కార్లను ఉపయోగించకూడదని నిర్ణయించుకున్నామని లేదా పార్కింగ్ లభ్యతకు అనుగుణంగా తమ ప్లాన్‌లను సర్దుబాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇప్పటికీ పెట్రోల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు. "అర్బన్ మొబిలిటీ హ్యాపీనెస్ సర్వే ఫలితాలు భారతీయ వినియోగదారుల డ్రైవింగ్ ప్రవర్తన, మొబిలిటీ సొల్యూషన్‌ల కోసం వారి ప్రాధాన్యతలపై మాకు విలువైన సమాచారం లభించింది. కార్ల యజమానులు తమ వాహనాల పనితీరు, ఫీచర్లతో పాటు సౌలభ్యం, భద్రత, మొత్తం డ్రైవింగ్ అనుభవానికి కూడా ప్రాధాన్యత ఇస్తారని సర్వే స్పష్టంగా తేటతెల్లం చేసింది. అత్యాధునిక మొబిలిటీ సొల్యూషన్‌లను అందించేందుకు మా బ్రాండ్ మా వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండవలసిన ప్రాముఖ్యతను మేము అర్థం చేసుకున్నాము" అని ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నుంచి రెగాలియా గోల్డ్ క్రెడిట్ కార్డ్

న్యూఢిల్లీ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధిక ఆదాయం కలిగిన వారి కోసం తన రెగాలియా శ్రేణీ క్రెడిట్ కార్డ్‌లను ఆవిష్కరించినట్లు తెలిపింది. అసమానమైన ఫీచరు, ప్రయోజనాలతో కూడిన సూపర్ ప్రీమియం రెగాలియా గోల్డ్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. ప్రయాణం, లైఫ్‌స్టైల్ ప్రయోజనాలు కలిగిన ఈ కార్డ్ ద్వారా ప్రీమియం బ్రాండ్‌ల సేకరణను అనుమతిస్తుందని పేర్కొంది. అయితే ఇది అధిక ఆదాయం కలిగిన వ్యక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. వార్షిక ఖర్చుల ఆధారంగా ఏడాదికి రెండు విమానయాన టికెట్లను పొందే వీలుందని పేర్కొంది.

క్లియర్ ప్రీమియం బ్రాండ్ అంబాసీడర్‌గా హతిక్



హైదరాబాద్: క్లియర్ ప్రీమియం వాటర్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌ను నియమించుకున్నట్లు ప్రకటించింది. దేశ్‌కి క్లియర్ అనే నినాదంతో నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఈ బ్రాండ్‌ను తీసుకు వస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపకర సిఇఒ నయన్ షా పేర్కొన్నారు. ప్రజల కు నాణ్యమైన, స్వచ్ఛమైన నీటిని చేరవేయాలనే మా ప్రయాణంలో హతిక్ రోషన్ బాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయనకు ఉన్న అభిమానులు అభిమానించే వారు తమ నీటిని కూడా అభిమాని స్తారని భావిస్తున్నామన్నారు.

తోషిబాకు రెండు భారీ ఆర్డర్లు



హైదరాబాద్ : భారత్‌లో రెండు భారీ ఆర్డర్లు దక్కాయని తోషిబా ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టిటిడిఐ) తెలిపింది. జిఐఎస్ ఆంధ్రప్రదేశ్ సోలార్, విండ్ రెన్యూవబుల్ ప్రాజెక్ట్ 400కెవి పూలింగ్ సబ్‌స్టేషన్‌లలో అవుట్‌డోర్ గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్స్ (జిఐయస్) కోసం తమకు ఆర్డర్ దక్కిందని పేర్కొంది. ఎపిలోని ఆలమూరు, కోడమూరు వద్ద సోలార్, విండ్ రెన్యూవబుల్ ప్రాజెక్టు సబ్ స్టేషన్లలో 400కెవి వోల్టేజ్ లెవల్స్‌లో ఏర్పాటు చేయడానికి కాంట్రాక్టు లభించిందని పేర్కొంది. అదే విధంగా పవర్ ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ల అభివద్ధి, విస్తరణల కొరకు గోవా జెల్డెమ్‌లోని కొత్త రెండు 500ఎంవివి సబ్ స్టేషన్‌లో 400కెవి లో 23 యూనిట్లు, 220కెవిలో 9 యూనిట్లకు, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్ (జిఐయస్) కొరకు ఆర్డర్లు వచ్చినట్లుగా టిటిడిఐ సిఎండి హిరోషి ఫర్తరతాలి తెలిపారు. ఈ ఆర్డర్లతో దేశంలో గ్రీన్ ఎనర్జీని ప్రవేశపెట్టే ఒక నూతన అధ్యాయనానికి దోహదపడటానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు.

గ్యాస్ సబ్సిడీకి కోత

రూ.44,647 కోట్లు

- పెట్రోల్ రూ.63, కిరోసిన్ రూ.62.83 : కేంద్ర మంత్రి రామేశ్వర్ తేలి

న్యూఢిల్లీ : వంటగ్యాస్ ధర రూ.861 పెరిగిందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2004 ఏప్రిల్ 1 నాటికి గ్యాస్ ధర రూ.241.60 ఉంటే, 2021 ఫిబ్రవరి 4 నాటికి రూ.719 పెరిగిందనీ, ప్రస్తుతం (2023 మార్చి 1) రూ.1,103 పెరిగిందని అన్నారు. అలాగే పెట్రోల్ లీటర్ రూ.33.71 ఉంటే, రూ.96.72కి (రూ.63.01) పెరిగిందనీ, కిరోసిన్ లీటర్ రూ.9.26 ఉంటే, రూ.72.09 (రూ.62.83) పెరిగిందని తెలిపారు.

గ్యాస్ సబ్సిడీ కట్..

వంట గ్యాస్ సబ్సిడీ రూ.44,647 కోట్ల తగ్గించినట్లు కేంద్ర మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. 2013-14లో గ్యాస్ సబ్సిడీ రూ.46,458 కోట్లు ఉంటే, దాన్ని 2021-22 నాటికి రూ.1,811 కోట్లకు తగ్గించినట్లు పేర్కొన్నారు.

నిరుద్యోగ రేటు 12.4 శాతం

దేశంలో యువతలో 12.4 శాతం నిరుద్యోగ రేటు నమోదు అయిందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2021-22లో 15-29 ఏళ్ల మధ్య యువతి, యువకుల్లో 12.4 శాతం నిరుద్యోగం రేటు నమోదు అయిందని తెలిపారు.

మైనార్టీ బడ్జెట్ రూ.2,407 కోట్లు తగ్గింపు

2022-23 బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి రూ.2,407.84 కోట్లు తగ్గించినట్లు కేంద్ర మైనార్టీ మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022-23 బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి రూ.5,020.50 కోట్లు అంచనా వేశామని, అందులో రూ.2,612.66 కోట్లకు సవరించినట్లు తెలిపారు. గతేడాది బడ్జెట్‌లో సవరించిన బడ్జెట్ రూ.4,346.45 కోట్లు కాగా, ఈ ఏడాదిలో రూ.2,612.66 కోట్లకి తగ్గింది.

2026 తరువాతే నియోజకవర్గాల పునర్విభజన

2026 తరువాత జరిగే మొదటి జనాభా లెక్కల ప్రకారమే ఎంపి, ఎమ్మెల్యేల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరుగుతోందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఎంపీ జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. నియోజకవర్గాల సరిహద్దుల రీడిజైనింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేదని పేర్కొన్నారు.

పసుపుబోర్డు ఒడిసిన ముచ్చటేనా?

పసుపు బోర్డుపై కేంద్రం యూటర్న్

- మాటతప్పిన బీజేపీ ఎంపీ.. మోసపోయిన రైతులు
- ఎన్నికలకు ముందు 5 రోజుల్లో బోర్డు అంటూ ప్రచారం
- ఉత్తుత్తిగానే బాండ్ పేపర్.. దాని ఊసే ఎత్తని కాషాయ నేతలు
- మసాలా దినుసుల కార్యాలయం ఏర్పాటుతో మమ

నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తామంటూ బీజేపీ జాతీయ నేతలు నమ్మబలికారు. అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో పాటు పలువురు కేంద్రం నేతలు ఇచ్చిన ఈ వాగ్దానం అటకెక్కింది. పసుపు బోర్డు ఏర్పాటు చేయకపోతే ఎంపీ పదవికి రాజీనామా చేసి రైతుల ఉద్యమానికి నేతృత్వం వహిస్తానన్న ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ కూడా రాసిచ్చారు. అది కూడా ఉత్త మాటే అయింది. బోర్డు పేరుతో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందింది బీజేపీ. ఆ తరువాత బోర్డు హామీనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొందపెట్టింది. నిజామాబాద్‌లో మసాలా దినుసుల కార్యాలయం ఏర్పాటు చేసి మమ అనిపించింది. పసుపు బోర్డుతోనే ఆర్మూర్ రైతుల సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న ఎంపీ అరవింద్.. గెలిచిన తరువాత బోర్డు ఒడిసిన ముచ్చటేనని తేల్చేశారు.

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా పసుపు పంటకు పెరెన్నికగన్నది. దేశంలో ఉత్పత్తి అయ్యే పంటలో ఒక ప్రధాన భాగం జిల్లా నుంచి ఉన్నది. మార్కెట్ సౌకర్యం లేక ప్రతియేటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లాలో పసుపు బోర్డు డిమాండ్ దశాబ్దాల నుంచి ఉన్నది. 2019 లోక్‌సభ సమయంలోనూ పసుపు రైతులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఆ ఎజెండాతోనే ఎన్నికల్లో 170 మందికి పైగా రైతులు ఎన్నికల్లో నిల్చున్నారు. ఆ సమయం లో బోర్డు డిమాండ్‌ను బీజేపీ తనకు అనుకూలంగా మలుచు కుంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ధర్మపురి అరవింద్ తనను గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తా మని పలు సభల్లో హామీనిచ్చారు. ఒక వేళ బోర్డు ఏర్పాటు చేయక పోతే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఏకంగా బాండ్ పేపర్ రాసిచ్చారు. ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల తదితర అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రధాన చౌరస్తాల్లో బాండ్ పేపర్ ప్రతులను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సైతం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. అప్పటికే కేంద్రంలో బీజేపీ సర్కారు ఉండటంతో.. బోర్డు ఏర్పాటు సాధ్యమవుతుందని ఇక్కడి రైతాంగం నమ్మి గత లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అరవింద్‌ను గెలిపించారు. అప్పటి ఎంపీ, కేసీఆర్ కుమార్తె కవితపై అరవింద్ 70,875 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

రైతుల ఆశలు అడియాసలు

అరవింద్ గెలిచిన తర్వాత బోర్డుపై రైతాంగం పెట్టుకున్న ఆశలు అడియాసలయ్యాయి. మొదట దాటవేస్తూ వచ్చిన ఎంపీ.. ఆ తరువాత బోర్డుకు మించింది తీసుకొస్తామంటూ చెప్పుకొచ్చారు. ఆ తరువాత పసుపు దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకోబో తున్నట్టు చెప్పారు. చివరాకరకు పసుపు బోర్డు స్థానంలో 'స్పైసెస్ బోర్డ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసును ఏర్పాటు చేశారు. గతంలో ఈ కార్యాలయం వరంగల్‌లో ఉండగా.. దాన్ని నిజామాబాద్‌కు తరలించి మమ అనిపించారు. ఈ కార్యాలయంతో పసుపు రైతులకు ఏం ప్రయోజనం లేదు.

పసుపు బోర్డు ఏర్పాటు చేయబోం : కేంద్రం

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయబోమని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా చెప్పింది. గతంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. మసాలా దినుసుల బోర్డు 50కి పైగా మసాలాలను పర్యవేక్షిస్తోందని, అందులో పసుపు కూడా అంతర్భాగమని స్పష్టం చేసింది.

బీజేపీ ఎంపీపై ఆగ్రహం

ప్రత్యేక పసుపు బోర్డు ఉంటే.. పసుపు దిగుబడికి అవసరమైన చర్యలు తీసు కోవడం, నూతన వంగడాలు సృష్టించ డంతో పాటు పండిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేం దుకు ప్రత్యేకంగా చర్యలు తీసు కుంటుందని రైతులు భావిం చారు. అదేదీ జరగలేదు. పసుపు రైతులు ఎంపీ అరవింద్‌పై, బీజేపీపైనా తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. మోసపోయామని ఆగ్రహం తో ఉన్నారు. బీజేపీ నేతలు, ఎంపీ అరవింద్‌ను రైతులు నిల దీస్తున్నారు.



బీజేపీ పీడను వదిలించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎస్.వీరయ్య నేతృత్వంలో ఈ జనచైతన్య యాత్ర జరుగుతోంది. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ యాత్రను బీవీ రాఘవులు ప్రారంభించారు. పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

దేశాన్ని లూటీచేయడమే బీజేపీ పని

'బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేండ్లు అవుతోంది. ఆ పార్టీ డబుల్ ఇంజన్ ఉండాలని చెబుతోంది. ఆదిలాబాద్‌లో ఆ పార్టీ ఎంపీని కూడా గెలిపించారు. కానీ ఆదిలాబాద్ జిల్లాను ఎందుకు అభివృద్ధి చేయడం లేదు. 2014లో ఓటువేసి గెలిపిస్తే అచ్ఛేదిన్ వస్తాయని మోడీ చెప్పారు. ప్రతి ఏడాది 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు దేశంలో 16కోట్ల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండాలి కానీ ఇవేమీ జరగలేదు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగాలను తీసివేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారు. ఇవేనా అచ్ఛేదిన్ అంటే' అని రాఘవులు ప్రశ్నించారు. స్విస్ బ్యాంకులో దాచుకున్న రూ.లక్షల కోట్లను తీసుకొచ్చి అందరికీ పంచుతామని, నేరుగా పేదల ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు. కానీ ఎక్కడా జమ అయిన దాఖలాలు లేవు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ డబ్బులు స్విస్ బ్యాంకులకు వెళ్తున్నాయని తెలిపారు. అదాని దోచుకున్న డబ్బులన్ని అక్కడికే వెళ్తున్నాయని చెప్పారు. 1998లో మూతపడిన సీసీఐని ఇప్పటి వరకు తెరవలేదు. ఈ పరిశ్రమ ప్రభుత్వ రంగమే కదా? ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. చుట్టుపక్కల 14లక్షల ఎకరాల్లో పత్తి పండుతుంది. ఇక్కడ కనీసం 10 పరిశ్రమలు పెట్టొచ్చు. అయినా వాటి గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీగా గెలిపిస్తే సీసీఐని తెరిపిస్తామని హామీనిచ్చిన స్థానిక బీజేపీ ఎంపీ ఏం చేస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని లూటీ చేయడం, ప్రజలను మోసం చేయడమే మోడీ పనిగా పెట్టుకున్నారని విమర్శిం చారు. వెనుకబడిన ప్రాంతాలకు రూ.50కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు కానీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వేలైన్‌ను పట్టించుకోవడం లేదని, గిరిజన యూనివర్సిటీ పెట్టడం లేదన్నారు.

స్వేచ్ఛ లేకుండా పోయింది

మోడీ మన్‌కీబాత్ అంటున్నారు. కానీ ఎవరైనా మనసులో మాట చెప్పినా, ప్రశ్నించినా వారిపై ఈడీ, సీబీఐ, ఎన్ఐఏ వంటి వారిని పంపిస్తున్నారని రాఘవులు అన్నారు. సిసోడియా, కవితతో పాటు ఎల్‌డీఎఫ్ మంత్రుల దగ్గరికి కూడా ఈ సంస్థలను పంపించారని గుర్తుచేశారు. బీజేపీ వాళ్ల జోలికి మాత్రం వెళ్లడం లేదని, వారి స్నేహితులకు ఒక రూలు, వేరే వారికి మరో రూలు ఉంటుందా అని ప్రశ్నించారు. ఆంధ్రాకు సీబీఐ, ఇన్‌కంట్యాక్స్ వారు కూడా వెళ్లడం లేదని తెలిపారు. ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. మేధావులను జైళ్లలో పెడుతున్నారని అన్నారు. ప్రకృతికి మనుషులకు మధ్య తేడాలు లేవని, కానీ బీజేపీకి మాత్రం మనుషుల మధ్య తేడాలు ఉంటాయని చెప్పారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెంచి తన్నుకుచచ్చేలా చేస్తోందని, ఇలా ఉంటే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీజేపీ మత కలహాలు తప్ప అభివృద్ధి గురించి మాట్లాడటం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇలా మిగతా అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో బీజేపీని వదిలించుకోలేకపోతే చాలా ప్రమాదం మంచుకొస్తుందని, ప్రజలు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచించారు. సీపీఐ(ఎం) సమానత్వం కోసం పోరాడుతుందని, రైతుకు గిట్టుబాటు ధర, అంగన్‌వాడీల క్రమబద్ధీకరణ ఇలా పేద వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తుందని తెలిపారు.

బడాబాబుల బొజ్జలు నింపుతోంది

బీజేపీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన, ప్రమాదకర పాలన సాగిస్తోందని పేదల మూలుగలను పీల్చి బడాబాబుల బొజ్జలు నింపుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ప్రజల అమాయకత్వం, వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని మోసం చేయడం నేర్చుకుందని వివరించారు. మోడీ అంబానీ, ఆదానీల బొజ్జలు నింపే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోడు సమస్యలపై సీపీఐ(ఎం), వామపక్షాలు పోరాటం చేసినట్టు ఎవరూ చేయలేరని వ్యాఖ్యానిం చారు. ఇండ్ల స్థలాలు, కనీస వేతనాల పెంపు కోసం, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల్లో ఎర్రజెండా ముందు వరుసలో ఉందని తెలిపారు. బీజేపీ మహమ్మారి ప్రమాదాన్ని గుర్తించకపోతే ఆదిలాబాద్‌కే కాకుండా దేశానికి కూడా తీవ్రనష్టమని వ్యాఖ్యానించారు. గిరిజనుల జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని అనేక ఏండ్లుగా పోరాడు తున్నా మోడీ పెంచేందుకు సిద్ధంగా లేరని, ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌ను సవరించి దాని కోరలు పీకేసి దళితులు, గిరిజనులను వంచిస్తోందని తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతుందని ఇక్కడ బీజేపీ ఎంపీని గెలిపించారని, కానీ సీసీఐని తుక్కు కింద అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎంపీ సోయం ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సీసీఐ భూములను కొంత మంది కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.

ఎంపీ సోయం బాపురావుకు సోయి ఉంటే గిరిజనులను మోసం చేసిన బీజేపీ పార్టీ అవసరం లేదని చెప్పాలని, ఆయన ఈ ప్రకటన చేస్తే పార్టీ తరుపున సన్మానం చేస్తామన్నారు. ఆదిలాబాద్‌లో 365 ఎకరాలు విమానాశ్రయం కోసం భూమి ఉందని, ఇక్కడ విమానాశ్రయం నిర్మించే బాధ్యత మోడీకి లేదా అని ప్రశ్నించారు. బహిరంగ సభలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీజీ. నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జయలక్ష్మీ, పి.ఆశయ్య, టి.స్కైలాన్‌బాబు, ఎం. ఆడివయ్య, ఎల్.బాలకృష్ణ, జగదీష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్. వీరయ్య

బయటపడుతున్న బాగోతం

(మొదటిపేజీ తరువాయి)

సేకరించాల్సి ఉందని సిట్ అధికారులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుల కస్టడీని పొడిగించాలని కోరారు. ఇదిలా ఉండగా, 9 మంది నిందితులకు ఈనెల 28వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. తాజాగా అరెస్టయిన ముగ్గురికి ఏప్రిల్ 6వ తేదీ వరకు(14రోజుల) రిమాండ్ విధించింది. వైద్యపరీక్షల అనంతరం నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

భారీ బందోబస్తు.. కాంగ్రెస్ శ్రేణుల అరెస్ట్

సిట్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సిట్ కార్యాలయానికి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో లిబర్టీ, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్‌తోపాటు సిట్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిట్ కార్యాలయంలోకి రేవంత్ వెళ్లే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు సైతం దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. బారికేడ్లను తోసేశారు. ఈ క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. దాంతో పలువురిని అరెస్టు చేశారు.

కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వాలి: రేవంత్ రెడ్డి



తన ఆరోపణలపై ఆధారాలను సిట్ అధికారులకు అందజేసినట్టు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. తనకు ఇచ్చినట్టే మంత్రి కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హవాలా ద్వారానే ఈ స్కామ్ జరిగిందన్నారు. గ్రూప్1లో ఎన్ఆర్ఐలు సైతం పరీక్ష రాశారని, ఈ స్కామ్‌లో నగదు రూపంలో లావాదేవీలు జరిగాయి కాబట్టి సీబీఐ విచారణకు ఆదేశించాలన్నారు.

జనచైతన్య యాత్రపై పోలీసుల వీరంగం

(మొదటిపేజీ తరువాయి)

సృష్టించేందుకు ప్రయత్నించారు. సభికులు, కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. 'సాయంత్రం ఐదు గంటల తరువాత సభ జరుపుకోమని తమ పార్టీ స్థానిక జిల్లా కమిటీకి అనుమతినిచ్చారు. ఇప్పుడేమో ప్రభుత్వ ఆఫీసు పక్కనే ఉన్నందున కార్యకలాపాలకు ఆటంకం జరుగుతుందని సాకు చూపెట్టి బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూకలు పోలీసుల రూపంలో సభ మీద దాడి చేస్తున్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాయంత్రం ఐదు తరువాత ప్రభుత్వ ఆఫీసులేవీ ఉండవని చెప్పింది పోలీసులే. సమావేశం జరుగుతుండగా అడ్డుకునేదీ వారే. నిర్మల్ పోలీసులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారని, బీజేపీకి అనుకూలంగా పని చేస్తున్నారని ఈ ఘటనను చూస్తే అర్థమైపోతుంది' అని అన్నారు. కేవలం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన అంశాలు మాట్లాడుతుండ గానే.. వాటి గురించి ప్రజలను చైతన్యం చేసే నాలుగు మాటలు మాట్లాడు తుండగానే పోలీసులకు ఎక్కడాలేని కర్తవ్యం గుర్తుకురావడం ఇందుకు నిదర్శన మని అన్నారు. పోలీసులు మైక్ కట్ చేయడంతో, మైక్ లేకుండానే సభ కొన సాగింది. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మీ, అడివయ్య మాట్లాడుతూ.. 'మైక్ లేకపోతే గొంతుంది. మా గొంతును మీరు నొక్కలేర'న్నారు. దాంతో ప్రజలందరూ 'అవును పోలీసులూ మీరు మా గొంతు నొక్కలేరు' అని నినాదాలిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల దాష్టీకాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సభకు సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గ, నూతన కుమార్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన సురేష్, జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి, ఎస్.అరవింద్, ఎస్.శంభు, గంగమణి, యాత్ర రూట్ ఇన్‌చార్జి అనగంటి వెంకటేష్ పాల్గొన్నారు.

అడ్డుకోవడం దారుణం : తమ్మినేని

బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన యాత్రపై నిర్మల్‌లో పోలీసులు అడ్డుకోవడం దారుణమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఖండించారు. సభకు అన్ని అనుమతులు ఉన్న తరువాత.. నాయకులు మాట్లాడుతున్న సమయంలో మైక్‌ను కట్ చేయడం, వైర్లు లాగేయడం సరైన చర్య కాదన్నారు. ప్రజల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదన్నారు.

అంగట్లో పౌరుల వ్యక్తిగత డేటా

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అతిపెద్ద సైబర్ స్కామ్‌ను సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. దేశంలోని 16.8 కోట్ల మంది పౌరుల వ్యక్తిగత డేటాతోపాటు ప్రభుత్వ, ముఖ్యమైన సంస్థల సున్నితమైన, గోప్యమైన డేటాను చోరీ చేసి విక్రయించిన ముఠాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో పలు సైబర్ కేసులు నమోదయ్యాయి. వీటి ఆధారంగా విచారణ చేపట్టి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిని నాగ్‌పూర్, ఢిల్లీతోపాటు ముంబయికి చెందిన ముఠాగా గుర్తించారు. చోరీకి గురైన డేటాలో ఆర్మీకి చెందిన రెండున్నర లక్షల మంది డేటా కూడా ఉన్నట్టు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రంగారెడ్డి జిల్లా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాకు వెల్లడించారు.

కీలక రంగాల వ్యక్తుల డేటా చోరీ

దేశ భద్రతకు భంగం కలిగేలా సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత డేటాను అపహరిస్తున్నారు. బీమా, లోన్లకు అప్లై చేసిన నాలుగు లక్షల మంది డేటా చోరీకి గురైందని, కోట్లాదిగా సోషల్ మీడియా ఐడీలు, పాస్ వర్డ్‌లు కూడా లీకయ్యాయి. ఆర్మీకి చెందిన రెండున్నర లక్షల మంది డేటా, ఢిల్లీలో 35 వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల డేటా చోరీకి గురైంది. కేటుగాళ్లు ఇన్సూరెన్స్, క్రెడిట్ కార్డులు, లోన్ అప్లికేషన్ల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. డేటా చోరీ గ్యాంగ్‌లకు ఆయా కంపెనీల్లో కొందరు ఉద్యోగులు సాయం చేస్తున్నారు. సెక్యూరిటీ ఉందను కున్న బ్యాంక్ అకౌంట్ల నుంచి కూడా నేరగాళ్ల చోరీలకు పాల్పడుతున్నారు. సేకరించిన వ్యక్తిగత డేటాను విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. ఇప్పటికే పలు ముఠాలను అరెస్టు చేశామని సీపీ వివరించారు. నిందితులను కస్టడీలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారిస్తామని తెలిపారు. అలాగే ఈ విషయంపై కేంద్ర హోం శాఖకు కూడా లేఖ రాస్తామని సీపీ వెల్లడించారు. ఈ వ్యవహారంలో బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డ్ జారీ చేసే ఓ ఏజెన్సీ ఉన్నట్టు గుర్తించామన్నారు. దీనికి సంబంధించి జస్ట్ డయల్ సంస్థపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు అంతర్గతంగా దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. జాయింట్ సీపీ కల్మేశ్వర్ ఆధ్వర్యంలో సిట్ పనిచేయనుంది.

రక్షణ సిబ్బంది వివరాలు, పౌరుల మొబైల్ నంబర్లు, నీట్ విద్యార్థులు, ఎనర్జీ అండ్ పవర్ సెక్టార్, పాన్ కార్డ్ డేటా, ప్రభుత్వ ఉద్యోగులు వంటి కొన్ని ముఖ్యమైన, సున్నితమైన కేటగిరీలు సహా 140 కంటే ఎక్కువ కేటగిరీల సమాచారాన్ని విక్రయించారు. గ్యాస్ అండ్ పెట్రోలియం, హెచ్ఎన్ఐలు, డి-మ్యాట్ ఖాతాలు, విద్యార్థుల డేటాబేస్, ఉమెన్ డేటాబేస్, బెంగళూరు ఉమెన్ కన్స్యూమర్ డేటా, రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల డేటా, బీమా, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ హోల్డర్‌లు, వాట్సాప్ యూజర్లు, ఫేస్‌బుక్ యూజర్లు, ఐటీ సంస్థ ఉద్యోగులు, తరచూ విమానాలు నడిపేవారు, జస్ట్ డయల్, ఇలాంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నిందితులు డేటాను విక్రయిస్తున్నారు. ఎవరైనా జస్ట్ డయల్ టోల్-ఫ్రీ నంబర్‌లకు కాల్ చేసి, వ్యక్తుల, ఏదైనా రంగం లేదా వర్గానికి సంబంధించిన రహస్య డేటా కోసం అడిగినప్పుడు, వారి ప్రశ్న జాబితా చేస్తారు. ఆ సేవా ప్రదాత వర్గానికి పంపిస్తారు. ఈ మోసగాళ్లు ఆ ఖాతాదారులకు, మోసగాళ్లకు కాల్ చేసి వారికి నమూనాలను పంపుతారు. క్లయింట్ కొనుగోలు చేయడానికి అంగీకరిస్తే, వారు చెల్లింపు చేసి డేటాను అందిస్తారు. ఈ కేసులో నిందితుల ముఠా రిజిస్టర్డ్, రిజిస్టర్ కానీ మూడు కంపెనీల డేటా మార్ట్ ఇన్ఫోటెక్, గ్లోబల్ డేటా ఆర్ట్స్, ఎంఎస్ డిజిటల్ గ్రో ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ నిందితుల వద్ద రక్షణ సిబ్బందికి సంబంధించిన వారి ర్యాంక్‌లు, ఇ-మెయిల్ ఐడీలు, పోస్టింగ్ స్థలం మొదలైన సున్నితమైన డేటా లభ్యమైనట్టు సీపీ వెల్లడించారు.

27న కవిత పిటిషన్ విచారణ

- సుప్రీం ధర్మాసనం ముందుకు..



న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్ ఈనెల 27న సుప్రీం కోర్టులో విచారణకు రానున్నది. సుప్రీంకోర్టు కాజ్ లిస్ట్‌లో కవిత పిటిషన్ ఉన్నది. మహిళల విచారణపై ఈడీకి తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ సుప్రీంలో కవిత ఈనెల 15న పిటిషన్ దాఖలు చేశారు.

కవిత పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా త్రివేదిల ధర్మాసనం విచారణ జరపనున్నది. కవిత పిటిషన్‌పై ఈనెల 24నే విచారిస్తా మంటూ మొదట తెలిపిన సీజేఐ ధర్మాసనం ఆ తరువాత 27 నాటికి మార్చింది.

బీడీపై ఆంక్షలు



28 శాతం జీఎస్టీతో ఈ రంగానికి ఉరే!

- కోట్పా సవరణలతో తీవ్ర ప్రమాదం
- కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపని కేంద్రం
- తెలంగాణలో 16 జిల్లాల్లో బీడీ కార్మికులు
- ఉమ్మడి నిజామాబాద్‌లో 3 లక్షల మంది

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న బీడీ రంగంపై కేంద్రం కఠినమైన ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే పుర్రె గుర్తులు, జీఎస్టీతో కుదేలవుతున్న రంగంపై కోట్పా(సిగరేట్ అండ్ అధర్ టొబాకో ప్రొడక్ట్ ఆక్ట్) సవరణ బిల్లు ప్రతిపాదించింది. ఒకవేళ ఈ బిల్లు చట్టరూపం దాల్చితే బహిరంగ మార్కెట్‌లో బీడీ విక్రయాలపై కూడా ఆంక్షలు అమలు కానున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే ఈ రంగంపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికులు రోడ్డునపడే పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు బీడీలు చుట్టిన కార్మికులకు నెలకు 24 రోజులపాటు ఉపాధి లభించేది. ప్రస్తుతం నెలలో 10-12 రోజులు మాత్రమే ఉపాధి లభిస్తోంది. కోట్పా చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందితే ఈ మాత్రమూ ఉపాధి లభించే పరిస్థితి ఉండదు. బీడీ రంగంపై ఆంక్షలకు సిద్ధమవుతున్న కేంద్ర సర్కారు.. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడంలో ఆసక్తి కనబరచకపోవడం విచారకరం.

తెలంగాణలో 16 జిల్లాల్లోని 45 నియోజకవర్గాల్లో బీడీ కార్మికులున్నారు. ఈ నియోజకవర్గాల్లో ఎన్నికల్లో గెలుపోటములను శాసించే స్థితిలో కార్మికులు ఉండటం విశేషం. మొత్తంగా రాష్ట్రంలో సుమారు ఏడు లక్షల మంది కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ కార్మికులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. నెలలో కనీసం 15 రోజులు కూడా ఉపాధి లభించడం గగనమైంది. ఇందుకు కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొస్తున్న ఆంక్షలు ప్రధాన కారణం. బీడీ కట్టలపై పుర్రె గుర్తు, క్యాన్సర్ గుర్తుల సైజ్‌ను సర్కారు పెంచింది. అదే సమయంలో బీడీ రంగంపై 18 శాతంగా ఉన్న జీఎస్టీని 28 శాతానికి పెంచింది. పన్నుల భారం తీవ్రమవడంతో యాజమాన్యాలు ఉత్పత్తి తగ్గించాయి. ఫలితంగా ఆ ప్రభావం కార్మికుల ఉపాధిపై పడుతోంది.

ఆంక్షలు ఎత్తివేయాలి

బీడీ రంగంపై కేంద్ర సర్కారు అమలు చేస్తున్న ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలి. కనీస వేతన జీఓ జారీ చేయాలి. నెలకు 26 రోజులపాటు కార్మికులకు పని కల్పించాలి. కనీస పింఛన్ రూ.10 వేలు ఇవ్వాలి. అన్ని కేటగిరీల కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి. కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా కోట్పా చట్ట సవరణలు చేయొద్దు.

ఎస్.రమ - సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి

సంక్షేమం గాలికి..

బీడీ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర సర్కారు గాలికొదిలింది. కార్మికులు చుట్టే వెయ్యి బీడీలకు కేంద్ర ప్రభుత్వానికి సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ కింద రూ.14.42 జమ అవుతున్నాయి. ఇందులో నుంచి 1 శాతం నిధులను కార్మికుల సంక్షేమానికి వినియోగించేది. బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్, ఉన్నత చదువులకు సాయం, సమీకృత ఇండ్ల నిర్మాణం తదితర అవసరాలకు ఖర్చు చేసేది. కానీ కేంద్ర సర్కారు కార్మిక చట్టాలను కుదించి లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిన తరువాత ఈ సంక్షేమ పథకాలేవీ అమలయ్యే పరిస్థితి లేదు.

వేతన సవరణకు నోచుకోవట్లే..

రాష్ట్రంలో ఏడు లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా బీడీ రంగంపై ఆధారపడగా.. బీడీలకు అవసరమయ్యే ఆకు సేకరణలో సుమారు 5 లక్షల మంది గిరిజనులు పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాల అవసరం లేకుండా కేవలం కార్మికుల రెక్కల కష్టంపై బీడీలు తయారు అవుతున్నాయి. కానీ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. 2011 ఫిబ్రవరి 3న కనీస వేతనాల జీఓ 81 వచ్చింది. కానీ దీన్ని అమలు చేయకుండా పక్కన పెట్టారు.

వేతనాల్లో సవరణలు చేసి మళ్లీ జీఓ నెం.41 తీసుకొచ్చారు. ఈ జీఓ కూడా అమలు చేయలేదు. అమలు చేయకుండానే కాలపరిమితి పూర్తయిన పరిస్థితి నెలకొంది. ఈ కార్మికులు ప్రధానంగా చేతినిండా పని కావాలనే డిమాండ్ చేస్తున్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడమే...

భగత్ సింగ్‌కు నిజమైన నివాళి : టి సాగర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురుల నిజమైన నివాళి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురు 92వ వర్ధంతిని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు, మతోన్మాద శక్తుల మైత్రి బంధంతో కేంద్ర ప్రభుత్వం పాలిస్తున్నదని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు ప్రాణత్యాగం చేసింది ఇలాంటి దేశ నిర్మాణం కోసం కాదన్నారు. వారి ఆశలు, ఆశయాలు, ఆలోచనలు దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం, ఆ కర్తవ్యం మిగిలే ఉందని అన్నారు. భగత్ సింగ్ వారసులుగా మనం అందుకు పూనుకోవాలని పిలుపు నిచ్చారు. లక్ష్య సాధనకు తనను తాను దహించుకొని వెలుగు పంచడానికి కొవ్వొత్తిలా కరిగే కార్యకర్తలం కావాలని అన్నారు. ఉద్యమాలను, పోరాటాలను ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అయినా భుజాలపై మోయగల పునాది రాళ్ళం కావాలని అన్నారు. అదే నేటి అవసరం, అదే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు సరైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ ఆంజనేయులు, డి వెంకటేష్, రైతు సంఘం నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ త్యాగాన్ని నేటి తరం యాది చేసుకోవాలి

- ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ: టీపీటీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 'యాది సభ'



నవతెలంగాణ-హైదరాబాద్

దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ చేసిన ప్రాణ త్యాగాలను నేటితరం యాది చేసుకొని, వారు చూపిన బాటలో నడవాలని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. తెలంగాణ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'భగత్ సింగ్ యాది సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్ తేజ, విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ.విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ.. భగత్ సింగ్ స్పష్టమైన విజన్ కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. టీపీటీఎల్ఎఫ్ బాధ్యత తీసుకొని యువత సన్మార్గంలో నడిచేలా కార్యక్రమాలు చేయాలని కోరారు. విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ మాట్లాడుతూ.. మతం, రాజకీయాలు వేరని, పరిపాలనలో మతం జోక్యం ఉండదని బలంగా నమ్మినవారు భగత్ సింగ్ అన్నారు. టీచర్స్ చైతన్యమైతే భవిష్యత్ తరాలకు సమాజంలో ఒక బాధ్యత బాట చూపుతారని, అందువల్లే ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. టీపీటీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ స్కూళ్లు, కాలేజీల్లో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, కవిత్వం తదితర పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈ సందర్భంగా వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భవాని, శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు సైదులు, విజయకుమార్, పుట్టపాక విజయ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి ఎస్సెస్సీ హాల్ టికెట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే నెలలో నిర్వహించనున్న ఎస్సెస్సీ, ఓపెన్ ఎస్సెస్సీ, ఎస్సెస్సీ వొకేషనల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను బోర్డు వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్టు పాఠశాల విద్య సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను 24 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌పై ప్రధానోపాధ్యాయుని సంతకం లేకపోయినప్పటికీ పరీక్షకు అనుమతించబడుతారని స్పష్టం చేశారు. ఏవైనా అనుమానాలుంటే అభ్యర్థులు 90302 82993కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభించాలి

లేనిపక్షంలో రైతులకు భూములు అప్పగించాలి : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

మూతపడిన సీసీఐ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునఃప్రారంభించాలని, లేనిపక్షంలో రైతుల నుంచి సేకరించిన భూములను వారికే అప్పగించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణ శివారులోని సీసీఐ పరిశ్రమను గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. చుట్టుపక్కల పరిసరాల్లో పర్యటించి పరికరాలు, భారీ యంత్రాలను పరిశీలించారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడి వారి సమస్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీఐ మూతపడటంతో భూములు కోల్పోయిన రైతులతో పాటు ఉద్యోగులకు న్యాయం జరగడం లేదని, కొంత మంది ఈ భూములను లూటీ చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బాగా నడిచే ప్లాంటును మూసివేసి ఆదిలాబాద్ జిల్లాను ఇంకా వెనుకబాటుకు గురిచేసిందని తెలిపారు. ఈ పరిశ్రమ తుక్కుగా మారలేదని.. తక్కును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 700 ఎకరాలను కబ్జా చేసేందుకు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గద్దల్లా చూస్తున్నారన్నారు. రూ.1500 కోట్ల ఆస్తిని కేవలం రూ.150కోట్లకు కట్టబెట్టేలా కుట్ర జరుగుతోందని తెలిపారు. ఇందులో కొందరు పెద్దల హస్తం ఉందని చెప్పారు. బీజేపీని గెలిపిస్తే ఈ పరిశ్రమను తెరిపిస్తామని ఎంపీ సోయం బాపురావు హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో విఫల మయ్యారని విమర్శించారు. వాగ్దానాలు చేయడం వాటిని మర్చిపోవడం మోడీకి అలవాటేనన్నారు. బీజేపీ నాయకులు మోసగాళ్లకు మోసగాళ్లలా తయారయ్యారని విమర్శించారు. భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా ఉంటామని, వారి తరపున న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. ఆయన వెంట పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, భూనిర్వాసితులు అరవింద్, ఈశ్వర్, విఠల్ తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వం పంటనష్టానికి పైసా సాయమైన చేసిందా?

- బండికి మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో పంట నష్టానికి పైసా సాయమైన చేసిందా? బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ చెప్పాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రధాని మోడీ రైతులకు అన్యాయం చేస్తే, సీఎం కేసీఆర్ వారికి న్యాయం చేశారని తెలిపారు. రైతుల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం నుంచి పైసా తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. బండి సంజయ్ అవగాహనతో మాట్లాడాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయడంలేదన్నారు. ఈ పథకం మూలంగా బీమా కంపెనీలు మాత్రమే లబ్దిపొందుతున్నాయని పార్లమెంటులో సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఎకరానికి రూ.10 వేల సహాయ, పునరావాసం ఇచ్చిన ఏకైక రాష్ట్ర తెలంగాణ అని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్రంతో శాటిలైట్ ద్వారా, గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే చేయించి తెలంగాణలో ఎంత పంట నష్టం జరిగిందో లెక్క తీసి కేంద్ర ప్రభుత్వ సాయం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఆర్‌అండ్‌బీ పనులపై మంత్రి సమీక్ష



నవతెలంగాణ హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమీక్ష చేశారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈఎన్సీ గణపతిరెడ్డి, సీఈ సతీష్, డీసీ రోడ్స్ దివాకర్, ఎస్ఈ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీరియాడికల్ రెన్యూవల్ రోడ్ల మరమ్మతుల పనుల పురోగతిపై చర్చించారు. ముందస్తుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల పనుల ప్రగతిని పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న పలు వంతెనలు ,ఆర్వోబీలు,ఆర్‌యూబీల విషయమైకూడా పనుల పురోగతిపై సీఈ సతీష్‌తో చర్చించారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి కావాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్‌సాగర్ తీరాన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, అమర వీరుల స్మారక చిహ్నం పనుల పురోగతిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డితో మాట్లాడారు. ప్రారంభ తేదీలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో తుదిదశ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

రాలిన వరి కంకులు, మామిడి కాయలతో నిరసన



నవతెలంగాణ - ములుగు

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాలిపోయిన వరి కంకులు, మామిడికాయలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గోవిందరావుపేట మండలం కర్లపెల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలోని 300 ఎకరాల వరి పైరు వడగండ్ల వానకు దెబ్బతిన్నదని తెలిపారు. మామిడి చెట్లు మొత్తం కూలిపోయాయని, తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో నామమాత్రంగా సర్వే నిర్వహించారని, ఈసారన్నా ప్రతి రైతు పొలం తిరిగి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. కర్లపల్లి ఉమ్మడి పంచాయతీలో నష్టపోయిన పొలాలను సర్వే చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. రైతులను ఆదుకోకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, రత్నం రాజేందర్, తీగల ఆదిరెడ్డి, సామ చంద్రారెడ్డి, ఎండి అమ్జద్ పాషా, భూక్య మిట్టు నాయక్, పాల్త్య బాలు, మూడు రాజు నాయక్, భాస్కర్ నాయక్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు

ఆర్థిక ఇబ్బందులతో వీఆర్ఏ ఆత్మహత్య

నవతెలంగాణ-నవీపేట్



(ఫైల్)

ఆర్థిక ఇబ్బందులతో వీఆర్ఏ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని ఆశాజ్యోతి కాలనీలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెట్టుమీది క్రాంతి కుమార్(28) ఏడు సంవత్సరాలుగా బినోల వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే, కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, జీతాలు సకాలంలో రాకపోవడంతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన గంగాధర్ పురుగుల మందు తాగాడు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు. మృతుని తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాల జాతరకు పాతరేయాలన్నదే ఆ పార్టీల కుట్ర

నియామకాల ప్రక్రియను ఆపేయాలన్నదే బీజేపీ, కాంగ్రెస్ కుతంత్రం

రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు

- పబ్లిక్ సర్వీస్ కమిషన్ వేరు.. ప్రభుత్వం వేరు అనే ఇంగిత జ్ఞానం లేని అజ్ఞానులు
- వెకిలి మకిలి ఆరోపణలతో బట్టగాల్చి మీదేసే ప్రయత్నం
- రాజకీయ ఉచ్చులో చిక్కుకోవద్దు
- ప్రిపరేషన్‌ను కొనసాగించాలంటూ యువతకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి కే.తారకరామారావు లీగల్ నోటీసులు పంపిస్తున్నట్టు తెలిపారు. టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో కేవలం రాజకీయ దురుద్దేశంతోనే తన పేరును లాగుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్రలు పన్నుతున్నందుకు వీరిద్దరికి లీగల్ నోటీసులు పంపుతున్నట్లు మంత్రి చెప్పారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు స్వయంప్రతిపత్తి ఉంటుందనే కనీస అవగాహన కూడా లేకుండా ఈ అంశంలోకి ప్రభుత్వాన్ని, తనను లాగడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్రంగా పరీక్షల నిర్వహణ, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వంతో సంబంధం లేకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థ ఏర్పాటయిందనీ, అయితే ఈ వాస్తవాలన్నింటినీ పక్కనపెట్టి ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వ పరిధిలో జరుగుతున్న అంశంగా చిత్రీకరించే దుర్మార్గపూరిత కుట్రలకు బండి సంజయ్, రేవంత్‌లు తెర లేపారని విమర్శించారు. ప్రభుత్వాల పరిపాలన వ్యవహారాల పట్ల కనీస ఇంగిత జ్ఞానం లేకుండా తెలివి తక్కువతనంతో అవాకులు చెవాకులు పేలుతున్నారని కేటీఆర్ తెలిపారు. బోడిగుండుకు మోకాలికి ముడిపెట్టినట్లు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో కుట్రపూరితంగా, రాజకీయ దురుద్దేశంతోనే పదేపదే తన పేరును లాగేందుకు ప్రయత్నిస్తున్నారని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బట్ట కాల్చి మీదేసే ఇలాంటి చిల్లర ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోనని హెచ్చరించారు. ఇప్పటికే తమ తెలివి తక్కువ ప్రకటనలు, మతిలేని మాటలతో రేవంత్, సంజయ్ ప్రజల్లో చులకనయ్యారని కేటీఆర్ గుర్తుచేశారు. గతంలో కోవిడ్ సందర్భంగా రూ.పదివేల కోట్ల వ్యాక్సీన్ కుంభకోణం జరిగిందనీ, వేల కోట్ల విలువచేసే నిజాం నగల కోసమే పాత సచివాలయం కూల్చివేస్తున్నారంటూ తిక్క తిక్క వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి నవ్వులపాలయ్యారని అన్నారు. తెలివి తక్కువతనంలో రేవంత్ తో పోటీపడి శవాలు-శివాలు, బండి పోతే బండి ఫ్రీ అంటూ బండి సంజయ్ చేసిన అర్ధరహిత వ్యాఖ్యలు కూడా ప్రజలు గమనించారని తెలిపారు. ఇప్పటికే వీరిద్దరూ మానసిక సంతులనం కోల్పోయారని ప్రజలు భావిస్తున్నారన్నారు. వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్, బీజేపీల పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. టీఎస్‌పీఎస్సీ అంశంలో కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాల వెనక మొత్తం ఉద్యోగాల భర్తీ ప్రక్రియనే నిలిపివేయాలనే ఒక భయం కరమైన కుతంత్రం దాగి ఉందని మంత్రి ఈ సంద ర్భంగా హెచ్చరించారు. గతంలో ఇదే నాయకులు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వటాన్నే ఒక కుట్రగా అభివర్ణించారనీ, ఈ అంశంపై చదువులు పక్కన పెట్టి తమ రాజకీయాల కోసం యువత కలిసి రావాలంటూ గతంలో చేసిన వ్యాఖ్యలు, వారి కుటిల మనస్తత్వానికి అద్దం పడుతున్నాయని విమర్శించారు. సంబంధం లేని మరణాలను కూడా ఈ వ్యవహారంతో అంటగట్టి, యువత ఆత్మస్థయిర్యాన్ని దెబ్బ తీసేలా చేసిన వికృత ప్రయత్నాలు విఫలమైనా కూడా వీరికి బుద్ధిరాలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శవాల పైనే చిల్లర ఏరుకునే రాజకీయ రాబందుల మాదిరిగా వ్యవహరించటాన్ని కాంగ్రెస్, బీజేపీ మానుకోవాలని హితవు పలికారు.

పుష్పానికి పరిమళం ఎలాంటిదో..
మనిషికి వ్యక్తిత్వం అలాంటిది - చార్లెస్ స్వార్

సంపాదకీయం


చైనా శాంతి మంత్రం - నాటో యుద్ధోన్మాదం!

“రష్యా సంబంధాలను చైనా మరింతగా పటిష్టపరుచుకుంది. చైనా బూటకపు శాంతి పథకాన్ని సక్రమమైంది అని చెప్పేందుకు పుతిన్ కనీసం తొలి అడుగు కూడా వేయలేదు. రష్యాను ఒక సామంత రాజ్యంగా మారుస్తూ పుతిన్-షీ ఒక నూతన ప్రపంచ వ్యవస్థ నిర్మాణం చేస్తున్నారు. ఆర్థిక ఆంక్షలు పుతిన్-షీ జిన్‌పింగ్‌ను దగ్గరకు చేర్చాయి. రష్యా-చైనా మధ్య తలెత్తే

> రెండవ ప్రపంచ పోరు తరువాత అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఆ ప్రాంత దేశాల వృద్ధికి చేసిందేమిటన్నది ప్రశ్న. అనేక దేశాల్లో అంతర్యుద్ధాలను సృష్టించటం, మితవాద, మిలిటరీ, నిరంకుశశక్తులను ప్రోత్సహించి ప్రజలను అణచి వేయటం తప్ప పశ్చిమ దేశాలు పట్టుమని పది దేశాలను అభివృద్ధి చేసిన దాఖలాను ఎవరైనా చూపగలరా? దానికి భిన్నంగా చైనా అభివృద్ధి పథకాలకు నిధులు అందిస్తున్నది తప్ప ఏ దేశంలోనూ అంతర్గత వివాదాలను సృష్టించలేదు, ఒక వైపు కొమ్ముకాసిన ఉదంతమూ లేదు.

వివాదాలను లాభప్రదం చేసుకొనే అవకాశం ఉంది. అమెరికా మీద ఉన్న పరస్పర వ్యతిరేకత ఈ సంబంధాన్ని నిర్వచించింది. దీనిలో పసలేదు కానీ ప్రతీకాత్మక జిన్‌పింగ్-పుతిన్‌కు విజయం. పుతిన్ ప్రమాదం నుంచి బయట పడ్డాడు గానీ ఆశించినంతగా కాదు.” ఈ వ్యాఖ్యలన్నింటిని చూస్తుంటే ఎవడు కొడితే దిమ్మ దిరిగి మైండ్ బ్లాక్ అవుద్దో వాడే పండుగాడు అన్న పోకిరి సినిమా డైలాగ్ గుర్తుకు వస్తోంది. మూడు రోజుల పాటు మాస్కోలో చైనా అధినేత షీ జిన్‌పింగ్ జరిపిన పర్యటన ప్రభావ మిది అంటే అతిశయోక్తి కాదు.

అంతకు పది రోజుల ముందు శత్రు దేశాలుగా ఉన్న ఇరాన్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ఒప్పందానికి సూత్రధారి చైనా కావటాన్ని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. “దక్షిణ చైనా సముద్రం నుంచి అమెరికాను చైనా ఒక పెట్టెలోకి ఎలా నెట్టింది” అంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక రాస్తే “అమెరికాను పక్కన పెట్టి ఇరాన్-సౌదీ ఒప్పందాన్ని కుదిర్చిన చైనా” అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక స్పందించింది. ఇక రెండు దశాబ్దాల ముందు నుంచీ చైనా కుప్పకూలుతుంది చూడండి అంటూ పంచాంగాలు చెబుతున్న గార్డన్ జి చాంగ్ కూడా మాట మార్చక తప్పలేదు. “మధ్య ప్రాచ్యం నుంచి అమెరికాను నెట్టివేస్తున్న చైనా” అంటూ న్యూస్‌వీక్ పత్రికలో రాశాడు. చైనా 2011లో కుప్పకూలి పోతుందని 2001లో ఏకంగా ఒక పుస్తకమే రాశాడు. అది జరగకపోవటంతో 2012లో కూలుతుంది చూడండి అంటూ 2011 డిసెంబరులో ప్రకటించాడు. అది జరిగి కూడా పన్నెండేళ్లు దాటింది. వీటన్నింటిని చూసిన తరువాత చైనా పలుకుబడి పెరుగుతున్నదనేదాని కంటే తమ అడుగు జారుతున్నదని, తమను అభిమానించే వారిలో పునరాలోచన కలుగుతున్నదనేదే అమెరికా నేతల అసలు దుగ్ధ. ప్రపంచ ప్రజాభిప్రాయమనే ప్రవాహానికి ఎదురీదుతున్నామనే స్పృహ వారిలో లేదు. బహుశా ఇలాంటి పరిణామాలను అమెరికా ఊహించి ఉండదు.



ఒక వైపు తనదైన శైలిలో శాంతి, అభివృద్ధి విధానాలతో ప్రపంచ దేశాలకు చైనా దగ్గర అవుతుంటే మరో వైపు ఉద్రిక్తతలు, విధ్వంసం ఆచరణగా అమెరికా, నాటో కూటమి దేశాలు ప్రపంచం ముందు నానాటికీ నిరూపించుకుంటున్నాయి. మాస్కోలో చైనా శాంతి ప్రతిపాదనలను ముందుకు తీసుకువచ్చిన సమయంలోనే నాటో విధ్వంస అజెండాను వెల్లడించింది. అందుకే ఏ గూటి చిలక ఆ పలుకునే వల్లిస్తుందంటారు. వ్లదిమిర్ పుతిన్ ఘర్షణ పూర్వక బలహీనతకు లోనయ్యాడని, దీర్ఘకాలిక యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వాలంటూ 2014 నుంచి నాటో సెక్రటరీ జనరల్‌గా ఉన్న జీన్స్ స్టోలెన్‌బర్గ్ సెలవివ్వటాన్ని ప్రపంచ శాంతిశక్తులు గర్హించాలి. గార్డియన్ పత్రికతో మాట్లాడుతూ పుతిన్ వద్ద తక్షణమే ఎలాంటి శాంతి ప్రతిపాదనలు లేవంటూ ఉక్రెయిన్‌కు మారణాయుధాలను అందించేందుకు నాటో సిద్ధం కావాలని చెప్పటం బరితెగింపు తప్ప మరొకటి కాదు. చైనా శాంతి ప్రతిపాదనలు, దాని మీద పుతిన్ స్పందనలో ఏవైనా లోపాలుంటే వాటిని విమర్శించటం ఒక పద్ధతి అదేమీ లేకుండా మరింతగా ఈ రెచ్చగొట్టుడేమిటి? ఒకవైపు పుతిన్ వద్ద ఆయుధాలు నిండు కుంటున్నాయని, గట్టిగా ఒక్క ఊపు ఊపితే ఉక్రెయిన్‌కు విజయం ఖాయమని ఐరోపా, అమెరికా జనాలను నమ్మించేందుకు చూస్తున్నారు. మరోవైపు పుతిన్ మరింత మంది సైనికులను పంపుతున్నాడని, ఆయుధ ఉత్పత్తిని భారీగా పెంచుతున్నందున అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఇతర పశ్చిమ దేశాలు మారణాయుధాలు ఇవ్వాలని, మిలిటరీ ఖర్చు పెంచాలని అతగాడు చెప్పటమంటే ప్రపంచాన్ని మరింత నాశనం చేసేందుకే నాటో కూటమి పూనుకుందన్నది స్పష్టం. తాజా పరిణామాలపై పశ్చిమ దేశాల్లో వెల్లడవుతున్న స్పందన, మీడియా వ్యాఖ్యలు చైనా మీద అసూయను వెల్లడిస్తున్నాయి. మధ్య ప్రాచ్యంలోని చమురు ఇతర సంపదలను ఆక్రమించుకొనేందుకు, లాటిన్ అమెరికాను తన పెరటితోటగా పరిగణించటం, ఆఫ్రికాను ఇంకా చీకటి ఖండంగానే ఉంచాలని చూసే వైఖరి తప్ప రెండవ ప్రపంచ పోరు తరువాత అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఆ ప్రాంత దేశాల వృద్ధికి చేసిందేమిటన్నది ప్రశ్న. అనేక దేశాల్లో అంతర్యుద్ధాలను సృష్టించటం, మితవాద, మిలిటరీ, నిరంకుశశక్తులను ప్రోత్సహించి ప్రజలను అణచి వేయటం తప్ప పశ్చిమ దేశాలు పట్టుమని పది దేశాలను అభివృద్ధి చేసిన దాఖలాను ఎవరైనా చూపగలరా? దానికి భిన్నంగా చైనా అభివృద్ధి పథకాలకు నిధులు అందిస్తున్నది తప్ప ఏ దేశంలోనూ అంతర్గత వివాదాలను సృష్టించలేదు, ఒక వైపు కొమ్ముకాసిన ఉదంతమూ లేదు. దేశాల పట్ల కూడా అదే వైఖరి అందుకే ఇరాన్-సౌదీ పాలకులు చైనా నాయకత్వం మీద విశ్వాసం ఉంచి ఒప్పందానికి వచ్చారు. అదే చైనా ప్రత్యేకత!

హద్దులు లేని హక్కుల పరిరక్షణకు - 'అన్‌హద్'

“దేశభక్తి మన చివరి ఆధ్యాత్మిక మజిలీ కాకూడదు. నేను వజ్రాల ధరనిచ్చి గాజు పూసలు కొనుక్కోను. నా జీవిత కాలంలో ఎన్నడూ దేశభక్తి - మానవత్వాన్ని అధిగమించనీయను.”
- విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్.

2002లో గుజరాత్‌లో జరిగిన మారణ హెూమానికి ప్రతిస్పందనగా మార్చి 2003లో ANHAD (Act now for Hormony and Democracy) పేరుతో ఒక ఎన్‌జీఓ సంస్థ రూపు దిద్దుకుంటుంది. ఆ సంస్థ ఇరవైయేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్‌హద్ కార్యక్రమాల్ని ఒకసారి నెమరు వేసుకోవాల్సి ఉంది. అలాంటి ఎన్‌జీవోల అవసరం నేడు దేశంలో ఎంతగా ఉందో ఆలోచించుకోవాల్సి ఉంది. దేశంలో నాశనమవుతున్న మానవహక్కులు, అపహాస్యం అవుతున్న ప్రజాస్వామ్యం, బద్దలవుతున్న సామాజిక న్యాయం, బీటలు బారుతున్న సుహృద్భావం - కొంత మంది సామాజిక కార్యకర్తల్ని, మార్కిస్టు మేధావుల్ని స్థిమితంగా కూర్చోనీయ లేదు. వారు సత్వరమే 'అన్‌హద్'కు రూపకల్పన చేసి, కార్యరంగంలోకి దూకారు. సామాజిక కార్యకర్త షబ్నమ్ హాష్మి, ఆమె సోదరుడు సఫ్దర్ హాష్మి, మార్క్సిస్టు చరిత్రకారుడు ప్రొఫెసర్ కె.ఎన్. ఫణిక్కర్, సామాజిక కార్యకర్త హర్ష్ మందర్ ప్రభృతులంతా కలిసి ఢిల్లీలో 'అన్‌హద్'ను ప్రారంభించారు. 'అన్‌హద్' అంటే హద్దులు లేనిది. కుల మతాల మధ్య, ప్రాంతాల మధ్య ద్వేషాన్ని నింపి, మనిషిని మనిషితో కలవ కుండా చేస్తున్న వారి ఆటలు కట్టించడానికి అన్‌హద్ ఏర్పడింది.

“మతతత్వాన్ని మట్టుబెట్టే పని ముస్లిందలి, సిక్కులది, క్రైస్తవులది, హిందువులది - అంతే కాదు, భారతీయులందరిదీ! దీని కోసం వారంతా మతతత్వ దృక్పథాన్ని అధిగమించి నిజమైన జాతీయవాద మనస్తత్వాన్ని అలవరుచుకోవాలి!!” అని అన్నారు సుభాష్ చంద్రబోస్. మనిషి మనిషిని బతికించు కోవాలని, మనిషి మనిషిని గౌరవించుకోవాలని, మనిషి మనిషిని ప్రేమించాలని, మనిషే కేంద్రంగా జరుగుతూ వస్తున్న అన్ని కార్యక్రమాలనూ ప్రోత్సహించాలని అన్‌హద్ సంస్థ నిర్వాహకులు దృఢ నిశ్చయంతో ముందుకు నడిచారు. సమాజాన్ని నడిపిస్తున్నారు. ఇక్కడ మనం గమనించాల్సిన, పరిగణనలోకి తీసుకోవాల్సిన విషయం ఒకటుంది. కేవలం నిజాయితీ, నిబద్ధతల మీద నడుస్తున్న ఈ ఎన్‌జిఓకు ఏ ఆర్థిక వనరులూ లేవు. చెప్పుకోదగ్గ నెట్‌వర్క్ లేదు. అయినా, అది శక్తికి మించి దేశ పౌరులకు స్ఫూర్తినందిస్తూ ఉంది. నాటక కర్త సఫ్దర్ హాష్మి అన్‌హద్ కంటే ముందు 'సహెమత్' SAHEMAT అనే సంస్థను రూపొందించారు. ఆ అనుభవం ఇక్కడ పనికొచ్చింది. సహెమత్ - అంటే అంగీకరించడం. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల గురించి ప్రజలకు వివరించడం - 'అన్‌హద్' ఉద్దేశం. ముఖ్యంగా గుజరాత్‌లోను, కశ్మీర్‌లోనూ మతతత్వ వాదుల దాడుల్ని ఎదుర్కోవడం, వారిని ధైర్యంగా చట్టానికి అప్పగించడం ఈ సంస్థ సాధించిన విజయాలలో ముఖ్యమైంది. అన్‌హద్ ఆలోచనల్ని, ఆలోచనల్ని, ఆశయాల్ని జనంలోకి విరివిగా తీసుకుపోవడానికి పుస్తకాలు, కరపత్రాలు ప్రచురించడం జరిగింది. “దురాగతాలను బహిర్గతం చేస్తూ, ఉన్నత నైతిక భావాలను వ్యాప్తి చేయడం కంటే మిన్న అయిన లక్ష్యమూ - ప్రయోజనమూ సాహిత్యానికి మరొకటి లేదు” అని మన తెలుగు మహాకవి గురజాడ అప్పారావు అన్నారు కదా? అన్‌హద్ సభ్యులు గ్రూపులుగా ఏర్పడి, జనంలో తిరుగుతూ ప్రజలకు మానవ హక్కుల గూర్చి, రాజ్యాంగంలోని కీలక అంశాల గూర్చి, మానవీయ విలువల గూర్చి విరివిగా ప్రచారం చేయడం జరిగింది. ఇంకా జరుగుతూనే ఉంది. అన్‌హద్‌లో భాగస్వాములు కావడం ఈ దేశ పౌరులందరి బాధ్యత!


ఇంత వరకు జరిగిన, జరుగుతున్న పరిశోధనలన్నీ మనుషులు చేసినవే. మానవ శ్రేయస్సు కోసం చేసినవే తప్ప, ఏ అతీతశక్తి మహిమా కాదు. స్వార్థ చింతనతో అబద్ధాలు ప్రచారం చేసి, అధికార పీఠం దక్కించుకుని, మారణహెూమాలు సృష్టిస్తున్న వారు మన కళ్ళముందే ఉన్నారు. భ్రమల్లో బతకకుండా వాస్తవాల్ని గ్రహిస్తూ - కుట్రదారుల మోసాల్ని తిప్పికొట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజలే ఐకమత్యంతో పరిపాలకుల మీద ఒత్తిడి పెంచాలి. అందరికీ అవకాశాలు, అందరికీ న్యాయం, సమంగా అందే విధంగా కృషి చేయాలి. ముఖ్యంగా కుల, మత, ప్రాంతీయ, లింగ బేధాల హద్దుల్ని చెరిపేసి, మనుషులంతా ఒక్కటే - అనే ఆలోచనలోకి రావాల్సి ఉంది. 'అన్‌హద్' ఎన్‌జిఓను ఒక ట్రస్ట్‌గా రిజిస్టర్ చేశారు. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలోని కన్నింగ్ లేన్‌లో ఉంది. మొదట ఆరుగురు ట్రస్టీ సభ్యులుగా ఉన్నారు. వారు - షబ్నమ్ హాష్మి, అబస్ రాజా, అమృతా నాండి, హర్ష్ మందర్, శుభా మీనన్, ముఖ్తార్ షేక్! ఆ తర్వాత కాలంలో ప్రొఫెసర్ కె.ఎన్.ఫణిక్కర్, ప్రొఫెసర్ రామ్ పున్యాని, శోభా ముద్గల్ (సంగీత కారిణి) కమలాభాసిన్ (స్త్రీవాద కవయిత్రి) సయీద్ అఖ్తర్ మిర్జా (రచయిత - చిత్ర దర్శకుడు) ధృవ్ సంగం (గాయకుడు - సంగీతకారుడు) మొదలైన ప్రముఖులంతా గత పదహారేళ్ళుగా ఆ ట్రస్ట్‌లో ఉన్నారు.



డాక్టర్ దేవరాజు మహారాజు

2002 గుజరాత్ మారణ హెూమానికి బలి అయి, నిరాశ్రయులైన బాలబాలికల్ని అన్‌హద్ సంరక్షించింది. గుజరత్ అల్లర్లపై వచ్చిన 'పర్జానియా' వంటి చలన చిత్రాలు వారికి చూపించి, వాస్తవాలు అర్థమయ్యేట్టుగా చేసింది. 2010లో ఈ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్మీ-సెక్యూరిటీ బలగాలు కశ్మీర్ లోయలో ఎన్నో దురాగతాలకు పాల్పడ్డాయని ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కుల్ని అపహాస్యం చేసాయనీ - అపహాస్యమే కాదు కొన్ని చోట్ల అవి పూర్తిగా తుడిచి పెట్టుకుపోయాయని అందుకు కారణం ఇప్పటి కేంద్ర ప్రభుత్వమేననీ - అన్‌హద్ నిర్భయంగా చెప్పగలిగింది. అలాగే బట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసు గురించి దర్యాప్తు చేయాల్సిందిగా ఢిల్లీ పోలీసులను అన్‌హద్ డిమాండ్ చేసింది. 2009లో మహిళా రిజర్వేషన్ బిల్లు మీద ఈ ఎన్‌జిఓ సంస్థ దృష్టి సారించింది. ఆ విషయాన్ని దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయడానికి 'రిజర్వేషన్ ఎక్స్‌ప్రెస్' అనే కార్యక్రమం రూపొందించుకుంది. దేశంలో దుష్టపాలనకు మూలకారణమైన ఆరెస్సెస్‌ను వెంటనే నిషేధించాలని అన్‌హద్ 24 మార్చి 2012న డిమాండ్ చేసింది. దేశంలో ముస్లింల అస్థిత్వాన్ని విశ్లేషించడానికి జాతీయ సమావేశాలు నిర్వహించింది. (2010-2012) ఉగ్రవాదం పేరుతో అన్యాయంగా మైనార్టీల మీద జరుగుతున్న అఘాయిత్యాల్ని నిరసిస్తూ 2010లోను 2012లోనూ కార్యక్రమాలు చేపట్టింది. ధులే - అల్లర్ల మీద నిజ నిర్ధారణ కమిటీ వేసి, మానవ హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయ స్థాపనకు పోరాడింది. అన్‌హద్ చేపట్టిన కార్యక్రమాలలో ఇవి కొన్ని మాత్రమే - దేశంలో ప్రభుత్వ పరంగా ఎక్కడ ఏ అన్యాయం జరిగినా అన్‌హద్ ఎండగడుతూనే వచ్చింది. నిరంతరం తన పోరాటం కొనసాగిస్తూనే ఉంది. స్వర్గమంటే ఎక్కడో లేదు. దాన్ని ఈ ధరాతలం మీద మనమంతా కలిసి నిర్మించుకోవాల్సి ఉందన్న మాటను వాస్తవంలోకి తేవడానికి దేశ పౌరులంతా కంకణ బద్ధులవ్వాలి.

దేశ పౌరుల్ని అంధ విశ్వాసాల్లో ముంచేయడానికి నేటి కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నిస్తోంది. 'భారత్ గౌరవ్' పేరుతో ఉత్తర భారతదేశంలో ఒక రైలు నడుపుతోంది. అది అక్కడి పుణ్యక్షేత్రాలన్నింటినీ చుట్టుకుని వస్తుంది. అంటే... దేశ పౌరులు దైవ భావనలోంచి బయటపడి ఎక్కడ వైజ్ఞానికతను అందిపుచ్చుకుంటారోనన్నది ప్రభుత్వాధినేతల భయం. అలాంటిదే 'గర్భసంస్కార్' ఒకటైతే, పాఠశాలలో భగవద్గీతను బోధించడం మరొకటి. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ సమవర్ధనీ న్యాస్ 'గర్భ సంస్కార్' కార్యక్రమం రూపొందించింది. గర్భంలో ఉన్నప్పుడే శిశువుకు భారతీయ విలువలు, సంస్కృతి నేర్పించాలని అందుకు గర్భిణుల సహకారం తీసుకోవాలని సమవర్ధనీ న్యాస్ డాక్టర్లను కోరింది. పద్మవ్యూహం ఎలా ఛేదించాలో అభిమన్యుడు గర్భంలో ఉండగానే నేర్చుకున్నాడనీ, 17వ శతాబ్దంలో శివాజీ గర్భంలో ఉండగానే తల్లి జిజియాబాయి



చెప్పిన విషయాలు నేర్చుకున్నాడనీ... సమవర్ధనీ న్యాస్ జాతీయ కార్యదర్శి ప్రకటించారు. 'మనుశాస్త్రం' భారత ప్రాచీన రాజ్యాంగం - అని ఇటీవల కొందరు ప్రకటించారు. పురాణానికి, రాజ్యాంగానికి తేడా తెలుసుకోలేని మందబుద్ధులు అంతకన్నా ఇంకేం చేయగలరూ? ఆ ప్రాచీన రాజ్యాంగం కావాలనుకునే వారు వెళ్ళగలిగితే ఆ ప్రాచీన యుగానికే వెళ్ళి బతకాలి. ఈ అత్యాధునిక వైజ్ఞానిక యుగంలో వారికి పనేమిటీ? ఇక్కడ వారికి ఏం అర్థమవుతుంది గనుక? “దేశం నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ వెళ్ళిపోయింది. ఇప్పుడు ఇక నార్త్ ఇండియా కంపెనీ వచ్చింది” అని అన్నారు సినీ నటుడు కమల్‌హాసన్.

“నరేంద్రమోడీ, అమిత్‌షాలతో కలిసి ఈ దేశ ప్రజలనందరినీ నేను ఘోరంగా మోసం చేశాను. బీజేపీ చేసిన స్కాంలలో నాది కూడా సమానమైన భాగస్వామ్యం ఉంది. ఈ అపరాధ భావంతో నేను చచ్చిపోదలుచుకోలేదు. అందుకే, నన్ను క్షమించమని భారతీయులందరినీ వేడుకుంటున్నాను” అని చనిపోవడానికి ముందు రామ్ జత్మలాని (14 సెప్టెంబర్ 1923 - 8 సెప్టెంబర్

> నిత్య జీవితంలోని ఒక విషయం పరిశీలిద్దాం! చిన్న పిల్లల కల్పితాలకు, ఊహలకు అంతే ఉండదు. వాళ్ళు పులితొడుగులు వేసుకుని, పులిలాగా అరుస్తూ, ఇంట్లో వాళ్ళను, చుట్టూ ఉన్న సన్నిహితులను భయపెడుతుంటారు. ఆ మరునాడే స్పైడర్‌మ్యాన్ ముసుగు వేసుకుని - అంతెత్తున గాలిలో ఎగిరిపోతున్నట్టు ఊహించుకుంటారు. ఈ పిల్ల చేష్టలను చూసి పెద్దవారెవరైనా, ఎప్పుడైనా భయపడతారా? లేదు. అలా ఎన్నడూ జరగదు! ఇప్పుడు పెద్దవాళ్ళే రకరకాల ముసుగులు వేసుకుని వీధుల్లోకి వచ్చి అరుస్తూ - హిందుత్వ పేరుతో కేకలేస్తున్నారు. ఈ దేశ ప్రజలేమైనా భయపడుతున్నారా? లేదే? వారి పిల్ల చేష్టలను చూసి జాలిపడుతున్నారు.

2019) ప్రకటించాడు. ఆ ప్రకటన పత్రికలు అచ్చేశాయి. ఆయన మాట్లాడిన వీడియో కూడా దేశ ప్రజలకు అందింది. రామ్ జత్మలాని సుప్రీంకోర్టు లాయరు, బార్ కౌన్సిల్ ఛైర్మన్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అంతే కాదు, రాజకీయ వేత్త, కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి. దీని వల్ల ఏం తెలుస్తోంది అంటే... నిజాలు దాగవు! అని. డిస్కవరి సైన్స్ వంటి టెలివిజన్ ఛానల్ కార్యక్రమాలు ఒక్క పదినిముషాలు శ్రద్ధగా గమనిస్తే చాలు, మనిషి ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్ళాడు? ఎంత సాధించాడు? అనేది అర్థమవుతుంది. కానీ, మన ప్రభుత్వాలు విచక్షణా జ్ఞానాన్ని కప్పిపెట్టే విధంగా - రైతులు ఆవు ఆధారిత వ్యవసాయం చేయాలని ప్రకటిస్తాయి. ఆవు మూత్రం, ఆవు పేడ ప్రదర్శిస్తూ ప్రజల్ని వెనక్కి అనాగరిక సమాజంలోకి నెట్టేస్తాయి. ప్రభుత్వాలు చేస్తున్న అనైతిక దోపిడీని ఎవరూ ప్రశ్నించగూడదని ప్రభుత్వ పెద్దలు కోరుకుంటున్నారు. కానీ, అది ఎల్లకాలం సాగుతుందా? రైతు చట్టాల్ని ప్రజలు ఎలా తిప్పికొట్టారో గత సంవత్సరం చూశాం కదా? అదే స్ఫూర్తిని తీసుకుని ప్రజలు ఇతర విషయాలలో కూడా వివేకవంతంగా ఎందుకు స్పందించరూ? వారికి కావల్సిందేదో వారు ఎందుకు సాధించుకోరూ? 'అన్‌హద్' లాంటి ఎన్‌జిఓలు ప్రజలకు అండగా ఉంటూనే ఉన్నాయి.

నిత్య జీవితంలోని ఒక విషయం పరిశీలిద్దాం! చిన్న పిల్లల కల్పితాలకు, ఊహలకు అంతే ఉండదు. వాళ్ళు పులితొడుగులు వేసుకుని, పులిలాగా అరుస్తూ, ఇంట్లో వాళ్ళను, చుట్టూ ఉన్న సన్నిహితులను భయపెడుతుంటారు. ఆ మరునాడే స్పైడర్‌మ్యాన్ ముసుగు వేసుకుని - అంతెత్తున గాలిలో ఎగిరిపోతున్నట్టు ఊహించుకుంటారు. ఈ పిల్ల చేష్టలను చూసి పెద్దవారెవరైనా, ఎప్పుడైనా భయపడతారా? లేదు. అలా ఎన్నడూ జరగదు! ఇప్పుడు పెద్దవాళ్ళే రకరకాల ముసుగులు వేసుకుని వీధుల్లోకి వచ్చి అరుస్తూ - హిందుత్వ పేరుతో కేకలేస్తున్నారు. ఈ దేశ ప్రజలేమైనా భయపడుతున్నారా? లేదే? వారి పిల్ల చేష్టలను చూసి జాలిపడుతున్నారు. వారి ఎదుగుదలను కాంక్షిస్తున్నారు. వారి పిచ్చి ఇంకా ముదిరితే దేశ వ్యాప్తంగా 'షహీన్ బాగ్'లు వెలుస్తాయి. 'అన్‌హద్' ఎన్‌జిఓలు పుట్టుకొస్తాయి. హద్దులు గీసేవారినే హద్దులో పెడతాయి!!

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.

పేపర్ లీకేజీలో రాజకీయం

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారం రోజుకోమలుపు తిరుగుతోంది. ఈ వ్యవహారంలో పూర్తి విచారణ జరిపి పక్కా ఆధారాలతో దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టేందుకు నియమించిన సిట్ విచారణను వేగవంతం చేయడం మంచి పరిణామం. లీకేజీలో ఒకరిద్దరే కాదు ఎక్కువమంది ఉన్నారని సిట్ విచారణలో బయటకు వస్తున్నాయి. అయితే, ఈ సమయంలో లీకేజీ వ్యవహారంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు సమస్యను పక్కదారి పట్టించి మరింత జఠిలం చేస్తుండటం విచారకరం. దీనిని రాజకీయంగా వాడుకు నేందుకు జరుగుతున్న రాద్ధాంతం సరైంది కాదు. ఆయా రాజకీయ పార్టీల నాయకుల ప్రకటనలు, ప్రభుత్వం, మంత్రులు, గవర్నర్ వ్యాఖ్యలు, వాటికి తోడు సిట్ అధికారుల నోటీసులు.. ఈ గొడవల మధ్య లీకేజీ వ్యవహారం తేలి.. సకాలంలో ఉద్యోగ నియామక పరీక్షలు జరుగుతాయా అన్నదే నిరుద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేసే అంశం. ఎన్నికల సమయం కావడంతో ప్రస్తుత పరిణామాలు అంత తొందరంగా సమసిపోతాయా అన్నది ప్రశ్న.

నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాలతోనే తెలంగాణ ఉద్యమం సాగి.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిందని వేరే చెప్పన్కర్లేదు. రాష్ట్రం వస్తే ప్రభుత్వ కొలువులు వస్తాయని ఎంతోమంది ఆశపడ్డారు. రాష్ట్రం ఏర్పడినా ఆ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల నియమాకాలు జరగడం లేదన్న బాధ చాలామందిలో నేడు నెలకొంది. ఉద్యమకాలంలో నిరుద్యోగులకు ఆయా పార్టీల నాయకులు యువతలో భావోద్వేగాలను రాజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువ నియామకాలు జరిపినట్టు తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. వాటికంటే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ఇచ్చామంటోంది. ఉద్యమ సమయంలో చెప్పినట్టు నియమాకాలు జరగలేదనే అభిప్రాయం చాలామందిలో ఉంది. ఇటీవల ప్రభుత్వం 90 వేల ప్రభుత్వ ఉద్యో గాలను నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. 11 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీక రిస్తామని చెప్పింది. అందులో చాలా వాటికి ఆర్థికశాఖ అనుమతులిచ్చింది. వరుస నోటిఫికేషన్‌లు అనంతరం నాలుగైదు పరీక్షలను నియమించిన టీఎస్‌పీఎస్సీ ..తాజాగా టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంట్ పరీక్ష లీకేజీ కావడం రాజకీయంగా మరింత ఆజ్యం పోసింది.

టీఎస్‌పీఎస్సీలో ఉన్నవారే లీకేజీకి పాల్పడడంతో మొత్తం పరీక్షల మీదనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీన్నుంచి బయట పడటం ప్రభుత్వానికి పెద్ద ఛాలెంజ్ అని చెప్పవచ్చు. దీనిని పాలనా వైఫల్యంగా ప్రజలకు చూపెట్టాల్సిన ప్రతిపక్షపార్టీలు... కేసీఆర్ కుటుంబంపైనా, కేటీఆర్ కార్యా లయంపైనా ఆరోపణలు చేయడం వల్ల రాజకీయ లబ్ధికోసమే తాపత్రయపడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాటిని మంత్రి కేటీఆర్ కూడా వ్యక్తిగతంగా తీసుకున్నట్టు తెలుస్తోంది. మంత్రులు కూడా సమస్యను పక్కదారి పట్టించకుండా నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని మాట్లాడితే బాగుండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేపర్ లీకేజీలు జరిగిన మాట వాస్తవం. దానిని దృష్టిలో పెట్టుకుని లీకేజీలు కామన్ అని మంత్రులు అనడం సరికాదు. నిరుద్యోగులకు లాభం చేకూర్చాల్సింది పోయి ఇరువైపులా రాజకీయ విమర్శలు చేసుకోవడం వల్ల మేలు ఎవరికి జరుగు తుందన్నది ప్రశ్న. ఇదెదో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతల వ్యవహార మన్నట్టు వ్యక్తిగత విమర్శలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం? ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని పార్టీల నాయకులు విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం ఉంది.

- వేణుమాధవరావు


ప్రతిపక్షాలపై దాడికి ఈడీ ఆయుధం

> ప్రతిపక్ష నేతలపై వేధింపులను ఆపాలని, వారిని లక్ష్యంగా చేసుకోవడాన్ని మానుకోవాలని డిమాండ్ చేస్తూ 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు ఈ.డీ. కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లాలన్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్, ఆప్, బీఆర్ఎస్ వంటి విభిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలు ఈ సంయుక్త నిరసనలో భాగస్వాములు కావడం శుభ పరిణామం. ప్రతిపక్షం ఈవిధంగా ఐక్యంగా నిలబడడంతో పాటు పిఎంఎల్‌ఏ నిరంకుశ నిబంధనలను సమీక్షించేందుకుగాను తక్షణం సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. అప్పుడే ఈ అదనపు చట్టపరమైన, ఏకపక్ష నిబంధనలను ఈ.డీ. దుర్వినియోగపరచలేదు.

ప్రతిపక్షాలపై మోడీ ప్రభుత్వం కొత్త రకమైన దాడిని ప్రారంభించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈ.డీ) కార్యకలాపాలు పెచ్చరిల్లాయి. గత రెండు వారాల్లో ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ప్రశ్నించడానికి సీబీఐ సమన్లు జారీ చేసి, అరెస్టు చేసింది. అలా జైళ్లో ఉండగానే, ఈ.డీ మళ్ళీ అయనను అరెస్టు చేసింది. ఆర్‌జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీ దేవిని కూడా సీబీఐ ప్రశ్నించింది. ఆ తర్వాత ఉద్యోగాలకు భూమి కుంభకోణంలో లాలూ ప్రసాద్‌ను కూడా ఢిల్లీలో ప్రశ్నించింది. ఈ కుంభకోణం దాదాపు దశాబ్దం కిందట జరిగిందని భావిస్తున్నారు. సీబీఐ చర్యలను తర్వాత కాలంలో ఈ.డీ అనుసరించింది. ఢిల్లీలో తేజస్వి యాదవ్ నివాసం పైన, వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఇండ్లపైన మొత్తంగా 24చోట్ల దాడులు జరిగాయి. సీబీఐ దర్యాప్తు నివేదికను దాఖలు చేసింది. దాని ఆధారంగా ఈ.డీ రంగంలోకి దిగి మనీ లాండరింగ్ నిరోధక చట్టాన్ని (పిఎంఎల్‌ఏ) అమలు చేసింది. పిఎంఎల్‌ఏ నిబంధనలు అత్యంత నిరంకుశంగా ఉన్నాయి. అరెస్టు చేయడానికి, సోదాలు జరిపి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, జైల్లో పెట్టడానికి, బెయిల్ మంజూరు కూడా కష్టమయ్యే రీతిలో ఈ.డీ.కి అధికారాలను కట్టబెట్టాయి.

మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ముఖ్యంగా ఈ.డీ.ని ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఆయుధంగా మార్చుకుంది. ఈ.డీ., సీబీఐలను ఆయుధాలుగా ఉపయోగించడం రాజకీయంగా దురుద్దేశపూరితమైన చర్య. దీనివల్ల రెండు రకాల ప్రయోజనాలు నెరవేరుతాయి. ఒకవైపు, ప్రతిపక్షాలను అణచివేయడానికి దీన్ని ఉపయోగించు కుంటోంది. కీలక నేతలను ఎలాంటి విచారణలు జరపకుండా సుదీర్ఘకాలం పాటు జైళ్లలో మగ్గేలా చేయడానికి ఉపయోగపడుతోంది. ఈ ప్రక్రియే పెద్ద శిక్షలా మారుతోంది. మరోవైపు, ప్రతిపక్ష పార్టీలను చీల్చాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు ఈ.డీ.ని ఉపయోగించుకుంటోంది. సీబీఐ-ఈ.డీ.ల ద్వారా బెదిరింపులకు పాల్పడి ఎంపిక చేసుకున్న కొద్దిమంది నేతలు బీజేపీలో చేరేలా చూస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో, ఢిల్లీలో ఆప్‌ను రాజకీయంగా ఓడించడం కష్టమని తేలడంతో బీజేపీ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఆప్ మారింది. 2022 డిసెంబరులో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ సాధించిన విజయం ఇందుకు ఉదాహరణ. ఆప్ ప్రభుత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్ జైన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలపై 2022 మేలో అరెస్టు చేశారు. 9 నెలలైనా ఆయన ఇంకా జైల్లోనే మగ్గుతున్నారు. ఇక ఆప్ కీలకనేత, మరో మంత్రి మనీష్ సిసోడియా లిక్కర్ కుంభకోణంలో జైలు పాలయ్యారు. సీబీఐ అరెస్టుతో పాటు ఈ.డీ. కూడా అరెస్టు చేయడంతో ఆయనకు బెయిల్ రావడం మరింత కష్టమైంది.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగాల్సి ఉన్నాయి. ఎలాగైనా రాష్ట్రంలో పుంజుకోవాలన్న లక్ష్యంతో బీజేపీ పని చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ నేత కేసీఆర్ కుమార్తె కె.కవితకు ఢిల్లీలోని లిక్కర్ కుంభకోణంతో సంబంధమున్న ఆరోపణలపై ఈ.డీ. సమన్లు జారీ చేసింది. తన ఎన్నికల ప్రయోజనాల కోసం కేంద్ర సంస్థలను బీజేపీ ఎలా ఉపయోగించుకుంటోందనేది ఈ చర్య ద్వారా మరింత స్పష్టమవుతోంది. ఇక బీహార్ విషయానికి వస్తే, లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యులపై ఎన్నో ఏండ్లనాటి పాత కేసును తిరగదోడడానికి, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలకు ప్రత్యక్ష సంబంధం ఉంది. బీహార్‌లో బీజేపీని ఒంటరిని చేసి నితీష్ కుమార్, జేడీ(యూ) మహాగట్‌బంధన్‌లో చేరడం బీజేపీకి ఆగ్రహం తెప్పించింది. దాంతో అవినీతి మిషతో కేంద్ర సంస్థలను ప్రయోగించి మహాగట్‌బంధన్ కూటమిని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోంది. కేంద్ర సంస్థలను ఇతర ప్రయోజనాలకు వాడుకోవడం ద్వారా కూడా బీజేపీ లాభపడుతోంది. వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలపై ఒత్తిడి తెచ్చి లేదా వారిని ప్రలోభపెట్టి ఆయా పార్టీల నుండి ఫిరాయించి బీజేపీలో చేరేలా చూస్తోంది.



అస్సాం ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండగా శారదా కుంభకోణంలో సీబీఐ దర్యాప్తును ఎదుర్కొన్నారు. కానీ బీజేపీలో చేరిన తర్వాత, ఆయనపై ఇంక తదుపరి చర్యలే లేకుండా పోవడం దీనికి ప్రధాన ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి తృణమూల్ కాంగ్రెస్ నుండి బీజేపీలోకి ఫిరాయించారు.

మహారాష్ట్రలో నారాయణ రాణె కూడా అంతే. శివసేనలో చీలిక కారణంగా మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలడానికి కూడా పాక్షికంగా అదే కారణమని చెప్పవచ్చు. ఈ.డీ. ఒక పద్ధతి ప్రకారం చేపట్టిన చర్యల వల్లనే ఆ పరిణామాలు సంభవించాయి. శివసేన ఎంఎల్‌ఏలు ప్రతాప్ సర్‌నాయక్, యామిని జాదవ్, ఎం.పి భావనా గవాలి, తదితరులు ఏక్‌నాథ్ షిండే గ్రూపులో చేరేలా ప్రోత్సహించారు. వారిపై ఈ.డీ. కేసులు దాఖలు చేయడం, వారి ఆస్తులను జప్తు చేయడం వంటి చర్యలకు పాల్పడడంతో ఇక వారికి తప్పలేదు. కర్నాటకలో ఇటీవల నమోదైన అవినీతి కేసు... కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి, ఏకపక్ష స్వభావానికి స్పష్టమైన ఉదాహరణ. బీజేపీ ప్రభుత్వ హయాంలో, పాలక పార్టీ ఎంఎల్‌ఏ కుమారుడు ప్రశాంత్ మదల్ లంచం తీసుకుంటున్నందుకు గాను విజిలెన్స్ విభాగ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మొత్తంగా, పార్టీ కార్యాలయం నుండి, ఆయన నివాసం నుండి రూ.6.73 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఎంఎల్‌ఏ మదల్ విరూపాక్ష ఛైర్మన్‌గా ఉన్న కార్పొరేషన్ నుండి పనులు చేసిపెట్టేందుకు ఈ ముడుపులు అందుకున్నారు. ఆశ్చర్యకరంగా, 24 గంటల వ్యవధిలో, ఎంఎల్‌ఏకి హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇదే గనుక ప్రతిపక్ష పార్టీ నేత అయినట్లైతే సీబీఐ, ఈ.డీ.లు వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకుని ఉండేవి.రాజకీయ నేతలపై ఈ.డీ. దాఖలు చేసిన కేసుల్లో 95శాతం ప్రతిపక్ష నేతలపై, ఎన్నికైన ప్రజా ప్రతినిధులపై నమోదు చేసినవే. మిగిలిన 5శాతం కేసులనైనా ఎప్పటికైనా శ్రద్ధగా విచారిస్తారా లేదా అనేది చూడాల్సి ఉంది.

నిరంకుశ ప్రభుత్వానికి ఈ.డీ. ఒక బలమైన సాధనంగా మారింది. 2020లో పిఎంఎల్‌ఏకి చేసిన సవరణలు వ్యక్తులను అరెస్టు చేయడానికి, సోదాలు చేపట్టడానికి, ఆస్తులను స్వాధీనం చేసుకుని, జప్తు చేయడానికి విస్తృతాధికారాలు కట్టబెట్టాయి. దురదృష్టవశాత్తూ జస్టిస్ ఎం.ఎం.ఖాన్‌విల్కర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2022 జులైలో ఈ సవరణలను సమర్థించింది. ఎఫ్‌ఐఆర్‌తో సమానమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్)ను ప్రతి కేసులోనూ సంబంధిత వ్యక్తికి తప్పనిసరిగా ఇవ్వాల్సిన అవసరం లేదన్న నిబంధన కూడా ఆమోదించిన సవరణల్లో ఉంది. దీనితో సంతృప్తి చెందకుండా, గత వారంలోనే మార్చి 7వ తేదీన ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని రెవెన్యూ విభాగం ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఉన్నత పదవులలో ఉన్న రాజకీయ నేతలు (పిఇపి), ఎన్‌జిఓలను కూడా పిఎంఎల్‌ఏ పరిధిలోకి తీసుకురావాలన్నది ఆ నోటిఫికేషన్ సారాంశం. అంటే అటువంటి వ్యక్తుల, సంస్థల ఆర్థిక చరిత్ర మొత్తం ఈ.డీ.కి అందుబాటులో ఉంటుంది. ప్రతిపక్ష రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల నేతలను మరింత విస్తృతంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని, వారిపై దాడి చేయడాన్ని ఇది సూచిస్తుంది.

కేంద్ర సంస్థల దుర్వినియోగం వల్ల తలెత్తుతున్న ముప్పు గురించి అందరిలో అవగాహన పెరుగుతోంది. కొన్ని పార్టీలు తీసుకుంటున్న వైఖరుల వల్ల బలమైన ఐక్యకార్యాచరణ, ప్రయోజనం లోపిస్తోంది. ఆప్ నేత మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసినపుడు... కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా ఢిల్లీ శాఖ అరెస్టును స్వాగతించడమే కాకుండా, ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. పైగా, ఆప్ ప్రభుత్వం ఫీడ్‌బ్యాక్ యూనిట్ (ఎఫ్‌బియు)ను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నేతలు లెఫ్టినెంట్ గవర్నర్‌కి లేఖ రాశారు. అవినీతి నిరోధక చట్టం కింద ఎఫ్‌బియు కేసులో సిసోడియాను విచారణ చేయడానికి సీబీఐకి అనుమతిస్తే సరిపోదని... దేశద్రోహం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద కూడా ఆప్ నేతలను ప్రాసిక్యూట్ చేయాలని కోరారు. దీనిపై ఆప్ కూడా దీటుగానే స్పందించింది. పదేండ్ల క్రితమే ఎఫ్‌ఐఆర్ కూడా దాఖలైనప్పటికీ, నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది.

కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎదుటి పార్టీపై ప్రయోగించాలని ప్రతి పార్టీ ఏదో రకంగా బీజేపీ ప్రభుత్వాన్ని కోరుతుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీలు పరస్పర విరుద్ధమైన రాజకీయాలు, ప్రయోజనాలను కలిగి ఉండడం సహజమే. వారికి ఒకరిపై ఒకరు పోటీ పడే స్వేచ్ఛ ఉంటుంది. కానీ, మోడీ ప్రభుత్వ నిరంకుశ-ఫాసిస్ట్ తరహా దాడి ప్రతిపక్షాలన్నిటిపైనా జరుగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులను కాపాడు కునేందుకు ప్రతిపక్షాలు తమ మధ్య ఉన్న అభిప్రాయ బేధాలను పక్కనబెట్టి వ్యవహరించాల్సి ఉంటుంది. ఇది మినహా మరే వైఖరి తీసుకున్నా అది ఆత్మహంచే అవుతుంది. అయితే, ప్రతిపక్షానికి ఉమ్మడి ముప్పు ఎదురైనప్పుడు కలుస్తుంటాయి. ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమైనప్పుడు ఆ ఉమ్మడి ముప్పే చాలా వరకు ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తీసుకు వచ్చింది. అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై దర్యాప్తు చేయాలని, ప్రతిపక్ష నేతలపై వేధింపులను ఆపాలని, వారిని లక్ష్యంగా చేసుకోవడాన్ని మానుకోవాలని డిమాండ్ చేస్తూ 18 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు ఈ.డీ. కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లాలన్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్, ఆప్, బీఆర్ఎస్ వంటి విభిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలు ఈ సంయుక్త నిరసనలో భాగస్వాములు కావడం శుభ పరిణామం. ప్రతిపక్షం ఈవిధంగా ఐక్యంగా నిలబడడంతో పాటు పిఎంఎల్‌ఏ నిరంకుశ నిబంధనలను సమీక్షించేందుకుగాను తక్షణం సుప్రీం కోర్టును ఆశ్రయించాలి. అప్పుడే ఈ అదనపు చట్టపరమైన, ఏకపక్ష నిబంధనలను ఈ.డీ. దుర్వినియోగపరచలేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



ఖమ్మంలో జన చైతన్య యాత్ర భారీ ప్రదర్శన

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మంలోని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర భారీ ప్రదర్శన నిర్వహించారు. తొలుత ఖమ్మం సుందరయ్య భవన్ నుండి జన చైతన్యయాత్ర జీపులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, బి.వెంకట్, మల్లు లక్ష్మి , సాయిబాబా, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు భగత్ సింగ్ ఫ్ల కార్డులతో నినాదాలు చేసుకుంటూ గట్టయ్య సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లెందు క్రాస్ రోడ్ మీదుగా వైరా రోడ్, కాలువొడ్డు, ట్రంక్ రోడ్డు మీదగా గాంధీ చౌక్ బహిరంగ సభకు చేరుకున్నారు. ఈ ప్రదర్శనకు అడుగడుగునా మహిళలు నీరాజనం పలికారు. డప్పు వాయిద్యాలు ప్రజానాట్యమండలి కళాకారుల ఆటపాటలతో అలరించారు.

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి కలెక్టర్ విపి గౌతమ్

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (11) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ. జిల్లాలో లే అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సూచించారు. లే అవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఇరిగేషన్ సిఇ. శంకర్ నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎడి. శ్రీనివాసులు, ఎస్ఇ.అర్ అండ్ బి.లక్ష్మన్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.వి.కె. శ్రీనివాస్, మధిర, వైరా, మునిసిపల్ కమిషనర్లు రమాదేవి, అనిత, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా రఘునాథపాలెం, తహశీల్దార్లు శైలజ, సుమ, అరుణ.నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-కొణిజర్ల



మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ప్రతాపనేని లక్ష్మయ్య గురువారం ఉదయం ఇంటి దెగ్గర గుండెపోటుతో మృతి చెందారు. లక్ష్మయ్య సీనియర్ మండల కమిటీ సభ్యులుగా రైతు సంఘం మండలాధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్నారు. లక్ష్మయ్య నీటి సంఘం అధ్యక్షుడుగా ఉన్న సమయంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఉన్న సమయంలో పెద్దగోపతిలో ఉన్న దళితుల భూములకు నీటి సౌకర్యం లేకపోతే ప్రత్యేక నిధులు ఎంపీ కోటా నుంచి కేటాయించి దళితుల భూములకు సాగరునీరు అందించారు. ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ కార్యక్రమాల్లో యువకుల మాదిరిగా పాల్గొంటూ ఉండేవాడు. బుధవారం వైరా పట్టణంలో జరిగిన జనచైతన్య యాత్రలో సైతం పాల్గొని పార్టీ పట్ల తనకు ఉన్న బాధ్యతను ఇతరులు స్ఫూర్తిగా తీసుకునేలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్దగోపతి గ్రామస్తులంతా పెద్దదిక్కుని కోల్పోయామని రోదిస్తున్నారు. లక్ష్మయ్యకు భార్య ఇద్దరు కూమారులు ఉన్నారు.

లక్ష్మయ్య మృతి తీరనిలోటు

ప్రతాపనేని లక్ష్మయ్య మృతి సీపీఐ(ఎం)కి, వారి కుటుంబానికి తీరనిలోటని సీపీఎం వైరా నియోజకవర్గ ఇంచార్జ్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావులు అన్నారు. లక్ష్మయ్య అంత్యక్రియలు శుక్రవారం జరుగుతాయని మండలంలోని నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చైతన్య యాత్ర సభకు వేలాదిగా తరలి రావాలి


నవతెలంగాణ- ముదిగొండ

సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్య యాత్ర కొనసాగుతుందని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అన్నారు.ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జన చైతన్య యాత్ర శుక్రవారం ముదిగొండకు రానున్నదని ఆయన చెప్పారు.ఈయాత్రకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన పేర్కొన్నారు.ఈసందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద సాయంత్రం 6 గంటలకు జరిగే బహిరంగసభలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు, నాయకులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మల్లు లక్ష్మి, పాల్గొంటారన్నారు. సిపిఐ (ఎం).ప్రజాసంఘాల కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు,ప్రజలు,యువత,యువకులు సభలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాగా జనచైతన్య యాత్రకు ముదిగొండ ముస్తాబయింది.

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

నవతెలంగాణ-ఖమ్మం

సామ్రాజ్యవాదంకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజుగుర్, సుఖదెవ్ భారత సమాజంకు క్రాంతి కిరణాలు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, గురువారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ,ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, ఎస్ కె మీరా, శీలం పకీరమ్మ దుగ్గి కృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి, చెరకు మల్లి కుటుంబరావు, మాదాల వెంకటేశ్వరరావు, ఐనాల రామలింగేశ్వర రావు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు

నవతెలంగాణ - వైరాటౌన్

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ (ఎం) వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఫలితంగా పలు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ఎర్ర చొక్కాలు ధరించి భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని జన చైతన్య యాత్రను విజయవంతం చేశారని సిపిఐ (ఎం) వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు తెలిపారు. ఈ ర్యాలీలో నవతెలంగాణ సిబ్బంది తాల్లూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు తూము సుధాకర్, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, మాగంటి తిరుమలరావు, బాణాల శ్రీనివాసరావు, అమరనేని వెంకటేశ్వరరావు, వనమా చిన్న సత్యనారాయణ, కొణిదన కోటేశ్వర రావు, తుమ్మల జాన్ పాపయ్య, పారుపల్లి కృష్ణారావు, షేక్ మసీద్, షేక్ షేనాబి, చిత్తారు నాగరాజు, జర్రిపోతుల పుష్పరాజ్యం, గంటమ్మ, రెహనా, మజీద్ బి.ఫాతిమా, ద్రోణాల నాగేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, తోట రాజ్యాలు, జిల్లెల్ల బాలరెడ్డి, సీలం వెంకటరెడ్డి, నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చందర్రావు, గాలి ప్రేమ్ సాగర్, మేడా శరాబంధి, బాణాల కృష్ణమాచారి, షేక్ జాన్మియా, షేక్ అబ్దుల్ రెహ్మాన్, షేక్ ఖాజామియా, షేక్ మొయిద్దీన్, నర్వనేని చిన్న సత్యనారాయణ, బొమ్మిడాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం

నవతెలంగాణ- ఖమ్మం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు ఖమ్మం వన్ టౌన్ కమిటీ ఘన స్వాగతం పలికారు. సంఘీభావంగా యాత్రను బిఆర్ఎస్, సిపిఐలు ఆహ్వానించాయి. మధిర నుంచి ఖమ్మం నగరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం స్థానిక సంభానినగర్ సమీపంలోని సిపిఎం వన్ టౌన్ కమిటీతో పాటు బిఆర్ఎస్, సిపిఐకి చెందిన కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్, చామకూరి వెంకన్న, మాజీ కార్పొరేటర్లు మందడపు మనోహర్, గాజుల వసంత, బిఆర్ఎస్ నగర నాయకులు జి.పరమేష్, బండారు శ్రీను, సిపిఐ నాయకులు బొమ్మశెట్టి రామనాథం, నాగేశ్వరరావు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఎం.ఏ



జబ్బార్, నాయకులు ఎస్కే బేగం, అంబర్పుడి సుధాకర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే మీరా, ఎర్రబోయిన గోవింద్, భాగం అజిత, ఎస్.కే సత్తార్, పుట్ట రవి, ఎస్కే ఫరీదా, దాసరి నాగేశ్వరరావు, కూరపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్యోత్సాహం..

- ఏడో రోజు కదంతొక్కిన సీపీఐ(ఎం) బస్సు యాత్ర
- పోరాటయోధుడు భగత్‌సింగ్‌కు నివాళి
- నాగులువంచ, ఖమ్మం, వీవీపాలెంలో సభలు..ర్యాలీలు
- సంఘీభావంగా హాజరైన బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు
- సీపీఐ(ఎం) విజ్ఞప్తితో కౌలు రైతుకు మేలు: మంత్రి అజయ్
- మోడీకి ఒక్క క్షణం పాలించే హక్కులేదు: తమ్మినేని

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కదంతొక్కుతూ...పదం పాడుతూ... ఆటాపాట... బాణసంచా...డప్పు దరువులు..డోలక్ డ్యాన్స్‌లు...బైక్ ర్యాలీలు... ఎర్రజెండా రెపరెవలాడగా బీజేపీ దుర్మార్గపు పాలనపై సీపీఐ(ఎం) చేపట్టిన జనచైతన్యయాత్రలను ఊళ్లకు ఊళ్లు స్వాగతిస్తున్నాయి.. కదలివస్తున్నాయి.



సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్యయాత్ర ఏడోరోజుకు చేరింది. ఈయాత్రలో భాగంగా గురువారం చింతకాని మండలం నాగులువంచ, ఖమ్మం గాంధీచౌక్, ఖమ్మం రూరల్ మండలం వీవీపాలెంలో నిర్వహించిన సభలకు జనం దండిగా కదలివచ్చారు. బీజేపీ దుర్మార్గపు పాలనను నిరసిస్తూ చేపట్టిన ఈ యాత్రలను బీజేపేతర పక్షాలు స్వాగతిస్తున్నాయి. సీపీఐ, బీఆర్ఎస్ శ్రేణులు కదలివచ్చి సంఘీభావం తెలుపుతున్నాయి.

చైతన్యం నింపుతున్న ప్రసంగాలు...

ఏడోరోజు యాత్రలో భాగంగా నాగులవంచలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాత్ర రథ సారథి పోతినేని సుదర్శన్, బి.వెంకట్, ఎం.సాయిబాబు, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల హైమావతి ప్రసంగాలు ఆలోచింప జేశాయి. బీజేపీ విధానాలు, ధరల పెంపుపై బి.వెంకట్ ప్రసంగం ఆకట్టుకుంది. ఆర్థిక నేరాలపై అరెస్టు చేయాల్సి వస్తే నరేంద్రమోడీ, అమిత్‌షాను తొలుత అరెస్టు చేయాలని పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. కౌలు రైతులకూ రైతుబంధు ఇవ్వాలని కోరారు. బీజేపీ వ్యతిరేక పోరాటంలో కలిసివచ్చే పార్టీలతో ముందుకెళ్తామన్నారు. బీజేపీ ఎంత ప్రమాదకారో ఖమ్మంలో తమ్మినేని వివరించారు. ఖమ్మం సభకు అధ్యక్షత వహించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ముంచుకొస్తున్న బీజేపీ ప్రమాదాన్ని వివరించారు. నాగులవంచ సభ అనంతరం చింతకాని మండలంలో ఊరూరా తిరుగుతూ బైక్ ర్యాలీ సాగింది. ఖమ్మం నగరంలోని సంభాని నగర్ వద్ద బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులుతో పాటు సీపీఐ(ఎం) వన్‌టౌన్ కమిటీ యాత్రను స్వాగతించాయి. భగత్‌సింగ్ ఫ్లకార్డులతో నగరంలోని సుందరయ్య భవనం నుంచి గాంధీచౌక్ వరకు బైక్ ర్యాలీ విజయవంతంగా కొనసాగింది.

ఉమ్మడి ఖమ్మం బీఆర్ఎస్, కమ్యూనిస్టుల కంచుకోట కావాలి: అజయ్

ఖమ్మంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బీఆర్ఎస్ తరపున యాత్రలకు సంఘీభావం తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టుల ఆవశ్యకతను వివరించారు. లౌకికతత్వానికి విఘాతం కలిగించే శక్తులను సాగనంపే బాధ్యత తీసుకున్న ఎర్రజెండాకు తోడుగా కదులుతామన్నారు. ఇటీవల అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించేందుకు గురువారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వినతిపత్రం ఇచ్చారని తెలిపారు. కౌలు రైతులకు పంటనష్ట పరిహారం అందేలా చూడాలని కోరిన వెంటనే సీఎం సానుకూలంగా స్పందించిన విషయాన్ని ఖమ్మం బహిరంగసభలో మంత్రి ప్రస్తావించారు. ఎర్రజెండాల కారణంగా కౌలు రైతులకు మేలు జరుగుతుందన్నారు. దేశానికి బీజేపీ రూపంలో సమస్య వచ్చిందని, దానిని ఎండగట్టేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన ఈ జనచైతన్య యాత్రలు విజయవంతం కావాలని, బీఆర్ఎస్ శ్రేణులు ఊరూరా ఈ యాత్రకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాను బీఆర్ఎస్, కమ్యూనిస్టుల కంచుకోటగా మార్చాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు కూడా బీజేపీ ప్రమాదాన్ని వివరించారు.

భగత్‌సింగ్‌కు నివాళి

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యాత్రలో భాగంగా నాయకత్వం నాగులవంచ సభలో ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఖమ్మంలో భగత్‌సింగ్ ఫ్లకార్డులు పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాటాన్ని ప్రస్తుతించారు.

సభా ఏర్పాట్లు...జన సమీకరణ...పర్యవేక్షణ

చింతకానిలో ఉదయం బ్రేక్‌ఫాస్టు, సభా ఏర్పాట్లను మండల కార్యదర్శి ఎం.గోపాలరావు, ఐలూ నాయకులు పాపారావు తదితరులు పర్యవేక్షించారు. ఖమ్మం సభ ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ చూశారు. వీవీ పాలెం సభను ఖమ్మం రూరల్ కమిటీ చూసింది. ఖమ్మం టౌన్ నాయకులు జబ్బార్, వై.విక్రమ్, భూక్యా శ్రీనివాస్, డి.తిరుపతిరావు, నాగుల్‌మీరా, యర్రా శ్రీనివాసరావు, ఎస్. నవీన్‌రెడ్డి, యర్రా శ్రీనివాస్, కళ్యాణం వెంకటేశ్వర్లు, విష్ణు, వజినేపల్లి శ్రీనివాస్ తదితరులు పర్యవేక్షించారు. పీఎన్ఎం ఆటపాటలు ఆకట్టుకోగా...ఎర్ర పతాకాలతో కూడిన బైక్ ర్యాలీ అదరహో అనిపించింది. సభల్లో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సామినేని రామారావు, సోమయ్య, మాచర్ల భారతి, బండి పద్మ, యల్లంపల్లి వెంకట్రావ్, యర్రా గోపి, తుశాకుల లింగయ్య, బండారు యాకయ్య, బండారు రమేష్, నంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు దోరేపల్లి శ్వేత, కిషోర్, బచ్చు విజయ్‌కుమార్, పగడాల నాగరాజు, సీపీఐ నేతలు చామకూరి వెంకన్న, తిరుపతిరావు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ

- రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి కుట్రలు
- బీజేపీని తరిమి కొట్టడమే వామపక్షాల లక్ష్యం
- జన చైతన్య యాత్రలో పోతినేని సుదర్శన్, బి.వెంకట్
- యాత్రకు నాగులవంచలో ఘన స్వాగతం

నవతెలంగాణ-చింతకాని



ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి పాలన సాగిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జన చైతన్య యాత్ర రథసారథి పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. నాగులవంచ గడి సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ లౌకిక భావాల వ్యాప్తి కోసం ప్రజలను చైతన్యం చేయడానికి జనచైతన్య యాత్ర జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అవినీతిపరులకు, అరాచక శక్తులకు అండగా ఉంటూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ పేదలపై భారాలు మోపుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదలను లూటీ చేస్తున్నారని అన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కలసి వచ్చే ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోతామన్నారు.

కాంగ్రెస్ కంటే బిజెపి అత్యధిక ప్రమాదం

బి.వెంకట్, సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు



కాంగ్రెస్ పార్టీ కంటే బీజేపీ పార్టీ అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రంగం చూసిన దీనస్థితిలోనే ఉందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి 765 మంది రైతుల మరణానికి కారకుడయ్యారన్నారు. రాష్ట్రాల హక్కుల్ని బిజెపి హరిస్తోందని ఆరోపించారు. బిజెపిని ఓడించడానికి కమ్యూనిస్టులకి టిఆర్ఎస్ పార్టీ కలిసి రావడం సంతోషకరమన్నారు.

మోడీ 9 ఏళ్ల పాలనలో ఏ వాగ్దానాన్నీ అమలు పరచలేదు

పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఇంచార్జ్



9 ఏళ్ల మోడీ పాలనలో యావత్ భారతదేశానికి ఎంతో నష్టం జరిగిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చారా అని ప్రశ్నించారు. కాగితాల పైన ఉండే మోసపూరిత కంపెనీలతో ఆదానికి రూ.17 లక్షల కోట్లు దోచినా ఏమాత్రం చర్యలు లేవన్నారు. పరిశ్రమలు విస్తరిస్తూ నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఉన్న పరిశ్రమలు మూసివేసి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు.

బీజేపీ విధానాలు నష్టదాయకం

బత్తుల హైమావతి, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు



యావత్ భారతదేశానికి బిజెపి విధానాలు నష్టదాయక మన్నారు. ఆ విధానాలు లౌకిక తత్వం, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని తెలిపారు. అందుకే ప్రమాదకర బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. బిజెపి ఆడవాళ్ళ స్వేచ్ఛను హరించివేయాలని చూస్తుందన్నారు.


కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీని సాగనంపుదాం - కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



జాతి సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్ను సాగనంపేందుకు సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ కలిసి పని చేయాలన్నారు. ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు, బొగ్గు గనులు, విమానం వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టారన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపిని అడుగు పెట్టనీయబోమని పునరుద్ఘాటించారు.

రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలే బుద్ధి చెబుతారు

పెంట్యాల పుల్లయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



మతతత్వ బిజెపిని ఓడించేందుకు వామపక్షాలతో కలిసి భారతీయ రాష్ట్ర సమితి పార్టీ పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నదన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించటానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు.

సిబిఐ, ఈడీలు మోడీకి పెంపుడు కుక్కలుగా మారాయి

పర్చగాని తిరుపతి కిషోర్, జడ్పిటిసి చింతకాని



ప్రతిపక్షాలను అణిచివేయాలనే కుట్రతో వారిపై అవినీతి ఆరోపణలు రుద్దుతూ సిబిఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్ సంస్థలను ఉసిగొల్పుతున్నారన్నారు. ఈ సంస్థలు మోడీకి పెంపుడు కుక్కలుగా మారాయని విమర్శించారు. నా గెలుపులో సిపిఎం ప్రముఖ పాత్ర పోషించిం దన్నారు. నా జీవితాంతం సిపిఎంకి రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

జన చైతన్య యాత్ర బృందానికి ఘన స్వాగతం

జన చైతన్య యాత్ర బృందానికి నాగులవంచ గ్రామంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. రాజన్న కోలాటం డీజే సౌండ్ సిస్టంతో భారీ మోటార్ సైకిళ్లతో నాగులవంచ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, మద్దిని బసవయ్య, బల్లి చిన్న వీరయ్య, రాచబంటి రాము, నారాయణ, గోపయ్య, ఉపేందర్, నాగులవంచ ఎంపీటీసీ మునుకుంట్ల నాగరత్నం, ఉపసర్పంచ్ వినోద తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాత్రకు సంఘీభావం

టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో యాత్ర రథసారథి పోతినేని సుదర్శన్‌కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య పలు గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ఏపూరి రవీంద్రబాబు పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ నాయకులకు కూచిపూడి రవి తాళ్లూరి యాదగిరి కొత్తపల్లి రమేష్ గడ్డం సీతారామయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు .

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నాగులంచ గడి సెంటర్లో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు మల్లు లక్ష్మి ,బత్తుల హైమావతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి పద్మ, సీనియర్ న్యాయవాది తన్నీరు పాపయ్య తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మండలంలో యాత్ర సాగిందిలా....

మండలంలో నాగులవంచ బహిరంగ సభ అనంతరం భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో పాతర్లపాడు రేపల్లెవాడ చింతకాని మండల కేంద్రం మీదుగా నరసింహాపురం లచ్చగూడెం కొదమూరు నుండి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం మీదుగా ఖమ్మం నగరంలోకి ర్యాలీ సాగింది.

బీజేపీ దేశానికి ప్రమాదకరం : తమ్మినేని

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

బిజెపి దేశానికి చాలా ప్రమాదకరమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర గురువారం ఖమ్మం నగరం నుంచి రూరల్ మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా యాత్రకు నాయుడుపేట వద్ద సిపిఎం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. నాయుడుపేట నుంచి మొదలైన యాత్ర పల్లెగూడెం నుంచి ఎం. వెంకటయపాలెం వరకు డప్పు దళంతో, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీతో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఎం. వెంకటయపాలెంలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభకు సభాధ్యక్షుడుగా సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ వ్యవహరించారు.ఈ సభలో తమ్మినేని మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారం చేపట్టి తొమ్మిదేళ్ల అవుతున్న 18 కోట్ల ఉద్యోగాలకు కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బందులు పాలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారన్నారు.రైతు చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో స్వతంత్ర సంగ్రామం తర్వాత అంత పెద్ద ఉద్యమం జరిగిందని కొనియాడారు.రైతుల పట్టుదల చూసి మోడీ రైతులకు తలవంచక తప్పలేదన్నారు. రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసి, లౌకికవాదాన్ని దెబ్బతీసి రాజ్యాంగాన్ని లేకుండా చేసేందుకు మోడీ-షాలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.రైల్వే, ఓడరేవులు,సింగరేణి, ఉక్కు ఫ్యాక్టరీలు తన స్నేహితులైన ఆదాని-అంబానీలకు అప్పనంగా కట్టబెట్టేందుకు మోడీ కృషి చేస్తున్నాడని విమర్శించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు, బి.వెంకట్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,పుచ్చకాయల సుధాకర్, బాణోత్ రాం కోటి,మిడికంటి



వెంకటరెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు సాయిబాబా, పాలడుగు భాస్కర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్ర మంలో సిపిఎం నాయకులు బండి రమేష్,ఉరడీ సుదర్శన్‌రెడ్డి,షేక్ బషీరుద్దీన్, నవీన్‌రెడ్డి, పి.మోహన్ రావు, పి.సంగయ్య, కృష్ణ, ఉరడీ హైమావతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మేయర్ నీరజ మనవరాలు రాగరత్నకు అక్షరాభ్యాసం

ఖమ్మం కార్పొరేషన్ :నగర మేయర్ పునుకోల్లు నీరజ మనవ రాలు పునుకోల్లు రాగరత్నకు గురువారం అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాసరలో నిర్వహించారు.



మాది రైతు ప్రభుత్వం



- బోనకల్‌లో పంటలను పరిశీలించిన సీఎం కేసీఆర్
- రైతు వట్టికొండ రామకృష్ణతో మాట్లాడిన కేసీఆర్

నవతెలంగాణ - బోనకల్

అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని, రైతులు అధైర్యపడొద్దని, తమది రైతు ప్రభుత్వమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చెప్పారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలో అకాల వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో కేసీఆర్ సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి గురువారం పరిశీలించారు.

రావినూతల గ్రామానికి చెందిన వట్టి కొండ రామకృష్ణ అనే రైతు పంటను కేసీఆర్ పరిశీలించారు. రామకృష్ణ 35 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేయగా 33 ఎకరాల పంట నేలకొరిగింది. దీంతో కేసీఆర్ రామకృష్ణకు చెందిన దెబ్బతిన్న మొక్కజొన్న పంటను స్వయంగా పరిశీలించారు. అనంతరం బాధిత రైతు దంపతులు రామకృష్ణ, నాగరాణితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడారు. రామకృష్ణ తాను 35 ఎకరాలలో 33 ఎకరాలను కౌలుకి తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేశానని, ఇందుకోసం సుమారు పది లక్షల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టానని వివరించారు. తాను తీవ్రంగా నష్టపోయానని ముఖ్యమంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో ముఖ్యమంత్రి స్పందిస్తూ ప్రకృతి రైతులను నష్టపరిచిందని, ఈ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని నీకు ప్రభుత్వం తప్పనిసరిగా సహాయం అందజేస్తుందని, ఎటువంటి ఆందోళన, నిరాశకు గురి కావద్దని రైతుకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. దాదాపు 20 నిమిషాల పాటు రామకృష్ణతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఇదే సమయంలో సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్ రాజు కౌలు రైతుల పరిస్థితి గురించి ముఖ్యమంత్రికు వివరించారు. ఎకరానికి ఎకరానికి 20 వేలు కౌలు చెల్లించానని రైతు ముఖ్యమంత్రి కి వివరించాడు. వెంటనే కెసిఆర్ స్పందిస్తూ ప్రభుత్వం అందించే సహాయం పంట సాగు చేసిన కౌలు రైతులకే నేరుగా చెల్లిస్తామని వారి ముందు రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం తనను ఆదుకుంటుందని నమ్మకం కలిగిందని రామకృష్ణ తెలిపాడు.

అధైర్యపడవద్దు రైతులను ఆదుకుంటాం
: కౌలు రైతు కొచ్చర్ల కృష్ణతో కేసీఆర్

అకాల వర్షం వల్ల నష్టపోయిన మొక్కజొన్న కౌలు రైతులను ఆదుకోవాలని కేసీఆర్ ను గార్లపాడు గ్రామానికి చెందిన కొచ్చర్ల కృష్ణ అనే కౌలు రైతు వేడుకున్నాడు. కొచ్చర్ల కష్ణ పొలాన్ని కేసీఆర్ పరిశీలించారు. సందర్భంగా కేసీఆర్ కౌలు రైతులతో మాట్లాడారు. ఎకరానికి ఎంత పెట్టుబడి అవుతుంది, ఎన్ని ఎకరాలు పంట వేశారని కొచ్చర్ల కష్ణ అనే రైతును అడిగారు. రైతు సమాధానం ఇస్తూ నేను 18 ఎకరాలు కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని సుమారు రెండు ఎకరాల్లోని మొక్కజొన్న పంట నేలమట్టమైనట్లు కేసీఆర్ కు విన్నవించాడు. ఎకరానికి వచ్చేసి 50 వేలు ఖర్చు వస్తుందని దానిలో 20 వేలు రూపాయలు కౌలు దించామని, 30 వేల రూపాయలు ఎకరానికి పెట్టుబడి పెట్టానని ముఖ్యమంత్రి కి వివరించారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అక్కడే ఉన్న కలెక్టర్ తో మాట్లాడి రైతులతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అనేక మంది రైతులు తమ తమ సమస్యలను ముఖ్యమంత్రిగా వివరించారు.

ఆయా సమావేశాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాక కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

- ఇచ్చిన సమయం 30 నిమిషాలు...
  ఉన్న సమయం గంట 15 నిమిషాలు
- అభినందనలు తెలిపిన కలెక్టర్, సీపీ



నవతెలంగాణ- బోనకల్

మండలంలో సీఎం కేసీఆర్ పర్యటన బుధవారం సాయంత్రం 6 గంటలకు ఖరారు కావడంతో కలెక్టర్ విపి గౌతమ్ ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయనిర్మల జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు బుధవారం రాత్రి నుంచి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు ప్రారంభించారు. మండలంలో రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాలలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ హెలిపాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. తొలుత రామాపురం గ్రామం వద్ద స్థలాన్ని ఎంపిక చేశారు. బుధవారం రాత్రి 10 గంటలకు తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కెసిఆర్ పర్యటన ఖరారు చేస్తూ పర్యటన వివరాలను వెల్లడించారు. అయితే రామాపురం వద్ద అనువైన స్థలం కాదని అనుమానంతో మరల బుధవారం రాత్రి 12 గంటల సమయంలో రావినూతలలోనే హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా విశాలమైన స్థలాన్ని కోసం ఎంపిక చేశారు. బుధవారం అర్ధరాత్రి నుంచే కలెక్టర్, పోలీస్ కమిషనర్ యుద్ధ ప్రాతిపదిక మీద అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను గురువారం ఉదయం 10:30 కల్లా ఏర్పాటు పూర్తి చేశారు. రెండు హెలికాప్టర్ల కోసం రెండు హెలిప్యాడ్ లను అధికారులు సిద్ధం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయటంలో విశేషమైన కృషి చేశారు. ముఖ్యమంత్రి 11.45 గంటలకు రావినూతలలో హెలీప్యాడ్ వద్ద దిగారు. అక్కడ నుంచి రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాలలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయనిర్మల ఇతర జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ విజయ్ కుమార్ హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన పంట నష్టపోయిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి పరిశీలించారు. కేసీఆర్ హెలీప్యాడ్ దిగిన వెంటనే అక్కడ నుంచి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం తిరిగి రావినూతల వచ్చి విలేకరుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు తిరిగి హెలికాప్టర్ ఎక్కి వెళ్ళిపోయారు. కానీ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వెలువడిన టూర్ ప్రోగ్రాం ప్రకారం కేవలం బోనకల్ మండలంలో 30 నిమిషాలు మాత్రమే సీఎం ఉంటారని ప్రకటించారు. కానీ అదనంగా 45 నిమిషాలు ఉండటం విశేషం. ముఖ్యమంత్రి వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి సీఎంవో ప్రత్యేక అధికారిని స్మీతా సబర్వాల్ అగర్వాల్, డీజీపీ అంజనీ కుమార్ ఉన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు

సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటిలిజెన్స్ డీఐసి ఖమ్మం మాజీ పోలీస్ కమిషనర్ తాఫ్సీర్ ఇక్బాల్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆరుగురు ఏసీపీలు 12 మంది సీఐలు 20 మంది ఎస్ఐలతోపాటు మొత్తం 200 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కార్యక్రమం జరగడంతో జిల్లా ఉన్నతాధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

అధికారులకు అభినందనలు: కలెక్టర్, సిపి

ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు పనిచేసిన సహకరించిన అధికారులకు ప్రజలకు కలెక్టర్ విపి గౌతం, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సహకరించిన మీడియా మిత్రులందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేటి యువతకు భగత్‌సింగ్ స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ- ఖమ్మం

భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాల్లో ముందుకెళ్లాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత ఉద్యమ కెరటం భగత్ సింగ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు దామెర కిరణ్, నరేష్, పవన్, మాజీ జిల్లా అధ్యక్షులు నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్, నాయకులు ఉపేందర్, వీరేందర్, మహేష్, శరత్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్ : నేటి యువతకు భగత్‌సింగ్ ఎంతో స్ఫూర్తిదాయకమని సిటిజెన్స్ కలెక్టివ్ ఫర్ ఆల్టర్నేటివ్ సంఘం బాధ్యులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అన్నారు. మండల పరిధిలో సాయి ప్రభాత్‌నగర్‌లోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిటిజెన్స్ కలెక్టివ్ ఫర్ ఆల్టర్నేటివ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆచార్య పార్థసారధి, కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు, ప్రిన్సిపల్ గోపాల్, మువ్వా శ్రీనివాసరావు, మన్నెపల్లి సుబ్బారావు, డాక్టర్ రవీంద్రనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : భారతదేశంలో మరణం లేని మహోన్నతుడు భగత్ సింగ్ అని, దేశం ఉన్నంత కాలం చరిత్రలో భగత్‌సింగ్ నిలిచిపోతారని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మంలోని గిరి ప్రసాద్ భవన్‌లో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్దినేని కరకుమార్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, నాయకులు ఎం.శ్రవణ్, ఎం.లక్ష్మణ్, ఓంప్రకాష్, ఎస్కె షా, కౌషిక్, నాగులమీరా, సాయిగణేష్ పాల్గొన్నారు.

వికలాంగులకు బస్సు పాసులు పంపిణీ

నవతెలంగాణ- కల్లూరు

మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామ పంచాయతీలోని వికలాంగులకు ఉచితంగా బస్‌పాసులు అందజేయుటకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సింగరేణి కాలరీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గుండ్రా రమేష్ అందించారు. టిఎస్ఆర్‌టిసి వారు అందించే రాయితీతో కూడిన బస్‌పాసులను వికలాంగులు ఒక్కొక్కరు 50 రూపాయలు చెల్లించి ఆర్టీసీ వారు వద్ద నుండి పొందవలసి ఉంటుంది. కానీ ఆ 50 రూపాయల కూడా చెల్లించలేని స్థితిలో ఉన్న వికలాంగుల పట్ల ఉదాహరణ చాటుకున్న జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుండ్ర రమేష్‌ను పలువురు అభినందించారు. చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ నామా రాధమ్మ అధ్యక్షతన జరిగిన వికలాంగులకు బస్సు పాస్ మేళా కార్యక్రమం జరిగింది. 200 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, గ్రామ పెద్దలు నామా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్గో ద్వారా భద్రాద్రి శ్రీ సీతారాముల ముత్యాల తలంబ్రాలు

నవతెలంగాణ-మధిర

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్గో సర్వీస్ ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలను నేరుగా భక్తులు పొందవచ్చునని మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి వెళ్లలేని భక్తులు కార్గో సర్వీస్ కేంద్రాల ద్వారా 116/- రూపాయలు చెల్లించి ముత్యాల తలంబ్రాలను పొందవచ్చునన్నారు. మధిర డిపో పరిధిలోని మధిర, వైరా, తల్లాడ, ఎర్రుపాలెం, మీనవోలు కార్గో కేంద్రాలలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చున్నారు. పూర్తి వివరాలకు 9154298584 ఫోన్ నెంబర్ సంప్రదించగలరన్నారు.

పెండింగ్ బిల్లుల సాధన కోసం నేడు నిరసన

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరావు, పారుపల్లి. నాగేశ్వరావు

నవతెలంగాణ-ఖమ్మం

పెండింగ్ బిల్లుల సాధన కోసం శుక్రవారం నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరావు, పారుపల్లి నాగేశ్వరావు ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నెలలో మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, బిల్లుల మంజూరీలో వరుసక్రమాన్ని పాటించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, తదతర డిమాండ్లతో శుక్రవారం జిల్లా ఖజానా శాఖ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించుచున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిర ఆశయాలను సాధిద్దాం

సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం

మోటమర్రి ఇందిర ఆశయాలను సాధిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్‌లో మోటమర్రి ఇందిర సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చేదోడు వాదోడుగా ఉండేదని, ఎన్నికల సమయంలో ముఖ్యమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని అన్నారు. ప్రధానంగా ఆర్థికంగా కూడా కుటుంబం పార్టీ ఆదుకునేదని, భర్త జగన్ మోహన్ రావు పార్టీలో ముఖ్య కార్యకర్తగా ఉంటు వారు వ్యాపారం నిర్వహించుకుంటూనే కమ్యూనిస్టు పార్టీలో పనిచేయడం గొప్ప విషయం అన్నారు. మహిళా నేతగా ఆమె ఆలోచనలను ఆశయాలను కొనసాగిస్తూ అవసరం ఉందని అన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, ఎర్ర శ్రీనివాసరావు, అఫ్రోజ్ సమీనా, నాయకులు ఎం.సుబ్బారావు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐటి విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పంటల పరిశీలన

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మంలోని ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల కళాశాల విద్యార్థులు సూర్యతండాలోని పంట పొలాలలో అగ్రిటెక్ ఇంటర్న్ షిప్‌లో భాగంగా గురువారం ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. దీనిలో సుమారు 105 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం అని, వ్యవసాయదారుల కష్ట, నష్టాలను తెలుసుకోవాలంటే క్షేత్ర పరిశీలన అవసరం అన్నారు. ఈ ఇంటర్న్ షిప్ కోసం వివిధ పంటలపై అవగాహన, పంటల నాణ్యత పరిశీలన, రైతులు ఎదుర్కొనే ఇబ్బందులు, వారి దిగుబడి విషయాలు సమగ్రంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా సూర్యతండా గ్రామస్తుల సహకారంతో వివిధ రకాలైన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు అవసరమైన సమగ్ర సమాచారాన్ని సేకరించుకొన్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించిన సూర్యతండా సూర్యకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు ఎవివి శివ ప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, జి.సుభాష్ చందర్, జె.రవీంద్రబాబు, టిపిఓలు ఎన్.సవిత, ఎ.మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



నల్ల కృష్ణమూర్తి 'స్ఫూర్తి స్వరాలు' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఉగాది కవిసమ్మేళనంలో సాధనాల వెంకట స్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన సాహితీ సభలో నల్ల కృష్ణమూర్తి రాసిన స్ఫూర్తి స్వరాలు పుస్తకాన్ని ప్రముఖ ఇంజనీరు తోటపల్లి సృజన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ముందుతారలకు దారిదీపంగా ఉంటుందన్నారు. సాధనాల ప్రజాచైతన్యం కోసం పాటుపడే కవులకు వేదిక ఈ వికాస వేదిక సాహిత్య సంస్థ అని, ఎందరో వర్ధమాన కవులను ప్రోత్సహించి మరెన్నో కార్యక్రమమూలలో భాగస్వామ్యం చేస్తూ ప్రతిభావంతులైన, సాహిత్య సేవలో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలతో గౌరవించడం చేస్తున్నామన్నారు. ఈసారి తిరునగరి పురుషోత్తం, యడవల్లి పురుషోత్తంల మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కార్యదర్శి శ్రీనివాస్, శైలజలు పురస్కారాలు అందించడం అభినంద నీయం అన్నారు. దోపిడీకి పీడనకు గురౌతున్న ప్రజలకు చైతన్య డివిటీ సాహిత్యమని ప్రముఖ సంఘసేవకులు సామాజిక వేత్త డా.అల్లిక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నిద్రావస్థలో ఉన్న సమాజాన్ని మేలుకొల్పేది సాహిత్యమని ప్రముఖ న్యాయవాది డా.మద్ది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉగాది సాహిత్య విశిష్ట పురస్కారాలను బుక్కా సత్యనారాయణ, నామవరపు కాంతేశ్వరరావు, గాజుల భారతి శ్రీనివాస్, జహీరుద్దీన్, రెంటాల చిన్న హుస్సేన్ లను అతిథులు పట్టుశాలువా, జ్ఞాపిక, నగదు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థ చైతన్యము, ప్రజాపథం, ప్రజాహితం లక్ష్యాలను నమ్మి పనిచేస్తుందని, అవినీతి, అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకంగా, బాల కవులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం కవి సమ్మేళనాన్ని కె.రామయ్య, జయవాసు, కొత్త శంకర్‌రెడ్డి, మలిశెట్టి కృష్ణమూర్తి, కొత్తపల్లి కృష్ణారావు, శైలజా శ్రీనివాస్, రేళ్ల శ్రీను నిర్వహించి కవులను జ్ఞాపిక శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కట్టికొల చిన్న నర్సయ్య, కోటగిరి వేంకట నర్సయ్య, శేషగిరి, శోభనాద్రి, పున్నయ్య, నారాయణ, శ్రీకాంత్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డులకు 14 గ్రామ పంచాయతీలు ఎన్నిక

నవతెలంగాణ-వైరా

జాతీయ పంచాయతీ అవార్డులకు వైరా మండలంలోని 22 గ్రామ పంచాయతీ లలో 14 గ్రామ పంచాయతీలు ఎన్నిక అయినట్లు ఇంచార్జీ ఎంపిడిఓ శ్రీదేవి ప్రకటించారు. గురువారం వైరా రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షత వహించారు. అవార్డుకు ఎంపికైన గ్రామ సర్పంచ్‌లకు అవార్డులు అందజేసి సన్మానించారు. మండల ఎంపిఓ జ్యోస్నా దేవి మాట్లాడుతూ జాతీయ పంచాయతీ అవార్డుల ఎంపిక ఆన్‌లైన్ ప్రక్రియలో కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీలో నిర్వహించిన అభివృద్ధి, గుడ్ గవర్నెన్స్, సెల్ఫ్ సఫిషెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పారిశుధ్య కార్యక్రమాల కనుగుణంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇలా ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పేదలు లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయతీలుగా కొండ కుడిమ, తాటిపూడి, గొల్లపూడి, ఆరోగ్యకరమైన పంచాయతీలుగా అష్ణగుర్తి, పుణ్యపురం, గొల్లపూడి. చైల్డ్ హెల్త్ పంచాయతీలుగా సిరిపురం (కెజి)ముసలిమడుగు, లక్ష్మీపురం. సరిపడా నీరున్న పంచాయతీలుగా సిరిపురం (కెజి) కొండ కుడిమ, వల్లాపురం. క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలుగా కొండకుడిమ, నారపనేనిపల్లి, లక్ష్మీపురం. స్వీయ సమృద్ధమైన మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామపంచాయతీలు వల్లాపురం, రెబ్బవరం, గోవిందాపురం. సామాజిక భద్రత కలిగిన పంచాయతీలు కోష్టాల, లక్ష్మీపురం, వల్లా పురం. గుడ్ గవర్నెన్స్ పంచాయతీలు పాలడుగు, పుణ్యపురం, కొండకుడిమ. మహిళా స్నేహ పూర్వక పంచాయతీలు కొష్టాల, అష్ణగుర్తి, కొండకుడిమ. గ్రామ పంచాయతీలు ఈ రంగాలలో జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైనట్లు ఎంపిడిఓ శ్రీదేవి ప్రకటించారు. ఇలా ప్రకటించబడటంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల కృషిని కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, ఎంపిడిఓ శ్రీదేవి, ఎంపిఓ జోస్నా దేవి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడికె రత్నం, జడ్‌పికో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ అహమ్మద్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మచ్చా బుజ్జి వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంతోషకరం

- ఏప్రిల్ 1నుంచి అమల్లోకి వస్తుంది
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- కేసీఆర్ చిత్రపటానికి 'సెర్ప్' సిబ్బంది క్షీరాభిషేకం

నవతెలంగాణ- సత్తుపల్లి

గ్రామీణ పేదరిక నిర్మూలన ఉద్యోగుల బాధలను గుర్తించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంతోషకరమని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సెర్ప్ సిబ్బంది గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సండ్ర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అసెంబ్లీలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేలా కృషిచేసిన ఎమ్మెల్యే సండ్రను ఈ సందర్భంగా వారు సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన ఉద్యోగుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అందులో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందన్నారు. సెర్ప్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను కేడర్‌ను బట్టి ప్రభుత్వస్థాయి ఉద్యోగులతో సమానంగా వేతనాలను పెంచడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ఏప్రిల్ 1నుంచి అమల్లోకి వస్తుందని సండ్ర తెలిపారు. స్వరాష్ట్రంలో ఒక్కో సమస్యను ప్రభుత్వం పరిష్కరించుకుంటూ వస్తోందన్నారు. సెర్ప్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం పట్ల ఎమ్మెల్యే సండ్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపీఎంలు కేవీ సుబ్బారావు, బొమ్మ శ్రీనివాస్, నాగ పుల్లారావు, రామారావు, శ్రీనివాసరావు, డీపీఎంలు డి.శ్రీనివాస్, ప్రసాద్, రాజ్యలక్ష్మీ, సుభద్ర, పి.రామారావు, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, శ్యామలాదేవి, మన్యం శ్రీను, మోహనరావు, చలమయ్య, పాతిమా, అపర్ణ, జనార్ధన్, ఇందిర, బాబూరావు, నిర్మల, సుందరరావు పాల్గొన్నారు.

వాయిదాలు వద్దు.... జేపీసీ కావాలి : ఎంపీ నామ


నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి



బీఆర్ఎస్ ఎంపీల నిరంతర ఆందోళనతో గురువారం కూడా అదానీ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించాయి. లోక్ సభ ప్రారంభం కాగానే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అదానీ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాల్సిందేనని పట్టుపట్టి డిమాండ్ చేస్తూ ఎంపీలు చేసిన నినాదాలతో పార్లమెంట్ మార్మోగింది. దీంతో స్పీకర్ ఉభయ సభలను వాయిదా వేయగానే, ఎంపీలంతా నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంటు ఒకటో నెంబర్ గేట్ వద్దకు చేరుకుని విపక్షాలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, ఆందోళన కొనసాగించారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ సంక్షోభం ఉభయ సభలనూ ఇన్ని రోజులుగా కుదిపేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అయినా సరే జెపిసి వేసేంతవరకు రెట్టింపు ఉత్సహంతో ఆందోళన కొనసాగిస్తామని నామ స్పష్టం చేశారు. దేశ ప్రజలకు కావాల్సింది సభలు వాయిదా కాదని , అదానీ అంశంపై జేపీసీ సభల్లో చర్చ అని నామ పేర్కొన్నారు.

కొవ్వూరు రైల్వే లైన్ సంగతేమిటో తేల్చండి

దేశ వ్యాప్తంగా కొత్తగా ప్రతిపాదించిన, మంజూరు చేసిన కొత్త రైల్వే ప్రాజెక్టుల వివరాలను రాష్ట్రాల వారీగా తెలియజేయాలని లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా తెలంగాణలో భద్రాచలం రోడ్డు - సత్తుపల్లి రైల్వే మార్గానికి సంబంధించి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరించాలని కోరారు. ఈ రైలు మార్గానికి ఎన్ని నిధులు కేటాయించారో వెల్లడించాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలు, భద్రాచలం పుణ్యక్షేత్రం, అంతర్గత గిరిజన ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే ఈ రైలు మార్గాన్ని కొవ్వూరు వరకు పొడిగించే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రాల వారీగా కాకుండా జోన్ల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెబ్సైట్లో పొందుపర్చినట్లు చెప్పుకొచ్చారు. భద్రాచలం రోడ్ - సత్తుపల్లి రైల్వే లైన్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం రోడ్ - కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో కొంత పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, పెండింగ్‌లో ఉందన్నారు.


అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 24 మార్చి 2023

మాజీ ఎమ్మెల్యే సోదరుడు వీరాస్వామి మృతి

- పలువురు ప్రముఖుల నివాళి



నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట ప్రథమ ఎమ్మెల్యే వగ్గెల మిత్ర సేన సోదరుడు వీరాస్వామి (80) బుధవారం రాత్రి తన స్వగ్రామం అశ్వారావుపేట మండలం సున్నం బట్టిలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి, అశ్వారావుపేట జెడ్పీటీసీ మాజీ సభ్యులు అంకత మల్లికార్జున్ రావు లు గురువారం వీరాస్వామి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వీరాస్వామి కుటుంబ సభ్యులైన క్రిష్ణమూర్తి, హేమంత్ కుమార్‌లను ఓదార్చారు. వీరి వెంట ఆసుపాక మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, మండల నాయకులు చెన్నకేశవరావులు ఉన్నారు.

ఆప్టోమెట్రీస్ట్ సేవలు మరువలేనివి : ఎంపీటీసీ



నవతెలంగాణ-చంద్రుగొండ

కంటి చూపులో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించడంలో ఆప్టోమెట్రిస్ట్ పాత్ర అమోఘం అని తిప్పనపల్లి ఎంపీటీసీ లంక విజయలక్ష్మి అన్నారు. గురువారం తిప్పనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. అనంతరం ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీటీసీ దంపతులు లంక విజయలక్ష్మి, నర్సింహారావు, ఆప్టోమెట్రీస్ట్ ఎం.వెంకట సుబ్బలక్ష్మి (రేఖానా)ను శాలువాలతో ఘనంగా సత్కరించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు రఘునాథ్ సాయిబాబు, డీఈఓ నీలిమ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల రైతు కో ఆర్డినేటర్ గాదె లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ, క్రమబద్ధీకరణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి సంస్థ పరిరక్షణ కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, హై పవర్ కమిటీ వేతనాల అమలుకై రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి కార్మికులు సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ గురువారం పిలుపునిచ్చారు. ఏప్రిల్ 2, 3 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించనున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర ద్వితీయ మహాసభల విజయవంతం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా మణుగూరు కొండాపురం సీఎస్‌పీలో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కోల్ ఇండియాలో అమలు చేస్తున్నట్లుగానే సింగరేణి సంస్థలో కూడా కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలన్నారు. తదితర డిమాండ్ల పై రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ఏప్రిల్‌లో జరిగే రాష్ట్ర మహాసభలు నిర్దిష్ట కార్యాచరణ రూపొందించబోతున్నదని ఆయన పేర్కొన్నారు. సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాసుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరేల్లి కృష్ణ, ఏరియా నాయకులు మంగీలాల్, సంజీవరావు, వెంకటేశ్వర్లు, జె.కృష్ణ, లక్ష్మీనారాయణ, వినోద్, సతీష్, అరుణ, పద్మ, శ్రీను, ఎస్ఎంఎస్ నాయకులు పి.కృష్ణ, మాధవరావు, జి.రవి, నిరంజన్, ఎం.సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కృషితోనే నివాస గృహాల క్రమబద్ధీకరణ జీఓ నెం.76

- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్



నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి భూములలోని నివాసాలకు పూర్తి హక్కులు కల్పించాలంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ తీసుకెళ్లడం ద్వారానే సమస్య పరిష్కారం అయిందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ తెలిపింది. క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ సుధీర్ తోత్ల(బబ్లూ) మాట్లాడారు. జీవో నెంబర్ 76 మార్గదర్శకాలను త్వరలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు ప్రజలకు తెలియజేస్తారని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ కమిటీ బృందం

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం నాక్ కమిటీ బృందం సందర్శించింది. ఈ కమిటీలో చైర్మన్ ప్రొఫెసర్ శిరీష్ కులకర్ణి, మెంబర్, కోఆర్డినేటర్ డాక్టర్ మువ్వ విజయలక్ష్మి, సభ్యులు డాక్టర్ బెండిక్ ఉన్నారు. కళాశాల పనితీరును ఈ కమిటీ పరిశీలించింది. వివిధ రికార్డులు, తరగతి గదులను పరిశీలించింది. అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భద్రాచలం ప్రభుత్వ పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ..ఈ సందర్భంగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి చేయూత ట్రస్టు సాయం



నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామంలో గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాదం భాస్కర్ రెడ్డికి అదే గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం రూ.6000 ఆర్థిక సాయం అందజేశారు. బాదం భాస్కర్ రెడ్డి కుటుంబం నిరుపేద కుటుంబం వైద్యానికి అప్పులు చేసి మరి సుమారు మూడు, నాలుగు లక్షల ఖర్చు చేసినా ఎలాంటి మార్పు రాకపోవడంతో మళ్ళీ తిరిగి హైదరాబాదు వెళ్లడానికి కూడా చేతిలో చిల్లి గవ్వ లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ తరుణంలో చేయూత ట్రస్ట్‌ను సంప్రదించగానే ట్రస్ట్ వారు వెంటనే ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సభ్యులు జక్కి రెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేష్, కైపు రామ చంద్రారెడ్డి, సాయిబాబు, బిజ్జం వెంకట్రా మిరెడ్డి, బొబ్బల వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, హనీఫ్, గంటా మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు : సీఐ

నవతెలంగాణ-పినపాక

వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడూళ్ల బయ్యారం సీఐ బి.రాజగోపాల్ గురువారం డ్రైవర్లకు ప్రయాణికులకు స్పెషల్ డ్రైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో వాహనదారులతో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, లారీల డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ తోపాటు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనాలు నడేపేటప్పుడు మద్యం సేవించరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ నిందితులను శిక్షించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-చర్ల

పేపర్ లీకేజీ నిందితులుగా ఉన్న వారిపై కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని టీఎస్పీఎస్సీలో కొంతమంది డబ్బుకి కక్కుర్తి పడి ప్రశ్న పత్రాలను అమ్ముకొని సొమ్ము చేసుకుందామనుకున్న వారిని కఠినంగా శిక్షించాలని సీట్ దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మచ్చ రామారావు, పొడుపు గంటి సమ్మక్క, బందెల చంటి, బోళ్ల వినోద్, నరేంద్ర, నల్లగట్ల మూర్తి, వందే మూర్తి, వరలక్ష్మి, షారోను, శ్రీకాళ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు ఇదే చివరి అవకాశం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు జారీ

- 2014 తర్వాత ఇల్లు నిర్మించుకున్న వారికి అవకాశం
- ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- ప్రజలు దళాలను ఆశ్రయించొద్దు
- కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా



నవతెలంగాణ-పాల్వంచ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు జారీ చేస్తామని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశం కార్యాలయంలో జీవో 28 పై సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూములకు ఇళ్ల స్థలాల పట్టాలు జారీ ప్రక్రియ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019-2022 సంవత్సరంలో రెండు దఫాలుగా జీవో 76 ప్రకారం సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూములు అన్నివాసాలు వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. జూన్ 2, 2014 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకొని అంతకుముందు ఇల్లు వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి గ్రామపద్ధీకరణ పట్టాలు జారీ చేశామని చెప్పారు. వివిధ కారణాలవల్ల వాటిలో కొన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా అట్టివారికి కూడా ఇంటి పట్టాలు జారీ చేయాలని, 2014 తర్వాత ఇల్లు నిర్మించుకున్న వారికి పట్టాలు జారీ చేయుటకు అవకాశం కల్పించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లి ఈనెల 17న ప్రత్యేకంగా ప్రభుత్వం జీవో నంబర్ 28 విడుదల చేసినట్లు చెప్పారు. ఈ జీఓ ప్రకారం జూన్ 2, 2014 నుండి జూన్ 2020 వరకు తేదీ మధ్యలో ఇల్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా ఈనెల 30వ తేదీ వరకు మీ సేవ కేంద్రాల దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఏదేని సలహాలు, సందేహాలు ఉంటే తహసిల్దారును, ఆర్డీవోను సంప్రదించాలని చెప్పారు. జీవో నెంబర్ 76 ప్రకారం రెండు దఫాల్లో కొత్తగూడెంలో 8585 మంది, ఇల్లందులో 4666, సుంచుపల్లిలో మూడు, లక్ష్మీదేవి పల్లెలో రెండు, దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 13257 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. విచారణ నిర్వహించిన అనంతరం కొత్తగూడెంలో 5336, ఇల్లందులో 2507 మొత్తం 7843 మంది అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు. కొత్తగూడెంలో 3249, ఇల్లందులో 2159, చుంచుపల్లిలో 3, లక్ష్మీదేవి పల్లెలో రెండు, దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 5414 తిరస్కరించినట్లు చెప్పారు. 6335 మంది లబ్ధిదారులకు డిమాండ్ నోటీసు జారీ చేశామని వాటిలో 6187 మంది ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు 6 కోట్ల 53 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు చెప్పారు. 876 దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయని 1047 పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని రానున్న పది రోజుల్లో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యంతరాలు స్వీకరణకు కొత్తగూడెం, ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో సెల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ప్రజలు మెసేజ్ సందేశాలు ద్వారా తెలియజేయుటకు ప్రత్యేక వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాచారం గోప్యత పాటిస్తామని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసింది ప్రభుత్వం జీవో 58,59 అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. 100 గజాల లోపు ఉంటే జీవో 58 ప్రకారం ఉచితంగా గ్రామపద్ధీకరణ చేస్తారని, 100 గజాల కంటే ఎక్కువ ఉంటే నామమాత్ర పురుషంతో క్రమబద్ధీకరణ చేయనున్నట్లు చెప్పారు. యజమాని మరణిస్తే చట్టబద్ధంగా వారసులకు రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రత్యేక అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్ఓ అశోక చక్రవర్తి, ఆర్డిఓ స్వర్ణలత, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, తహసీల్దార్లు శర్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న భద్రాద్రి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఈ నెల 30న భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అదేవిధంగా 31న జరగనున్న పుష్కర పట్టాభిషేక మహోత్సవాలకి భద్రాద్రి రామాలయ పరిసర ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పుష్కర పట్టాభిషేకం ఈ సంవత్సరం జరుగుతుండగా ఈ మహా ఉత్సవానికి ఆలయ అర్చకులు వైష్ణవ సంప్రదాయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రామాలయ వెలుపల ప్రత్యేకంగా పుష్కర పట్టాభిషేక నిమిత్తం ఏర్పాటుచేసిన యాగశాలలో ఆలయ అర్చకులు గురువారం పుష్కర పట్టాభిషేక మహోత్సవానికి అంకురార్పణం చేశారు.

12 కుండలతో శ్రీరామాయణ మహా కృతువుని ఆలయ అర్చకులు వైభవంగా ప్రారంభించారు. ముందుగా పట్టాభిషేక యాగశాలలో అగ్ని మథనం చేసి అగ్నిని పుట్టించి రుత్వికులు మహా రుతువుని ప్రారంభించారు. తదుపరి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించి 12 కుండలతో మహా హెూమాన్ని ప్రారంభించారు. సాయంత్రం లక్ష్మీ సమేత సీతారామచంద్ర స్వామి వారిని తిరువీధి సేవను ఆలయ అర్చకులు నిర్వహించక అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక విద్యుత్ కాంతులతో రామాలయాన్ని అలంకరించారు .రామాలయం చుట్టూ చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. మిధున స్టేడియం వద్ద చలవ పందిళ్లతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కాకుండా బార్కేట్లు ఏర్పాటు చేశారు. భద్రాచలంలోని ఫంక్షన్ హాల్‌లను కాటేజీలను లాడ్జీలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టి ఆయా యజమానులకు పోలీస్ అధికారులు ప్రత్యేక సూచనలు చేశారు. శ్రీరామనవమి పట్టాభిషేకానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పోలీసులకి అధికారులకి వసతులు ఏర్పాటు చేసేందుకు ఫంక్షన్ హాల్ కాటేజీల నిర్వాహకులు సహకరించాలని పట్టణ ఎస్సై మధు ప్రసాద్ కోరారు.



ఫ్యాన్ పోస్ట్ కోసం రాత పరీక్ష

నవతెలంగాణ-మణుగూరు

ఫ్యాన్ పోస్ట్ కోసం అంతర్గత సింగరేణి ఉద్యోగులకు రాత పరీక్ష నిర్వహించినట్లు ఎస్ఓటు జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వివిధ విభాగాలలో పని చేస్తూ ఫ్యాన్ చేయుటకు ఆసక్తి, అర్హత గల అంతర్గత ఉద్యోగుల కోసం పైలెట్ కాలనీ ఎంవిటిసి కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. రెండు పోస్టుల కోసం నలుగురు అభ్యర్థులు హాజరు కాగా ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు అభ్యర్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణకు ఎంవిటిసి మేనేజర్ లక్ష్మణ్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు న్యూట్రీషియన్ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ గుమ్మడి గాంధీ



నవతెలంగాణ-పినపాక

పోషకాహారలోపం తలెత్తకుండా సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషిన్ కిట్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎంపీపీ మాట్లాడారు. పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా చదువుపై శ్రద్ధ, ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అరుణ, ఆయుష్ సిబ్బంది గుమ్మడి అరుణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, జెడ్పీటీసీ సుభద్రాదేవి వాసు బాబు, రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-పినపాక

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమరం వెంకటేశ్వర్లు తల్లి కొమరం లక్ష్మి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, నియోజకవర్గం కోఆర్డినేటర్ నాగేశ్వరరావులు గురువారం డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మృతురాలు కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని, రూ.2000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, ఎస్సీ సెల్ నాయకుడు జాడి రాంబాబు, రాంగోపాల్, మండల నాయకులు పాల్గొన్నారు.

కాపర్ కేబుల్ చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు

- ఉన్నతాధికారులతో సమీక్ష



నవతెలంగాణ-ఇల్లందు

ఏరియా స్టోర్‌లో ఇటీవల 9 టన్నుల కాపర్ వైర్ చోరీకి గురైంది. ఈ సందర్భంగా ఏరియాలో జీఎం (స్టోర్స్) పి.చిన్న బసివిరెడ్డి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సిహెచ్ శశిధర్ రాజు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి.హనుమంతరావు గురువారం పర్యటించారు. ఏరియా స్టోర్ నందు కాపర్ కేబుల్ చోరీ జరిగిన ప్రాంతాన్ని తనిఖీ చేశారు. చోరీకి సంబంధించిన వివరాలను స్టోర్ ఇన్ ఛార్జ్, స్టోర్ సిబ్బంది, ఏరియా సెక్యూరిటీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారు జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం, ఇతర ఉన్నతా అధికారులతో ఇటీవల స్టోర్‌లో జరిగిన చోరీ పై సమీక్ష నిర్వహించి, ఇక ముందు ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, సెక్యూరిటీ (నిఘా) పరమైన అంశాలపై చర్చించారు. అనతరం జీఎం (స్టోర్స్) పి.చిన్న బసివిరెడ్డి పదవి భాద్యతలు స్వీకరించి తొలిసారి ఇల్లందు ఏరియాకు విచ్చేసిన సందర్భంగా వారిని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం (వర్క్ షాప్) శేకర్ బాబు, డీజీఎం(పర్సనల్) జీవి మోహన్ రావు, ఎస్ఈ(ఈఅండ్ఎం) క్రిస్టఫర్, జి.ఆనంద్ రావు, చిన్నయ్య, ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల మెప్పకోసమే సింగరేణి సంస్థ



నవతెలంగాణ-మణుగూరు

ప్రభుత్వాలు మెప్పు, వాళ్ల సంఘాల కోసమే సింగరేణి సంస్థ పని చేస్తుందని సింగరేణి కాల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఏరియా ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్ విమర్శించారు. గురువారం పీవీ కాలనీ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు ఎంతో కష్టపడి పని చేస్తూ, ఉత్పత్తి సాధిస్తూ లాభాలు తెచ్చి పెడుతున్నారన్నారు. యాజమాన్యం కార్మిక ప్రయోజనాలు మరచి ప్రభుత్వమెప్పు పనిచేస్తుందని విమర్శించారు. ఇది పబ్లిక్ రంగ సంస్థ ఈ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉండాలా, క్షేమంగా వచ్చి డ్యూటీ చేసి ఇంటికి చేరి భార్యాబిడ్డలతో సంతోషంగా గడపాలని అన్నారు. కార్మికుడికి రక్షణ లేకుండా చేయడం దీనివలన కొంతమంది అధికారులు లబ్ధి పొందుతున్నారే తప్ప కార్మికుడు సింగరేణి సంస్థ నష్టపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రతి కార్మికుడు గమనించి రాబోయే సింగరేణి గుర్తింపు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయినటువంటి ఐఎన్టీయూసీని గెలిపించాలన్నారు. అవినీతిపరులైన అధికారులపై తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. కొంత మంది అధికారులు, కార్మికులకు ఎంతో అన్యాయం చేస్తున్నారన్నారు.

నాణ్యతలేని మందులు ఇవ్వటం వైద్యం కూడా చక్కగా చేయకపోవడం దీనివల్ల కార్మి కుడు చాలా నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో టిపెద్ద నాగయ్య, టి.శ్రీను, పి.శ్రీను, సత్యనారాయణ, పి.ముక్తేశ్వరరావు, బి.రాయలింగు సురేష్, పి.నారాయణ, ప్రసాద్, టి.క్రాంతి పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



నవతెలంగాణ-కొత్తగూడెటౌన్

రాష్ట్రంలో గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారాన్ని ఛేదించేందుకు కేసును సీబీఐకి అప్పగించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యవహారంలో సీఎం కార్యాలయంతో పాటు టీఎస్ పీఎస్సీకి చెందిన సభ్యులకు భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర సర్కారుకు పదవీలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. కనీసం ప్రత్యేక కార్యాలయం లేని సిట్‌కు గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీ అంశాన్ని శోధించాల్సిందిగా ఎలా బాధ్యతలు అప్పగిస్తారని నిలదీశారు. లీకేజీకి సంబంధించి అన్ని కోణాల్లో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే ఈ కేసును తప్పనిసరిగా సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, చెనిగారపు నిరంజన్ కుమార్, కాకటి బాబు, పోలే కనకరాజు, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ పై అవగాహన

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టంపై అవగాహన కలిగించినట్లు జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. గురువారం కార్పొరేట్ నుండి విచ్చేసిన హరిశంకర్, డీజీఎం(ఐటీ) మాట్లాడుతూ సింగరేణి హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఉద్యోగులు, సివిలియన్స్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎంత మంది హాస్పిటల్ సేవలను రోజు వారీగా వినియోగించుకున్నారు. వారికి ఎలాంటి వైద్యాన్ని అందించారు. ఎంతమంది ఉద్యోగులు ఇన్ పిపెంట్‌లుగా, హైయ్యర్ సెంటర్స్‌కి రిఫరల్ పై వెళ్ళినవారు అన్ ఫిట్/ఫిట్ అయినవారు క్రోనిక్ డిసీజెస్ కోసం మెడిసిన్ తీసుకున్నారా లేదా, ఒక వేళ తీసుకొనట్లైతే వారి మ్యాన్ వే, వారి ఫోన్‌కు పాప్ అప్ మెసీజస్ అందుతాయి. దీని మూలంగా ఉద్యోగులు ఆరోగ్యం పై సింగరేణి తీసుకుంటున్న జాగ్రత్తలకు ఒక నిదర్శనం. ఈ సింగరేణి హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఉద్యోగి ఆరోగ్యాన్ని పూర్తిగా పర్యవేక్షణ జరుగుతుంది. తద్వారా ఉద్యోగి అయిన తెలుస్తుందని గనుల సంక్షేమ అధికారులకు, మైన్ సెఫ్టీ అధికారులకు, హాస్పిటల్ హెచ్ ఓడిలకు, సిహెచ్పి, వర్క్, షాప్, ఎస్ పీసీ, సివిల్, ఫారెస్ట్రీ విభాగాల అధికారులకు, సంబంధిత సిబ్బందికి సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ వెంకట రమణ, డీజీఎం (ఐఈడి) వెంకట్ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేశ్, డా.శేషగిరి రావు, నాగ దీపు, డిప్యూటీ మేనేజర్, ఎన్విరాన్మెంట్ అధికారి శ్రీనివాస్ గల్, తదితరులు పాల్గొన్నారు.



నేటి నుండి రంజాన్ నెల ఉపవాస దీక్షలు ప్రారంభం

- క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం

నవతెలంగాణ-ఇల్లందు

ముస్లింలు చాంద్రమాన కేలండర్‌ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం 'దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం నమాజ్ దుష్టచింతనల్ని, దురాగతాల్ని, కుహనా సంస్కారాన్ని ఎదుర్కోగలదు. సత్ప్రవర్తనను నేర్పించగలదు. సత్ప్రవర్తనగల వ్యక్తి సర్వేశ్వరుని దృష్టిలో అందరికన్నా మిన్న (ఖురాన్ 49:13) ఈద్‌ను శ్రామికుని వేతనం లభించే రోజు అని ఖురాన్ విస్పష్టం చేసింది. నెల రోజులు కఠోరవ్రతం పాటించినవారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభిస్తుందని విశ్వాసం. రంజాన్ పర్వదినాన ఉదయం స్నానపానాదులు ముగించుకుని వస్త్రాలు ధరించి సుగంధం పన్నీరు పూసుకుని తక్బీర్ పఠిస్తూ ఈద్‌గాహ్ చేరుకుంటారు. అక్కడ ప్రార్థన చేస్తారు.
ఇహ్‌దినస్సిరాత్ ముస్తఖీమ్ (మాకు సన్మార్గాన్ని చూపు). సమస్త మానవాళి హృదయాల్ని సద్బుద్ధితో నింపాలని కోరుతారు. ఈద్‌గాహ్‌లో నమాజ్ పూర్తి అయిన తర్వాత అక్కడ సమావేశమైన వారిలో వీలైనంత ఎక్కువ మందిని కలిసి సుహృద్భావంతో చేతులు కలుపుతారు.

హిందూ ముస్లిం బాయి బాయి..

ముస్లిం సోదరులకు సీపీఐ(ఎం) ఆవాజ్ శుభాకాంక్షలు

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ఉపవాస దీక్షలు నేటి నుండి శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఆవాజ్ జిల్లా కార్యదర్శి నబి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ట్రెజరీ కార్యాలయాల ఎదుట నిరసన



నవతెలంగాణ-కొత్తగూడెం

ట్రెజరీ కార్యాలయాల ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది. గురువారం కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ధనిక రాష్ట్రం అని చెబుతూనే బడ్జెట్‌లో వేతనాల కొరకు కేటాయింపులు చేసినప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు ఇవ్వడంలేదన్నారు. సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, టిఎస్జిఎల్ఐ, జిపిఎఫ్ క్లైములు, పిఆర్సీ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్, పెన్షన్ బకాయిలు తదితర బిల్లులన్నీ నెలల తరబడి మంజూరు కావటం లేదని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు పదే పదే ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. శుక్రవారం జిల్లా ట్రెజరీ కార్యాలయం (కలక్టరేట్) ముందు సాయంత్రం 3 గంటలకు నిర్వహించే నిరసన ప్రదర్శనను విజయవంతం చెయ్యాలని యూఎస్‌పీసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.రాజు, జి.హరిలాల్, బి.కిశోర్సింగ్. బి.రాజు, ఎన్.కృష్ణ, ఎస్.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులను కోరారు.

టేకులపల్లి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నా నిర్వహిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ హరిలాల్ నాయక్ గురువారం తెలిపారు. ఆ సంఘం అధ్యక్షుడు వాసం భాస్కర్ రావు అధ్యక్షతన టేకులపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలను ప్రతి నెల ఒకటో తేదీనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.రమణ, జిల్లా కౌన్సిలర్ బి.రామరాజు, మండల కార్యదర్శి జి.నందా పాల్గొన్నారు.

సీఐటీయూలోకి పలువురు డ్రైవర్ల చేరిక

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

సింగరేణి కార్పొరేట్ ట్రాన్‌పోర్టు ప్రైవేట్ బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్, పలువురు సిఐటియూ కార్మిక సంఘంలో చేరారని కార్పొరేట్ ప్రైవేట్ డ్రైవర్స్ అధ్యక్షుడు గిడ్ల శ్యామ్ కుమార్ తెలిపారు. గురువారం ఆధ్వర్యంలో 8 మంది సిఐటియూలో చేరడం జరిగిందన్నారు. అన్నివేళలా కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన అన్యాయం జరిగిన, యూనియన్ మీకు అండగా ఉంటుందని డ్రైవర్స్ అధ్యక్షులు శ్యామ్ తెలిపారు.

కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఇల్లందు

సీఎం కెసిఆర్ ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారన్న భయంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి, మండల పట్టణ అధ్యక్షులు పోలీస్ సైదులు డానియల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాంబ మహేష్ యాదవ్‌లను గురువారం పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న ప్రతి ఎకరానికి నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆన్‌లైన్ పనులు బంద్



నవతలంగాణ-కొత్తగూడెం

వీవోఏల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆన్లైన్ పనులు నిలిపి వేయనున్నట్లు, ఏప్రియల్ 2వ తారీకు వరకు చేయామని విఓఏలు సమ్మె నోటీస్ అందజేశారు. గురువారం కొత్తగూడెం జిల్లాలోని ఏపీడీకి, వివిధ మండల ఏపీఎంలకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్ఇఆర్పి)లో గ్రామ స్థాయిలో 17,606 మంది విఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) పని చేస్తున్నారని, 19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తూ ఎస్‌హెచ్‌జి ఆన్ లైన్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాలు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారని తెలిపారు. వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూడు మండలాల వివోఏల నాయకులు రేష్మ, మాధవి, సత్యవతి, జావేద, రాజమణి, జాల, విజయ, అరుణ, విశ్వరూప, వింధ్య, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు వీఓఏలకు కనీస వేతనం రూ.26000 ఇయ్యాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ వివోఏ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం రుద్రమ మండల మహిళా సమైక్య కార్యాలయంలో అకౌంటెంట్ హేమలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడరు. ఈ కార్యక్రమంలో ఎస్.సులోచన, ఎస్.శ్రీను, గోపాల్, ఎం.రమేష్, అరుణ, పద్మ, నఫీజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షునికి ఘన సన్మానం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం బార్ అసోషియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రమేష్‌కుమార్ మక్కడ్‌ని రిటైర్డ్ జడ్జి వి.శాంతిరామ్ గాంధీపథ కన్వినర్ చింతల చెర్వు గెర్షోమ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొత్తగూడెంకు జిల్లా ఫ్యామిలీ కోర్టు, జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు, జిల్లా వినియోగదారుల ఫోరమ్ కోర్టు, లేబర్ కోర్టుల ఏర్పాటుకు కృషి చేసి, సాధించాలని కోరారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్

- **విన్నర్‌గా శ్రీనగర్ కాలనీ, రన్నర్‌గా నిలిచిన బైరాగులపాడు జట్లు**



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని ములకపాడు గ్రామంలో గల క్రీడా మైదానంలో సివిల్ ఇంజనీర్ కొర్సా వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో గత 15 రోజులు నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్ గురువారంతో ముగిసాయి. స్నేహపూర్వకంగా ఉత్సాహవంతంగా సాగిన టోర్నమెంట్స్‌లో ఫైనల్‌లో శ్రీనగర్ కాలనీ జట్టు, బైరాగుపాడు జట్టులు తలపడగా విన్నర్‌గా శ్రీనగర్ కాలనీ, రన్నర్‌గా బైరాగులపాడు జట్టు నిలిచాయి. మొదటి బహుమతి రూ.30 వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.20 వేలు షీల్డ్ కొర్సా వెంకటేశ్వరరావు, ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సోయం కామరాజు, టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎంపిటిసి సోడి తిరుపతిరావు, తెల్లం భీమరాజు, సర్పంచ్ తెల్లం రామకృష్ణ, ఏఎస్‌పి నాయకులు నాగేశ్వరరావు, తెల్లం నర్సింహా రావు, బాలకృష్ణ, కామేశ్వరరావు, సీతయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

నవతెలంగాణ-మణుగూరు

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని వాసవి, వనిత క్లబ్ ప్రతినిధులు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వాసవి క్లబ్, వాసవి వనిత వైభవం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఎన్‌కేసీజీఎఫ్ అధ్యక్షుడు చిట్టూరి శేషు కుమార్, వనితా వైభవం ప్రెసిడెంట్ చిట్టూరి నాగరత్న మణి, ఆర్‌సీ చిత్తలూరి రమేష్, జిల్లా పీఆర్‌ఓ విశ్వనాథ గుప్తా, ఇంచార్జి డిస్ట్రిక్ట్ కేసీజీఎఫ్ నర్సింహరావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-అశ్వారావుపేట

సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏప్రియల్ 14 నుండి నిర్వహించే ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా సమితి నాయకులు సయ్యద్ సలీం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలో గల మండల కార్యాలయం కామ్రేడ్ సయ్యద్ మియా జానీ భవన్‌లో మండల సమితి సమావేశం మండల సమితి కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ వగ్గెల అర్జున్ రావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సలీం ప్రసంగించారు. మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సహాయ కార్యదర్శి సయ్యద్ రఫీ, కృష్ణమూర్తి, టి.సత్యనారాయణ, సత్యవతి పాల్గొన్నారు.

పేపర్ లీకేజీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-ఇల్లందు

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పిఎస్సీ గ్రూప్ వన్ ప్రశ్నా పత్రాల లీకేజీకి పాల్పడిన దోషులు ఎంతటి వారైనా వారిని ఖటినంగా శిక్షించాలని, లీకేజీ పై సమగ్ర దర్యాప్తు జరపాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని, విచారణా అంశాలను ప్రజల ముందు ఉంచాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, కుమార్, మన్యం మోహన్ రావు, శంకర్ దారావత్ రాందాస్, వెంకన్న వీరభద్రం, నాగరాజు, రాణీ,కౌసల్య, సుజాత,కాంతి, రజియా, బేగం, అఖ్తర్, రేష్మ, సుధాకర్ పాషా హుస్సేన్ సాగర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో మంచినీటి సమస్య పై చర్యలు చేపట్టాలి



కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

- **లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**



నవతెలంగాణ-పాల్వంచ

వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో వేసవిలో మంచినీరు సరఫరా మున్సిపాలిటీలు పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై మిషన్ భగీరథ పంచాయాతీ మున్సిపల్ కమిషనర్లతో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి ట్యాంకులకు నీళ్లు ఎక్కని వాటిపై నివేదికలు అందజేయాలని డీపీఓ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకులను వినియోగంలోకి తేవాలని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుందామని చెప్పారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులతో మంచినీటి పైపులు పాడవుతున్నాయని, అలా పాడైన వాటికి సంబంధిత శాఖల నుండి రికవరీ చేయు విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బోర్ల వినియోగం వల్ల భూగర్భ జలాలను తోడిస్తున్నామని ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం మిషన్ భగీరథ చేపట్టి పరిశుభ్రమైన నీటిని సరిపడా చేస్తుందని చెప్పారు. మణుగూరు ఇంటెక్ వెల్లో స్టీల్ తీయు పనులు ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికరణం ఆదేశించారు. చెంతనే గోదావరి ఉన్న నీరు ఇవ్వలేకపోతున్నామని ఈ సమస్యను స్పష్టంగా అధికమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో మంచినీటి సమస్య బాగా ఉందని శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు తిరుమలేష్ నలిని మండలాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీనాటికి మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలో చలివేంద్రులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు తిరుమలేష్ నలిని, డీపీఓ రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్ పాస్ మేళా

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

కొత్తగూడెం ఆర్టీసీ డిపోవారు వికలాంగులకు బస్ పాస్ మేళ నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భాణాల వెంకటేశ్వరావు తెలిపారు. 24వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రశాంతినగర్, సంజయ్ నగర్, హమాలీ కాలనీ, చాతకొండ, చాటివారిగూడెం (కొత్తగూడెం) పంచాయతీలకు పాలకేంద్రం నందు, వికలాంగులకు ఆర్టీసీ బస్ పాస్‌లు జారీచేయబడునని తెలిపారు. వికలాంగులు సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్., ఒకపాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, ఫీజు రూ.50లు, చెల్లించాలని తెలిపారు. ప్రశాంతినగర్, సంజయ్ నగర్, హమాలీకాలనీ, చాతకొండ, చాటివారిగూడెం పంచాయతీలలో, చుట్టూ పక్కల ఉన్న పంచాయతీ ప్రజలు ఇటు వంటి సదుపాయమును ఉపయోగించు కొని రాయితీ ప్రయాణపు బస్ పాస్‌లు పొందగలరని డిపో మేనేజర్ భాణాల వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఇరత వివరాలకు సంప్రదించ వలసినపోన్ నెంబర్లు శామ్యూల్ .7382858258, 9959225959 ఉన్నాయి.

ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బెదిరింపులను ఖండించండి : బి.మధు



నవతెలంగాణ-కొత్తగూడెం

ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలని, ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఆందోళనలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ పాల్గొన వద్దంటూ కేంద్ర ప్రభుత్వం బెదిరించడాన్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఖండిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాయింట్ ఫోరం ఫర్ రీ ఇన్స్టిట్యూట్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని తెలిపారు. పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సాధారణ సెలవులను మంజూరు చేయవద్దని, అతిక్రమించిన వారిపై సిసిఎస్ 1964 ప్రకారం చర్యలు తీసుకోవాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ అన్ని ప్రభుత్వ విభాగాలకు ఆదేశాలు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, పెన్షన్ మూడవ బెనిఫిట్గా ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. ఈ పోరాటాలను అణిచివేసేందు కోసమే ఉద్యోగులపై బెదిరింపులకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని తెలిపారు.

బీజేపీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్ళకు ఈ దేశంలోని ఉద్యోగులు, కార్మికులు భయపడరని హెచ్చరిస్తున్నామని స్పష్టం చేశారు. న్యాయమైన డిమాండ్ అయిన ఓల్డ్ పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో గత పాలకులకు చెప్పిన విధంగానే బిజెపి ప్రభుత్వానికి కూడా కార్మికవర్గం, ఉద్యోగ వర్గం తగిన గుణపాఠం చెప్తుందని హెచ్చరించారు.

భగత్ సింగ్ అంటే నిరంతర స్ఫూర్తి

- **హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాళోత్ శ్యామ్**



నవతెలంగాణ-కొత్తగూడెం

భగత్ సింగ్ అంటే నిరంతర స్ఫూర్తి అని ఎస్టీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాళోత్ శ్యామ్ అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణ కేంద్రం లోని రామవరం ఎస్టీ బాలుర సంక్షేమ హాస్టల్లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాళోత్ శ్యామ్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయం, అణిచివేత, పీడనపై పోరాడేవారికి భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తినిస్తుందని అన్నారు.

గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్

కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ నాయకురాలు కందిమల్ల హర్షిత మాట్లాడుతూ భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడని, ఆయన నేటి తరానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు యశ్వంత్ తదితర నాయకత్వం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమంవైపు నడిపించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ మెడకు ఉరితాళ్ళు బిగించి హతమార్చితే.. మతోన్మాద ముసుగులో స్వదేశ పాలకులు నేడు ప్రజాస్వామ్యానికి ఉరితాళ్ళు బిగించి హత్య చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నర్సయ్య అన్నారు. సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పరిధిలోని రామవరం, 2 ఇంక్లైన్, బాబూక్యాంపు ఏరియాల్లోని భగత్ సింగ్ విగ్రహాలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, కె.రత్నకుమారి, నాయకులు తుమ్మ నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం రూరల్ : దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు జలాల్ అహ్మద్ పిలుపునిచ్చారు. గురువారం డీవైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభను నిర్వహించారు. పట్టణంలోని పాత మార్కెట్ సెంటర్‌లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జలాల్ అహ్మద్ మాట్లాడుతూ కులాలు, మతాలు లేని భారతదేశాన్ని చూడాలని కలలు కన్నా మహా విప్లవకారుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవని అన్నారు. నేడు బీజేపీ దేశం మొత్తం ఒకే మతం ఉండాలని ఆశిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వల్లెపు ప్రేమ్ కుమార్, పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, చేగువేరా బ్లడ్ డోనర్స్ క్లబ్ నాయకులు సింగడాల రామకృష్ణ, పట్టణ డీవైఎఫ్ఐ నాయకులు అజయ్ కుమార్, దుర్గాప్రసాద్, హరీష్, వాసు, పవన్, రమేష్, పృథ్వీరాజ్, నాని, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు : భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవుల 92వ వర్ధంతి గురువారం నిర్వహించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు భవన్లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నబి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కూకట్ల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కిరణ్, సిఐటీయు మండల కార్యదర్శి కృష్ణ, మన్యం మోహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా, పీవైఎల్, పీడీఎస్యు ఆధ్వర్యంలో

కొమరారంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల వర్ధంతి సందర్భంగా ప్రభాత మేల్కొల్పు కాగడాల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా నాయకులు దారావత్ దేవా జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, పీడీఎస్‌యూ-పీవైఎల్ జిల్లా కార్యదర్శిలు కాంపాటి పృథ్వీ, అజయ్, ప్రజాపంద మండల కార్యదర్శి కామ్రేడ్ పూనెం కుమార్ ఉన్నారు.

చర్ల : సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి కార్యక్రమం గురువారం స్థానిక బిఎస్ రామయ్య భవన్లో జరిగింది. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని ఆయన అన్నారు. వారి ఆశయ సాధనకై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ యూత్ నాయకులు బోళ్ల వినోద్, పడిగల నరేంద్ర, కేవీపీఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు, మహిళా సంఘం కార్యదర్శి సమ్మక్క, వ్యకాస మండల కార్యదర్శి బందెల చంటి, మూర్తి, వరలక్ష్మి, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : ములకలపల్లి మండల కేంద్రంలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. భగత్ సింగ్ బాటలోనే వారి ఆశయాలతోనే మనం ముందుకు సాగాలని మండల కార్యదర్శి మమ్మదీసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు నకరికంటే పుల్లారావు, రాయల శ్రీను, పసిలేటి వెంకటేశ్వర్లు, శనగపాటి లక్ష్మీపతి, మిర్యాల వెంకన్న జంగిలి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ హక్కుల కోసం పోరాడాలి

నవతెలంగాణ-చర్ల

జర్నలిస్టుల ఐక్యత కోసం ప్రతి ఒక్క విలేఖరి కృషి చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదేస్ అన్నారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించి ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ భరణి బాబుకు వినతిపత్రం అందజేశారు. అమరవీరుడు భగత్ సింగ్ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, పాత్రికేయులకు భద్రత హక్కుల పరిరక్షణను కాపాడాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రవీంద్రబాబు, వీరాచారి, మణి కుమార్, రవికిరణ్, భరణి, వినోద్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక : పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికారంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని పాత్రికేయుల వృత్తి, వేతన భద్రత, హక్కులను పరిరక్షించాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ మార్చి 23న దేశవ్యాప్తంగా సేవ్ జర్నలిజం డేను నిర్వహించాలని ఐజేయూ (ఇండియన్ జర్నలిస్టు యూనియన్) పిలుపు మేరకు మండలంలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్‌లో పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపల్లి సంతోష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పినపాక జర్నలిస్టులు బొగ్గం రమేష్, వినయ్, గుమాసు శంకర్, సాంబ శివరావు, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు: సేవ్ జర్నలిజం మార్చి 23ను ఘనంగా నిర్వహించినట్లు నియోజకవర్గ అధ్యక్షులు పూజారి చందు తెలిపారు. గురువారం టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సేవ్ జర్నలిజం డే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిండిగ వెంకట్, వంగూరి నాగేశ్వరరావు, కుర్మా విజయ్, జిన్నెల ఉపేందర్, సత్యంబాబు. రవితేజ, రవికిరణ్, వెంకట చారి, సాయిరాం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూ(ఐజేయూ) నియోజకవర్గం కార్యదర్శి తిప్పని శ్రీనివాసరావు, మండల జర్నలిస్టులు ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే నిర్వహించారు. అనంతరం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయుడుగా పనిచేసి ఎన్నో రచనలు చేసిన అమరవీరుడు సర్దార్ భగత్‌సింగ్, ఆయన సహచరులు అమరులు రాజగురు, సుఖ్‌దేవ్ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరికంబాన్ని ముద్దాడి ఆత్మబలిదానం



చేసిన మార్చి 23నవారి పోరాటస్ఫూర్తితో సేవ్ జర్నలిజం డే పాటించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిక విలేకరులు ఫరూఖ్, ఇల్లందుల సురేష్, బుడగం ప్రవీణ్, అఫ్రోజ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు : దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు జరగటం దారుణమని తక్షణం అరికట్టాలని టియుడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు దుద్దుకూరి సుమంత్, సీనియర్ పాత్రికేయులు గడ్డం వెంకటేశ్వర్లు, వీర మోహన్, గుడివాడ శ్రీనివాస్, నర్సి, దేవి రెడ్డి, ఉమామహేశ్వరరావు, రమణ, రామారావు, లక్ష్మణ్ రావు, నరేష్, పగడాల చందు, మహేష్, సంపత్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీ పిలుపుమేరకు టియుడబ్ల్యూజే ఐజేయు డివిజన్ ఆధ్వర్యంలో గురువారం 'సేవ్ జర్నలిస్ట్'గీ కార్యక్రమం నిర్వహించారు. బుగ్గ వాగు సమీపంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గన్‌మెన్‌లను తొలగించడం ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నాం : పాయం

నవతెలంగాణ-మణుగూరు

ఏజేన్సీ ప్రాంతంలో విద్యార్థిదశ నుంచి రాజకీయంలో రాణిస్తున్న పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గన్‌మెన్‌లను తొలగించడాన్ని ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే గన్‌మెన్‌లను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంతోకాలంగా నీతి నిజాయితీలతో ప్రజల్లో మమేకమై ఉన్న నాకు గన్‌మెన్‌లు ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్నారు. ఇసుకదందా, భూదందా, అక్రమాలు, సెటిల్ మెంట్లు చేసే వారికి అండగా ఉండే వారికి గన్‌మెన్‌లు కావాలి అన్నారు. కానీ నాలాంటి వారికి గన్‌మెన్‌లతో అవసరం లేదన్నారు. తెలంగాణ ద్రోహులు, ఉద్యమంలో కాన్వాయ్‌లో తిరిగిన వారికి గన్‌మెన్‌లు అవసరం అన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన భరోసా ప్రమాణాల బృందం



నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతా భరోసా ప్రమాణాల బృందం సభ్యులు డాక్టర్ సునీల్ శర్మ, డాక్టర్ సంగీతలు గురువారం సందర్శించారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, పాటిస్తున్న నియమ నిబంధనలు, జాతీయ నాణ్యత భరోసా ప్రమాణాలకు అనుగుణంగా ప్రతీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.బృందం సభ్యులు అన్ని రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సభ్యుల బృందంతోపాటుగా డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ మణికంఠ రెడ్డి, డాక్టర్ చైతన్య, సుందర్ సాగర్, ఎబినైజర్, వేదమణి, సునీత, సాజిదా బేగం, పబ్లిక్ హెల్త్ నర్సు సత్యవతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణులు నిరసన...

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్ట్ పరువు నష్టం కేసులో రెండేళ్ల జైల్ శిక్ష విధించడంపై ఏఐసీసీ, పీసీసీ, సీఎల్పీ పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు నేతృత్వంలో అశ్వారావుపేట పూర్వ ప్రధాన వీధిలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన టీపీసీసీ సభ్యులు, ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రాజశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షుడు ఎస్.కే బాబా, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు, శ్రీను, రామకృష్ణ, మహేష్, రామకృష్ణ, చంద్రరావు, సత్యనారాయణ, శీను, సత్తిబాబు, పాల్గొన్నారు.

మణుగూరు రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు తీర్పుకు నిరసనగా మణుగూరు గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ శ్రేణులు మౌన నిరసన దీక్షను గురువారం నిర్వహించాయి. టీపీసీసీ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్ కుమార్ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన మణుగూరు గాంధీ బొమ్మాసెంటర్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మధ్యాహ్నం 3-5 గంటల వరకు శాంతియుత నిరసన దీక్ష చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, జిల్లా మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మండల సీనియర్ నాయకులు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- **ప్రజాపంథా నాయకులు**

నవతెలంగాణ-ములకలపల్లి

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి అన్నారు. గురువారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో తుపాను ప్రభావంతో గత వారం రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో మొక్కజొన్న, మామిడి, జీడిమామిడి, పొగాకు, అరటి రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందని, అలాగే ఆదివారం కురిసిన వడగళ్ల వర్షానికి రాచన్నగూడెం పంచాయతీలోని ఐదు గ్రామాల్లోని గిరిజనుల జీవనాధారమైన జీడిమామిడి పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల తక్షణ ఆర్థికసహయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పాత జిన్నెలగూడెంలో గాలిదుమారం కారణంగా ఇండ్లు కూలిపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోని డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణపతి, ఎంపీటీసి విజయ, ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్ పార్టీ మండల నాయకులు లక్ష్మణరావు, నాగేంద్రబాబు, నాగేశ్వరరావు, శ్రీను, బాలరాజు, వెంకట్రావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

విజయ 'సాకేత'ం

మాటల్లో ఆప్యాయత... చిరునవ్వులో సహృదయత... చూపుల్లో పసికట్టే తత్వం... కళ్ళలో కసి... చేతల్లో కృషి... నడకలో గమ్యం చేరగల పట్టుదల...లక్ష్యంలో సేవా దృక్పథం.. వెరసి విజయానికి సోపానం... ఆమే సాకేత పింగళి. 'స్మార్ట్ ఫార్మా 360' సంస్థాపకురాలు. మందుల షాపులో మందులు దొరుకుతాయని మనకు తెలుసు. కానీ దాని వెనక పెద్ద సైకిల్ చక్రమే నడుస్తుందని తెలియదు. మందులు తయారీ, పంపిణీ చేయటం, అకౌంట్స్, వాటి బిల్లింగ్, మనీ కలెక్షన్, ఇన్వెంటరీ మేనేజ్మెంట్, రోజువారి ఖర్చులు, ఏజెంట్స్‌ను మేనేజ్ చేయటం ఇలా చాలానే ఉంటాయి. ఈ మొత్తం ప్రక్రియని సప్లయ్ చైన్ అంటారు. దీనికి ఉపయోగపడే సాఫ్ట్ వేరే ఇది. అలాంటి సాఫ్ట్‌వేర్‌ను సృషించాలనే ఆలోచన ఆమెకు ఎలా వచ్చింది తెలుసుకుందాం..



పువ్వు పుట్టగానే పరిమళించినట్లు సాకేత 10వ తరగతి చదువుతున్నపుడు దీనికి బీజం పడింది. ఇందిరానోయి... పెప్సీ కంపెనీకి సీఈఓగా ఎంపికైనట్లు పేపర్లో వార్త చూశారు సాకేత తల్లి ఉమా పింగళి. దాన్ని కూతురికి చూపించి 'ఎప్పటికైనా నిన్నీస్థాయిలో చూసుకోవాలి' అన్నారు. అంతే అప్పుడు మొదలయింది ఈ ప్రహసనం. దానికి తోడుగా అమ్మమ్మ హేమలత కూడా 'మనం పెద్ద పెద్ద కలలనే కనాలి. మన కోరికలు, లక్ష్యాలు, గమ్యాలు ఎప్పుడూ ఎత్తులోనే ఉండాలి' అంటూ ప్రోత్సహించటంతో ఇక ఆమె ఆలోచనలకు ఆనకట్ట వేయాల్సిన అవసరం లేకుండా పోయింది. రాకెట్‌లా దూసుకు వెళ్లటమే ధ్యేయంగా తనను తాను తీర్చిదిద్దుకోవటం మొదలుపెట్టారు. లక్ష్యాన్ని చేరాలని కసిని పెంచుకున్నారు. దానికి తోడుగా పట్టుదల, శ్రమను జత చేర్చారు. అవే కదా గెలుపుకి మెట్లు. విజయానికి బాటలు.

తండ్రే రోల్ మోడల్...

12 సంవత్సరాల కఠోర శిక్షణతో కూచిపూడి నాట్యాన్ని అభ్యసించారు. అంత సుదీర్ఘ ప్రయాణం అంటే మాటలు కాదు. అక్కడే సాకేతకు క్రమశిక్షణ అలవడింది. అదే మార్గంగా చేసుకొని జీవిత పయనం ప్రారంభించారు. ఈ ప్రయాణంలో మరో ముఖ్య పాత్ర ఈమె తండ్రి సతీష్‌ది. ప్రస్తుతం ఆయన రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌లో ఓ అధినేతగా, చీఫ్ ఇంజనీర్‌గా హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు. ఎక్కడో కృష్ణాజిల్లాలోని ఓ పల్లెటూర్లో పుట్టి సరిగ్గా పాఠశాలకు కూడా వెళ్ళలేకపోయిన ఆయన చదవాలి, ఏదో సాధించాలనే పట్టుదలతో ఎం.టెక్ చేసి, గవర్నమెంట్ పరీక్షలు రాసి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చారు. ఇదంతా తన కండ్ల ముందే జరగటంతో వారిని తన రోల్ మోడల్‌గా తీసుకుంది సాకేత.

ధ్యాసంతా వ్యాపారం మీదే

స్కూల్లో జరిగే ప్రతి కాంపిటేషన్‌లో పాల్గొని బహుమతులు సాధించేవారు సాకేత. ఇంటర్ తర్వాత 17 ఏండ్ల వయసులో ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్‌లో సీటు సంపాదించుకున్నారు. కానీ ఆమె ధ్యాసంతా వ్యాపారం మీదే. అలాగే బి.టెక్ పూర్తి చేశారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐఎంటిలో ఎంబీఏ కూడా సాధించారు. తర్వాత అరుణాచల్ ప్రదేశ్‌లోని ఓ కంపెనీలో చేరారు. హిమాలయాల నుంచి మంచు కరిగి నదిలా ప్రవహించే నీటి నుంచి ఎలక్ట్రిసిటీ జనరేట్ చేసే కంపెని అది. దీన్ని "హైడ్రో పవర్" అంటారు. ఆ ప్రాజెక్టు ఆపరేషన్ అమలు చేయడంలో ఈమె కీలక పాత్ర పోషించారు. అలా నాలుగు సంవత్సరాల అక్కడ అనుభవాన్ని సంపాదించారు. అయితే వ్యాపారం చేయాలనేది ఆమె కల. దాన్ని నిజం చేసుకోవడానికి తన ప్రయత్నాన్ని ప్రారంభించారు. తాను ఎంబీఏ చేసిన కాలేజీలోనే కాఫీ షాప్ తెరవాలని నిశ్చయించుకున్నారు.

"పనిలో మేము చూపించే నిజాయితీ, శ్రద్ధ, టీమ్ చూపే అంకితభావంతో మా దగ్గరకు వచ్చే క్లయింట్ల సంఖ్య పెరుగుతుంది. మా టీంలో మొత్తం 21 మంది ఉంటారు. అందరూ ఏదో ఉద్యోగానికి వచ్చామా వెళ్ళామా అన్నట్లు కాకుండా ఏ వేళలో అయినా ఇది మా సంస్థ అనే భావనతో పని చేయటంవలనే మా కస్టమర్స్ సంఖ్య ఇంత పెరిగింది. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా పని ఉంటే వచ్చేస్తారు. అంతే కాదు చేసే పనిలో అత్యంత శ్రద్ధను చూపుతున్నారు" అని వివరించారు సాకేత.

టీం వర్క్‌తోనే సాధ్యం...

అనుకున్నదే ఆలస్యం అన్నీ చేసేసే అలవాటు ఉండటం వల్ల రంగ ప్రవేశం జరిగిపోయింది.

ఉద్యోగం చేసిన అనుభవంతో...

ప్రారంభించి క్యాంటీన్ విజయవంతం కావడంతో అదే ఉత్సాహంతో నల్లజర్ల లా యూనివర్సిటీలో కూడా మరొకటి ప్రారంభించారు. ఇక్కడ తనకు అవసరమైన టీంని ఏర్పాటు చేసుకోవడంతో ఆమెకు కాస్త సమయం చిక్కేది. ఆ సమయంలో తన ఆలోచనలన్నీ బిజినెస్ చుట్టూనే తిరుగుతుండేవి. అరుణాచల్ ప్రదేశ్‌లో పనిచేసినప్పుడు డిస్ట్రిబ్యూటర్స్‌తో అన్ని విషయాల్లో పాలుపంచుకోవటం, ఒక వస్తువుని తయారు చేయడం దగ్గర నుంచి కస్టమర్ దగ్గరికి చేర్చడం వరకు ఎన్ని చేతులు మారాలి అన్నది ప్రత్యక్షంగా చూడటంతో దాని గురించి బాగా ఆకళింపు చేసుకున్నారు. ఆ అనుభవంతోనే ఫార్మా కంపెనీ ప్రారంభించాలను కున్నారు. వెంటనే కొందరు క్లైంట్స్‌ని, మెడికల్ స్టోర్స్‌ని, డిస్ట్రిబ్యూటర్స్‌ని కలిసి వారి పనిని దగ్గరగా పరిశీలించారు. ఆ ఫీల్డ్ ఆమెకు బాగా నచ్చి ఫార్మా కంపెనీ ప్రారంభించాలనుకున్నారు. ఇది కేవలం వ్యాపారం మాత్రమే కాదు సేవా దృక్పథం కూడా! హెల్త్ కేర్ అవకాశం అందరికీ రాదు. కొందరికి మాత్రమే దక్కే అవకాశం. అందుకే ఈ అవకాశాన్ని వదులుకోకూడదనుకున్నారు.

ఏ చిన్న సమస్య వచ్చినా...

ఒక పిజ్జా కావాలంటే ఎక్కడ దొరుకుతుందో మనందరికీ తెలుసు. కానీ అదే ఒక మాత్ర ఎక్కడ దొరుకుతుంది అన్నది మాత్రం తెలియదు. కోవిడ్ అప్పుడు ఈ సమస్యను అనుభవించాం. అందుకే ఈ కంపెనీ ద్వారా తన సేవల్ని పూర్తి సమాచారాన్ని అందరికీ అందించాలని అనుకున్నారు. ఇది ఎస్ఎంబీ (స్మాల్ అండ్ మీడియం బిజినెస్) ద్వారా నడుస్తుంది. ఇక నమ్మకం అనే విషయానికి వస్తే ఇది చాలా కష్టమైన వాస్తవం. వీరి సాఫ్ట్‌వేర్ వాళ్ల తీసుకోవటం అంటే వాళ్ల బిజినెస్‌ను అంతా వీరి భుజాల మీద పెట్టుకున్నట్లే. ఏ చిన్న సమస్య వచ్చినా గంటలు గంటలు వాళ్ళ పని ఆగిపోతుంది. అలా ఓ గంట సాఫ్ట్‌వేర్ పనిచేయకపోయినా కంపెనీ నడవదు. బిజినెస్ జరగదు. ఎందుకంటే ఓ మెడికల్ షాప్‌లో బిల్లింగ్ ఓ పది నిమిషాలు ఆగిపోయినా చాలా ఇబ్బందుల్ని ఎదుర్కోవల్సి వస్తుంది. అలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తుంది వీరి సాఫ్ట్‌వేర్.

అంచనాలు సరిగ్గా ఉండాలి

టీంని ఎంపిక చేసుకోవడంలో కూడా చాలా పరిశీలన ఉండాలి అంటారు. అంటే వాళ్ళు మాట్లాడే మాటను బట్టి నిజాయితీపరులా కాదా అన్న విషయాన్ని, అసలు వారి ఇంటెన్షన్ ఏమిటి ఇంతకుముందు ఉన్న అనుభవం నిజమైనదేనా అని సరిగ్గా అంచనా వేయగలగాలి. అది గనక సరిగ్గా కనిపెట్టలేకపోతే కంపెనీ రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళిపోతుంది. ఫౌండర్‌గా ఆ సామర్థ్యం ఆమెకు తప్పక ఉండాలి. అప్పుడే విజయం వైపు నడవగలుగుతారు. ప్రతి ఫార్మసీలో మా సాఫ్ట్ వేర్ ఉండాలనేది మా ప్రయత్నం అనేది ఆమె తన ట్యాగ్‌గా ఎంచుకున్నారు.

ప్రాజెక్ట్ డెవలప్ చేయడానికి రెండున్నర సంవత్సరాల సమయాన్ని తీసుకున్నారు. గత ఆరు నెలల నుంచే కస్టమర్స్‌తో సేల్స్‌లోకి వెళ్ళటం ప్రారంభించారు. అంటే అతి కొద్ది సమయంలోనే మంచి గుర్తింపును తెచ్చుకున్నారు.



"మగవాళ్లకు ఆడ వాళ్ల ఏం తీసిపోరు. అన్ని రంగాల్లోనూ విజృంభిస్తున్నారు. ఇది మదిలో గట్టిగా ముద్రించుకుపోవడంతో ఈ విషయంలో వెనకంజ వేసే ఆలోచన కూడా రాలేదు. అసలు స్త్రీలు చేయలేనిది ఏదీ లేదు. సామర్థ్యంలోనూ, తెలివిలోనూ ఎందులోనూ మనం తక్కువ కాదు. నిజంగా చెప్పాలంటే చాలా ఎక్కువే. కేవలం సమాజంలో అమ్మాయిల్లో సృష్టించిన భయం వల్లనే చాలా మంది ముందుకు రావడానికి భయపడుతున్నారు. అంతే! నాకైతే నేనెప్పుడూ అమ్మాయిని కదా చెయ్యొచ్చా అన్న ఆలోచనే అసలు రాదు. అలా చేసుకుంటూ వెళ్ళిపోవటమే" అంటారు సాకేత. అది ఆమె ఆత్మవిశ్వాసానికి గీటురాయి.

సమాజం సృష్టించిన భయమే

నమ్మకం చాలా అవసరం

గుర్తింపు అంత సులభంగా రాదంటారు సాకేత. కస్టమర్‌ని నమ్మించటం చాలా కష్టం. మనం ఏం చేస్తామన్నది ముందు వాళ్లకి అర్థం కావాలి. తర్వాత చిన్న కంపెని, కొత్త కంపెనీని తాము చేరాలనుకొనే ఆ ఆలోచన రప్పించటం కూడా కష్టమే.



ఆర్థిక ఇబ్బందులు వచ్చినపుడు మరింత కష్టం. అలాంటి సమయంలోనే ఆమె మరొక ఇద్దరిని తన భాగస్వాములుగా ఎంపిక చేసుకున్నారు. అందులో ఒకరు సూర్య. ఈయనకు ఫార్మా ఇండస్ట్రీలో పాతిక సంవత్సరాలు అనుభవం ఉంది. వీరు కూడా ఎంబీఏ చేశారు. మరొకరు భరత్. వీరు కూడా ఇంజినీరే. వీరిని తన జీవిత భాగస్వామిగా కూడా ఎంచుకున్నారు. అలా ఆమె కంపెనీ త్రిమూర్తులైన ఈ ముగ్గురి చేతుల్లో భద్రంగా ఎదుగుతోంది. 2018లో భరత్‌తో సాకేతకు వివాహమైంది.

వి హబ్ అవసరాలతో...

భవిష్యత్తుపై ఆమెకు ఇంకా ఎన్నో కోరికలు ఉన్నాయి. సాధించాలనుకుంటున్న లిస్టూ పెద్దదే. ఆఫ్రికా, యూరప్, దుబాయ్, మలేషియా, సింగపూర్‌కి కూడా వారు చేరాలనుకుంటున్నారు. ఇప్పటికే దుబాయ్‌కి వెళ్ళబోతున్నారు. "కొత్తగా వ్యాపారంలోకి రావాలనుకున్నా, ఏదైనా చేయాలంటే మొండి ధైర్యం ఉండాలి. లేకుంటే దిగకూడదు. ముఖ్యంగా భయం ఉన్న వాళ్ల అసలే వ్యాపారంలోకి ప్రవేశించకూడదరు. తెలివితేటలు, స్కిల్స్ విషయంలో ఎప్పుడూ అప్ టు డేట్‌గా ఉండాలి" అంటారు ఆమె. వి హబ్ తనకు చేసి సహకారం గురించి మాట్లాడుతూ... ఏడాదికి ఒకసారి ఇంకుబేషన్ కోవర్ట్‌కి అప్లై చేసుకోమని వచ్చినప్పుడు వారు అప్లై చేసి సెలక్ట్ అయి ఫస్ట్ కోవర్టులో చేరారు. రెండో ఏడాది కూడా అలాగే ప్రవేశించారు. అందులో ఉండటం వల్ల పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలు సులభంగా జరుగుతాయి. ఏ సమస్య వచ్చినా వాళ్లు వీరికి ఆసరాగా నిలబడతారు.

- యలమర్తి అనూరాధ, 9247260206

రాహుల్‌కు జైలు

(మొదటిపేజీ తరువాయి)

(23వ తేదీకి) వాయిదా వేశారు. తుది తీర్పు సమయంలో కోర్టులో ఉండాల్సిందిగా ఆ సమయంలో కోర్టు రాహుల్‌ను ఆదేశించింది. ఈ కేసులో ఇదివరకే ఆయన మూడు సార్లు కోర్టుకు హాజరయ్యారు. వాంగ్మూలం నమోదు కోసం చివరగా ఆయన 2021 అక్టోబర్‌లో విచారణకు హజరయ్యారు. తాను నిర్దోషినని ఆ సమయంలో రాహుల్ చెప్పారు.

ఫిబ్రవరిలో తిరిగి ప్రారంభమైన వాదనలు

రాహుల్ గాంధీ హాజరు కావాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదుదారుడు చేసిన అభ్యర్థనపై గతేడాది మార్చిలో ప్రొసీడింగ్స్‌పై విధించిన మధ్యంతర స్టేను గుజరాత్ హైకోర్టు తొలగించిన అనంతరం పరువు నష్టం కేసులో తుది వాదనలు ఈ ఏడాది ఫిబ్రవరిలో తిరిగి ప్రారంభమయ్యాయి. దీంతో ఈ కేసు తుది తీర్పు కోసం న్యాయస్థానం గురువారం సిద్ధమైంది. రాహుల్ గాంధీ కూడా ఉదయమే కోర్టుకు చేరుకున్నారు. అనంతరం రాహుల్‌ను దోషిగా తేలుస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

నా సోదరుడు భయపడడు : ప్రియాంక

రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశాడనీ నిరూపించడానికి రాహుల్ ప్రసంగానికి సంబంధించిన సీడీలు, పెన్‌డ్రైవ్ ఉన్నాయని పూర్ణేశ్ మోడీ అన్నారు. రాహుల్ ప్రసంగాలు చాలా వరకు ప్రధానిని లక్ష్యంగా చేసుకొని ఉన్నందున నరేంద్ర మోడీ ఫిర్యాదుదారు అయి ఉండాల్సిందనీ, పూర్ణేశ్ మోడీ కాదని రాహుల్ తరఫు న్యాయవాది అన్నారు. కోర్టు తీర్పు అనంతరం రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ స్పందించారు. " నా సోదరుడు ఎప్పుడూ భయపడలేదు. భయపడడు కూడా.." అని ఆమె ట్వీట్ చేశారు.

48 గంటల్లో నివేదిక సమర్పించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై తాజా పరిస్థితితో కూడిన నివేదికను 48 గంటల్లో సమర్పించాలని సీఎస్ శాంతికుమారితో పాటు డీజీపీ, టీఎస్ పీఎస్సీ ఛైర్మెన్‌ను రాజ్‌భవన్ కోరింది. గవర్నర్ ఆదేశాల మేరకు రాజ్‌భవన్ కార్యాలయం గురువారం వారికి లేఖలు పంపించింది. నివేదికలో సిట్ విచారణ తాజా పరిస్థితి, అనుమతి తీసుకుని లేదా అనుమతి లేకుండా పరీక్షలు రాసిన టీఎస్‌పీఎస్సీ రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు, పరీక్షల్లో వారికొచ్చిన మార్కులు, సిద్ధపడేందుకు తీసుకున్న సెలవులు తదితర వివరాలను కూడా సమర్పించాలని రాజ్‌భవన్ ఆ లేఖలో పేర్కొంది.

బీఆర్ఎస్‌వి స్కీములు.. బీజేపీవి స్కామ్‌లు

- దేశం చూపు కేసీఆర్ వైపు...
- 26న కాందార్ లోహ సభ సూపర్ సక్సెస్ కావడం ఖాయం
- పీయూసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ స్కీములను అమలు చేస్తుంటే, తమ దోస్తుల కోసం బీజేపీ స్కాములను చేస్తున్నదని పీయూసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం కాందార్ లోహలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శమంటూ దేశ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ మాదిరిగా ప్రతి రాష్ట్రంలో భారీ నీటి పారుదల ప్రాజెక్టులు, అన్ని వర్గాల ప్రజల కోసం పథకాలు, కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరముందని తెలిపారు. 26న కాందార్ లోహలో జరిగే బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలుంటాయనీ, మహారాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఆవిర్భవించిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే షకీల్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే శంకరన్న ధోండ్గే, బీఆర్ఎస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హిమాన్షు తివారి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.10 వేలు..

(మొదటిపేజీ తరువాయి)

కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రావినూతలలోని హెలీప్యాడ్ వద్ద కేసీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

మధిర నియోజకవర్గంలో మొక్కజొన్నతోపాటు ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతోపాటు సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు తనకు తెలిపారని అన్నారు. పొలం యజమానికి కాకుండా పంట సాగు చేసిన రైతుకే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇందుకు అవసరమైన ప్రత్యేక ఆదేశాలను కలెక్టర్ విపి గౌతమ్‌కు ఇస్తున్నట్టు తెలిపారు. తాము వ్యవసాయ రంగాన్ని అద్భుతమైన పరిశ్రమగా రూపొందిస్తామని స్పష్టం చేశారు. గతంలో పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపించామని, కానీ బీజేపీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. అందువల్ల ప్రస్తుతం పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి నివేదిక ఇవ్వదలుచుకోలేదని తెలిపారు. రాష్ట్ర రైతులను తమ ప్రభుత్వమే ఆదుకుంటుందన్నారు. పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపిస్తే ఎవరు వస్తారో.. ఎప్పుడొస్తారో.. ఏమంటారో తెలియదన్నారు. అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాల్సిన అవసరం లేదని చెప్పారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న 10,9,446 ఎకరాలు, 72,709 ఎకరాలలో వరి, 8,865 ఎకరాలలో మామిడి, 17,238 ఎకరాలలో ఇతర పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున అన్నదాతలు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేశారని, వారిని తమ ప్రభుత్వం ఆదుకొని తీరుతుందని స్పష్టం చేశారు. వెంటనే ఇందుకు అవసరమైన రూ.228 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కోట్లాది రూపాయలతో పెట్టుబడి పెట్టి ప్రాజెక్టుల నిర్మించామన్నారు. వ్యవసాయ రంగం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుందన్నారు. రైతులను అప్పుల భారం నుంచి బయటపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ ద్వారా 3 లక్షల 50 వేల తలసరి ఆదాయం వచ్చిందన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వీర్యం కానివ్వమని, ఈ రంగానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగతా రాష్ట్రాల్లో కలిసి 50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయలేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్టు చెప్పారు. ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని, ఆ సంస్థలకే ఉపయోగం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పద్ధతి చూస్తుంటే 'చెవిటోడి ముందు శంకువు ఊదినట్టుగా' ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా, దౌర్భాగ్యంగా పరిపాలన చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గతంలో మొక్కజొన్నకు రూ.3,300, వరికి రూ.5,400, మామిడికి రూ.7,200 ప్రకటించిందని, ఇవి ఎవరి ముక్కులో పెడతారని ఎద్దేవా చేశారు. కొంతమంది నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని పంటలకు నష్టపరిహారం ప్రపంచంలో ఏ ప్రభుత్వం చెల్లించలేదని, నష్టపోయిన పంటలకు సహాయ పునరావాస సౌకర్యం కింద మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు.

ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని, వారి పరిస్థితి గురించి వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులు తనకు వివరించారని అన్నారు. వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వనని, నేరుగా వారికే సహాయం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరూ నిరుత్సాహానికి గురికావద్దని, ఇది రైతు ప్రభుత్వమని రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

వరంగల్, పెద్దవంగరలో సీఎం పర్యటన

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం అడవిరంగాపురంలో సీఎం పర్యటించారు. ఈ గ్రామంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. బాధిత రైతులతో ఆయన రెండు ప్రాంతాల్లో ముచ్చటించారు. అనంతరం హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన పంట నష్టాల తాలూకు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. నష్టపోయిన పంటల వివరాలతోపాటు, దెబ్బతిన్న ఉత్పత్తులను అధికారులు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. పంట నష్టానికి ఇంతకు ముందు ఎకరాకు రూ.3 వేలే ఇచ్చేదని, ఈ నష్టం చూశాక రూ.10 వేలు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ప్రకటన హైదరాబాద్ నుండే చేయొచ్చు కానీ స్వయంగా పంట నష్టాన్ని చూసి రైతులను ఓదార్చాలనుకున్నానన్నారు. రైతులతో మాట్లాడాలనుకుని ఇక్కడికి వచ్చానన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం రెడ్డికుంటతండా, పోచారం, వడ్డేకొత్తపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలను సీఎం స్వయంగా చూసి రైతులను ఓదార్చారు.

లక్ష్మీపూర్‌లో రైతులతో మాటామంతి

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌కు హెలికాప్టర్ ద్వారా సాయంత్రం 4గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడే స్థానిక రైతులతో మాట్లాడారు. వడగళ్లకు నేలరాలిన మామిడి తోటను పరిశీలించారు. నష్టపోయిన రైతులను పలకరించారు. రైతులతో పాటు.. కౌలు రైతులనూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. దేశంలో ఇన్స్యూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప... రైతులకు అండగా నిలిచే బీమా సంస్థలు లేవన్నారు. అందుకుతగ్గట్టు కేంద్ర ప్రభుత్వ పాలసీలూ లేవన్నారు. దేశంలో కొత్తగా వ్యవసాయ పాలసీ రావాలన్న సీఎం.. ఇప్పుడు దేశంలో ఒక డ్రామా నడుస్తోందన్నారు. కేంద్రానికి చెప్పినా దున్నపోతుకు చెప్పినా ఒకటే రకంగా ఉందన్నారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉందని, వాళ్ళకు రాజకీయాలు తప్ప ప్రజలు, రైతులు అవసరం లేదన్నారు. నష్టపోయిన పంటల్లో మొక్కజొన్న ఎక్కువగా ఉందని కేసీఆర్ తెలిపారు. వీటితో పాటు వరి, మామిడి, ఇతర పంటలు కూడా భారీగా దెబ్బతిన్నాయని.. బీభత్సమైన వర్షాలతో పంటలు అనేక చోట్ల తుడిచిపెట్టుకుపోయాయన్నారు.

సీఎం పర్యటనలో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఓఎస్డీ స్మితా సబర్వాల్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ ఇంక్‌పై హిండెన్‌బర్గ్ బాంబు

న్యూఢిల్లీ : గౌతం అదానీ మోసాలపై రిపోర్ట్ తయారు చేసి ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని కుదిపేసి భారత్‌లో పెను సంచలనం సృష్టించిన అమెరికన్ షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ తాజాగా ట్విట్టర్ మాజీ సీఈఓ జాక్ డోర్సీపై పడింది. డోర్సీ ఆధ్వర్యంలోని మొబైల్ బ్యాంకింగ్ సేవల సంస్థ బ్లాక్ ఇంక్ భారీ అక్రమాలకు పాల్పడిందని వెల్లడించింది. దీనికి సంబంధించి గురువారం ఓ రిపోర్టును విడుదల చేసింది. బ్లాక్ ఇంక్‌కు చెందిన 'అండర్ బ్యాంక్'పై తాము రెండేండ్ల పాటు చేపట్టిన పరిశోధనలో అనేక అక్రమాలు గుట్టురట్టు అయ్యాయని తెలిపింది. ముఖ్యంగా తమ ఖాతాదారులను ఎక్కువగా చూపించి వారి ఖర్చులను తక్కువ చేసిందని ఆరోపించింది. తప్పుడు గణంకాలు, లేని వినియోగదారుల సంఖ్యతో పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించిందని తెలిపింది. ఇది బ్లాక్ వ్యాపారం వెనకున్న మాయాజాలం అని వ్యాఖ్యానించింది. ఈ రిపోర్టుతో అమెరికన్ మార్కెట్ల ప్రారంభంలోనే బ్లాక్ ఇంక్ షేర్లు 20 శాతం పైగా పడిపోయాయి. జాక్ డోర్సీ 2009లో బ్లాక్ ఇంక్‌ని స్థాపించారు. ఈ కంపెనీ టెక్నాలజీకి సంబంధించినది. బ్లాక్ ఇంక్‌ని గతంలో స్క్వేర్ అని పిలిచేవారు. కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ దాదాపు 44 బిలియన్ డాలర్లు. 'బ్యాంకు లేని' 'అండర్‌బ్యాంకింగ్' వ్యక్తులకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఈ మొబైల్ బ్యాంకింగ్‌ను ఏర్పాటు చేశారు.అదానీ గ్రూపు అక్రమాలపై సరిగ్గా రెండు నెలల క్రితం హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌ను వెలువరించింది. ఈ సంస్థ ప్రచురించిన నివేదిక గౌతమ్ అదానీ సామ్రాజ్యాన్ని కుదిపేసింది. ప్రపంచంలోని టాప్-10 సంపన్నుల జాబితాలో చేరిన అదానీ సంపద 60 శాతం మేర పడిపోయింది. నాథన్ ఆండర్సన్ నేతృత్వంలోని షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ 2017 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 17 కంపెనీలలో జరిగిన తప్పులు, అవకతవకలపై తన నివేదికను విడుదల చేసింది. బ్లాక్ సంస్థ "అండర్ బ్యాంక్" ఖాతాదారుల్లో ఎక్కువమంది నేరస్థులు లేదా అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న వ్యక్తులున్నారని ఆరోపించింది. మోసం, ఇతర స్కామ్‌ల నిమిత్తం ఖాతాలను భారీగా సృష్టించడం, ఆపై అక్రమ నిధులను త్వర త్వరగా మళ్లించడం చేసిందని తెలిపింది. తాము సమీక్షించిన ఖాతాల్లో 40 శాతం నుంచి 75 శాతం నకిలీవి, మోసానికి పాల్పడినవీ లేదా ఒకే వ్యక్తితో ముడిపడి ఉన్న అదనపు ఖాతాలని హిండెన్‌బర్గ్ వెల్లడించింది. దాదాపు ఆరు దేశాల్లో కంపెనీ కార్యాలయాలను పరిశీలించిన తర్వాతే ఈ పరిశోధన నివేదికను వెల్లడిస్తున్నామని తెలిపింది.

ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-బోనకల్

అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తమ్మినేని వీరభద్రం పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అకాల వర్షాలు, వడగండ్లు, పిడుగుల వల్ల పెద్దఎత్తున పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో రూ.1250 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా ప్రకటించిందన్నారు. కానీ వాస్తవం ఇందుకు రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. 25 జిల్లాల్లో దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంటలు నష్టం వాటిల్లిందని తెలిపారు. పసుపు, మిరప, జొన్న, నువ్వులు, పొద్దు తిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. పండ్ల తోటలలో పుచ్చ, కర్బూజా, మామిడి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పిడుగుల వల్ల గొర్రెలు, మేకలు, ఎద్దులు, కోళ్లు మృత్యువాతపడ్డాయన్నారు. రాష్ట్రంలో మొక్కజొన్న విస్తీర్ణంలో 30 శాతం నష్టం జరిగినప్పటికీ 43,424 మందికి చెందిన 57,855 ఎకరాలు మాత్రమే నష్టం జరిగినట్లు అధికారులు ప్రకటించడం బాధాకరమన్నారు. వాస్తవ గణాంకాలు సేకరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇదే సంవత్సరం వానాకాలంలో 12 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. అందులో ఏడు లక్షల ఎకరాల్లో పత్తి పంట ఉందన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కింద కేటాయించిన రూ.629 కోట్లు కూడా విడుదల చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద 2023 మార్చి 14న రూ.1816 కోట్లు విడుదల చేసిందన్నారు. కానీ అందులో తెలంగాణకు రూపాయి కూడా సహాయం ఇవ్వలేదని తెలిపారు. 2022-23లో వానాకాలం, యాసంగి కలిపి నాలుగు వేల కోట్లు రైతులకు నష్టం వాటిల్లిందని ఆ వినతి పత్రంలో కోరారు. ప్రధానంగా కౌలు రైతుల తీవ్రంగా నష్టపోయారని, నేరుగా కౌలు రైతులకే పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రకృతి వైపరిత్యంగా పరిగణించి తక్షణ సహాయం కింద రాష్ట్రానికి రెండు వేల కోట్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. నష్టపోయిన ఇండ్లు, పశువులకు కూడా పరిహారం చెల్లించాలన్నారు.

పోడు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ వినతి

రైతులకు లక్ష రూపాయల రుణాన్ని వెంటనే మాఫీ చేయాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సీఎం కేసీఆర్‌కి వినతిపత్రం అందజేశారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి మొక్కజొన్నకు రూ.50,000, ఇతర పంటలకు రూ.30,000 చొప్పున పరిహారం అందజేయాలని పేర్కొన్నారు. కౌలు రైతుల కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేసే విధానంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను, ఈసీ ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యులేషన్ చేయాలని విన్నవించారు.

విప్లవ వీరులకు వందనం

(మొదటిపేజీ తరువాయి)

రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్మరించుకున్నారు. సుభాషిణీ అలీ, తపన్‌సేన్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన యువ కిశోరాలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. డీవైఎఫ్ఐ ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హరి కిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో మెడికల్ క్యాంప్‌ను డీవైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఎఎ రహీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

సమాజానికి కమ్యూనిస్టులు అవసరం..

- కష్టజీవులకు అండగా ఉండేది వారే...
- తమ్మినేని సూచనతో కౌలు రైతులకు పంట నష్టపరిహారమివ్వాలంటూ సీఎం ఆదేశం: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- దేశానికి బీజేపీ ప్రమాదమంటూ హెచ్చరిక
- మోడీకి ఒక్క క్షణం పాలించే అర్హత లేదు : తమ్మినేని
- ఖమ్మంలో జనచైతన్య యాత్ర జోష్...

ఖమ్మం నుంచి అచ్చిన ప్రశాంత్



దేశానికి బీజేపీ రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందనీ, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన తరుణం ఆసన్నమైందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కార్పొరేట్ల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై దాడిని తీవ్రతరం చేస్తున్న తరుణంలో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని ఆయన నొక్కి చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండాయేనని వ్యాఖ్యానించారు. పంటలు దెబ్బతిన్న క్రమంలో నష్టాన్ని అంచనా వేయడానికి ఖమ్మం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు... సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సాగుదారుల్లో ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారనీ, వారికి పంట నష్ట పరిహారం అందేలా చూడాలంటూ సూచించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో కౌలు రైతులకు పంట నష్టపరిహారం వెంటనే అందేలా చూడాలంటూ సీఎం ఆదేశించారని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర ఏడో రోజైన గురువారం ఖమ్మం నగరానికి చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. నిరంతరం ప్రజల్ని చైతన్యపరుస్తూ కష్టజీవుల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్మికుల, కర్షకుల కష్టాలు దగ్గరగా చూస్తూ వారికి న్యాయం చేయాలని కొట్లాడే ఎర్రజెండాల తీరు ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. న్యాయం వైపే వారు ఉంటారనేది సహజ సూత్రమన్నారు. ఖమ్మం జిల్లాకు పూర్వ వైభవం రావాలనీ, వామపక్ష పార్టీల నేతలు చట్టసభలకు మళ్లీ రావాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో వామపక్షాలకు సీఎం కేసీఆర్ ఎన్ని సీట్లు ఇచ్చినా తాము దగ్గరుండి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ జిల్లాను వామపక్షాలు-బీఆర్ఎస్ కంచుకోటగా మార్చాలన్నారు. తానూ కష్టజీవులకు అండగా ఉండే కుటుంబం నుంచే వచ్చాననీ, పేదలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో ఉన్న ఉద్యోగాలను కోల్పోతున్న దుస్థితి నేడు దేశంలో నెలకొందన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, సహజ వనరులను మోడీ సర్కారు గంపగుత్తగా అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నదని విమర్శించారు. ఎస్‌బీఐ, ఎల్ఐసీ సంస్థలకు వేల కోట్ల రూపాయల కుచ్చుటోపీ పెట్టిన ఆదానీ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. దేశంలోని ప్రతిపక్షపార్టీల నేతలను వేధించేందుకు ఈడీ, సీబీఐ సంస్థలను బీజేపీ వాడుకుంటున్న తీరును వివరించారు. ఆ పార్టీని వెనక్కి కొట్టేందుకు ఐక్యంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ..మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల చొప్పున తొమ్మిదేండ్లలో 18 కోట్ల ఉద్యోగాలను కేంద్రం భర్తీ చేయాల్సి ఉందని అన్నారు. అవన్నీ భర్తీ అయితే దేశంలో నిరుద్యోగ సమస్యే ఉండబోదన్నారు. కానీ మోడీ పాలనలో నిరుద్యోగ రేటు గరిష్ట స్థాయికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని గెలిపిస్తే విదేశాల నుంచి రూ.80 లక్షల కోట్ల నల్లధనాన్ని తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2022 నాటికి అందరికీ ఇండ్లు కట్టిస్తామనీ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ నమ్మబలికిన బీజేపీ... జనాన్ని నిండా ముంచిందని విమర్శించారు. అంబానీ, అదానీలకు మార్కెట్లు, వ్యవసాయాన్ని కట్టబెట్టేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఢిల్లీలో రైతులు సుదీర్ఘంగా పోరాటం చేసి ప్రధాని చేత క్షమాపణ చెప్పించారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెడతానన్న మోడీ ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని నట్టేన ముంచుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు మతం, కులం, ఆహారపు అలవాట్ల పేరుతో మైనారిటీలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగంపై దాడిని తీవ్రతరం చేసిందనీ, లౌకిక ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు మనుధర్మాన్నే అసలు సిసలు రాజ్యాంగంగా అమలు చేయాలంటూ చెప్పగా నేడు బీజేపీ ప్రభుత్వం సరిగ్గా దాన్నే అనుసరిస్తోందని తెలిపారు. బీసీ కుల గణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచాలంటూ అన్ని పార్టీలు డిమాండ్ చేస్తుంటే బీసీ ప్రధానిగా చెప్పుకునే మోడీ కనీసం ఆ అంశంపై స్పందించడం లేదని విమర్శించారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతల మీద ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని వాపోయారు. వాటిని అడ్డం పెట్టుకుని బీజేపీలో చేరుతారా? జైలుకెళ్తారా? అని బెదిరిస్తున్న తీరును వివరించారు. అసలు ప్రొడక్షనే లేని అదానీ కంపెనీల ద్వారా అతనికి రూ.17 లక్షల కోట్ల ఆదాయం ఎలా పెరిగిందంటూ తమ్మినేని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆయనపై విచారణ ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. మునుగోడులో బీజేపీ ఓటమి కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందనీ, భవిష్యత్తులోనూ ఆ పార్టీని అడ్డుకుంటామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ..మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని దేశం నుంచి పారదోలటమే తమ లక్ష్యమన్నారు. వాల్‌మార్టు, డీమార్టు రాకతో ఖమ్మం నగరంలో చిరువ్యాపారులు, దుకాణదారులు జీవనోపాధిని కోల్పోతున్న క్రమాన్ని వివరించారు. మార్కెట్ వ్యవస్థ అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్తే సామాన్యులు బతకడమే కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సభలో జనచైతన్య యాత్ర బృంద నాయకుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర నాయకులు బుగ్రి ప్రసాద్, కోట రమేశ్, యర్రా శ్రీకాంత్, సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద రాజకీయాలు
ప్రమాదకరం

- ప్రభుత్వానికి...మతానికి సంబంధమేంటి?
- కులం, మతం పేరుతో ప్రజల్ని చీల్చడం అభివృద్ధా..?
- వ్యవసాయంపై అంబానీ, అదానీ కన్ను
- అందులోభాగమే మూడు నల్లచట్టాలు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

చింతకాని నుంచి అచ్చిన ప్రశాంత్

కార్పొరేట్, కమ్యూనలిజాల(మతతత్వం)తో ముందుకెళ్తున్న బీజేపీ తీరు వల్ల దేశానికే పెను ప్రమాదం పొంచి ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హెచ్చరించారు. పరిపాలనలో మతం ప్రమేయం ఏంటి? అసలు ప్రభుత్వానికి, మతానికి సంబంధం ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. కులం, మతం పేరుతో ప్రజల్ని చీల్చడం అభివృద్ధి ఎలా అవుతుంది? అని నిలదీశారు. మతపాలనతో ముందుకెళ్లిన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ జరుగుతున్న పరిణామాలతోనైనా బుద్ధి తెచ్చుకుని సక్రమ మార్గంలో నడవాలని బీజేపీకి సూచించారు. సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. విద్యా,వైద్య, పారిశ్రామిక రంగాలన్నింటినీ కార్పొరేట్లకు కట్టబెడుతున్న వైనం, దానివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరును వివరిస్తూ చేప కథను చెప్పారు. భవిష్యత్తును శాసించే వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ కన్ను పడిందన్నారు. వారికి సేవ చేయడంలో భాగంగానే మోడీ సర్కారు మూడు వ్యవసాయక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుతో వ్యవసాయానికి అందుతున్న ఉచిత కరెంటు, పేదలకు అందుతున్న సబ్సిడీలన్నీ రద్దయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా కార్మికకోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చుతున్న తీరును వివరించారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్ని విభజించి రాజకీయ లబ్ధి పొందే పనిలో బీజేపీ ఉందని విమర్శించారు. చట్టసభల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నా, లేకపోయినా రైతులు, కార్మికులు, ప్రజల పక్షాన నికరంగా పోరాడేది ఎర్రజెండాలేనని నొక్కి చెప్పారు. కేరళ ప్రభుత్వం ఏడేండ్ల కాలంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తే గుజరాత్‌లో కేవలం ఆరువేల పోస్టులనే వేశారని వివరించారు. సామాజిక న్యాయంలో భాగంగా కేరళలో దళితుల్ని పూజారులుగా నియమిస్తుంటే మరోవైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై అణచివేత తీవ్రమవుతున్నదన్నారు.



కేరళలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం పేదలకు రూ.7.40 లక్షలిచ్చి సొంతింటిని కట్టిస్తున్నదని చెప్పారు. ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకెళ్తున్న కేరళ మోడల్ ఇప్పుడు దేశానికి అవసరమని నొక్కిచెప్పారు. ప్రజలంతా ఈ అంశాలన్ని గ్రహించి మతం, కులం పేరుతో వచ్చి ఓట్లడిగే వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాచైతన్య యాత్ర నాయకుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్రిప్రసాద్, పొన్నం వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, నాయకులు బుగ్గవీటి సరళ, బత్తుల హైమావతి, సాధినేని రామారావు, మాదినేని రమేశ్, మాచర్ల భారతి, బండి పద్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

దేశంలోనే తొలి సినిమా



సమంత


గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం 'శాకుంతలం'. సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ అవుతుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకులను అలరించనుంది. ఈ సినిమాలో సమంత, దేవ్ మోహన్ లుక్‌ను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ నీతా లుల్లా డిజైన్ చేశారు. వీటి గురించి గుణశేఖర్ మాట్లాడుతూ, "దానవీరశూరకర్ణలో ఎన్టీఆర్ నిజమైన నగలు ధరించారు. ఆ స్ఫూర్తితో మేం ఈ సినిమాలో సమంతతోపాటు ఇతర ముఖ్యమైనపాత్రలన్నింటికీ రూ.14 కోట్ల విలువైన బంగారం, వజ్రాల ఆభరణాలను ఉపయోగించాం. దాదాపు 15 కిలోల ఒరిజినల్ బంగారంతో చేసిన సినిమా మన దేశంలోనే మొదటిది. వసుంధర జువెలర్స్ మాతో అసోసియేట్ అయ్యింది. నేహా, నీతాలుల్లా డిజైన్ చేసిన జ్యువెలరీని వేసుకునేందుకు నటీనటులందరూ చాలా ఎగ్జైట్‌మెంట్‌తో షూటింగ్‌కి వచ్చేవారు. 'శాకుంతలం' అనగానే వనంలో కనిపించేదే కాదు, రాచరికంలో ఉన్న వైభవాన్ని కూడా చూసి ఆస్వాదిస్తారు' అని చెప్పారు.



ఎన్టీఆర్, జాన్వీ కపూర్, రాజమౌళి

మృగాళ్ళని భయపెట్టే హీరో కథ

ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం ఎన్టీఆర్ 30 గురువారం ఆరంభమైంది. కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎన్టీఆర్, జాన్వీ కపూర్‌పై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి క్లాప్ కొట్టగా, కొరటాల శివ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రశాంత్ నీల్ గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి యూనిట్‌కి స్క్రిప్ట్‌ను అందించారు.
ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ,'విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్యంలో ఈ కథ ఉంటుంది. ఈ కథలో మనుషుల కన్నా ఎక్కువ మృగాళ్ళు ఉంటారు. భయమంటే ఏంటో తెలియని మృగాళ్ళు. దేవుడంటే భయం లేదు. చావంటే భయం లేదు. కానీ, ఒకే ఒకటంటే వాళ్ళకి భయం. ఆ భయమేంటో మీ అందరికీ తెలిసే ఉంటుంది. భయం ఉండాలి. భయం అవసరం. భయపెట్టడానికి ఈ సినిమాలో నా ప్రధాన పాత్ర ఏ రేంజ్‌కి వెళ్తుందనేది ఎమోషనల్ రైడ్. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 5, 2024న రిలీజ్ చేస్తాం' అని తెలిపారు.



మాధవ్

కలర్‌ఫుల్ యూత్ సినిమా

రవితేజ తమ్ముడు రఘు తనయుడు మాధవ్ హీరోగా కొత్త సినిమా ప్రారంభమైంది. జేజేఆర్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై యలమంచి రాణి సమర్పణలో దర్శకురాలు గౌరీ రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు గురువారం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి. రాఘవేంద్రరావు చేతుల మీదుగా దర్శక, నిర్మాతలకు స్క్రిప్ట్‌ను అంద జేశారు. అలాగే హీరోపై క్లాప్ నివ్వగా, నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు.
ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'ఈ సినిమా దర్శకురాలు గౌరి 'పెళ్లి సందడి' ఫ్లేవర్‌లో కాకుండా పూర్తి భిన్నంగా ఉంటుంది' అని తెలిపారు. 'ఇది చాలా యూత్‌ఫుల్‌గా సాగే కలర్‌ఫుల్ సినిమా. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ ఈ కథ విని బాగా ఇంప్రెస్ అయ్యారు' అని దర్శకురాలు చెప్పారు. హీరో మాట్లాడుతూ, 'ఓ మంచి కథతో రూపొందుతున్న చిత్రంలో భాగమైనందుకు హ్యాపీగా ఉంది' అని అన్నారు.

కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్

హీరో విశ్వక్ సేన్ నటించిన కొత్త సినిమా 'దాస్ కా ధమ్కీ'. ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాత కూడా ఆయనే. ఉగాది కానుకగా విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి మంచి ఓపెనింగ్స్‌తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్‌సేన్ మీడియాతో మాట్లాడుతూ, 'మేం అనుకున్నదాని కంటే పెద్ద సక్సెస్ అయ్యింది. దాదాపు 8 కోట్ల 88లక్షలు. నా కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయి. ఫస్ట్ హాఫ్‌ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. నివేదా పేతురాజ్‌ని చాలా కొత్తగా చూపించారని ప్రశంసలు రావడం హ్యాపీగా ఉంది. ఇక నటుడిగా నేను చేసిన ద్విపాత్రాభినయానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. తెలుగులో మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఏప్రిల్ 14న హిందీలో రిలీజ్ చేస్తాం. తర్వాత మలయాళంలోనూ విడుదల చేయాలనుకుంటున్నాం. ఈ సినిమాకి సీక్వెల్ కూడా ఉంటుంది. ప్రస్తుతం సితార, రామ్ తాళ్లూరి, నా సొంత ప్రొడక్షన్‌లో సినిమాలు ఉన్నాయి. 'గామి' త్వరలోనే రిలీజ్ ఉంటుంది' అని చెప్పారు.



విశ్వక్ సేన్

పసిడి పోరుకు నిఖత్

ఆటలు

- ఫైనల్లో తెలంగాణ బాక్సర్
- లవ్లీనా, నీతూ, స్వీటీ సైతం..
- కనీసం 4 రజతాలు ఖాయం
- ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్

నవతెలంగాణ-న్యూఢిల్లీ

ఐబీఏ ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ కనీసం నాలుగు రజత పతకాలు ఖాయం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇంధిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన ఐబీఏ వరల్డ్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ సెమీఫైనల్స్‌లో నలుగురు భారత బాక్సర్లు సత్తా చాటారు. నీతూ (48 కేజీలు), నిఖత్ జరీన్ (50 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు), స్వీటీ (81 కేజీలు) సెమీఫైనల్స్‌లో పదునైన పంచ్‌లు విసిరారు. ఫైనల్లోకి ప్రవేశించి.. కనీసం రజత పతకం ఖాయం చేసుకున్నారు.

ఎదురులేని నిఖత్ జరీన్ : నాకౌట్ విజయాలతో నిరుడు ప్రపంచ చాంపియన్, కామన్‌వెల్త్ చాంపియన్‌గా నిలిచిన నిఖత జరీన్.. ప్రపంచ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో అదే జోరు చూపిస్తోంది. పదునైన, చురుకైన, తెలివైన, వేగవంతమైన పంచ్‌లతో ప్రత్యర్థులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. గురువారం జరిగిన మహిళల 50 కేజీల సెమీఫైనల్లోనూ నిఖత్ జరీన్ 5-0తో విజయం సాధించింది. కొలంబియా బాక్సర్ ఇంగ్రిట్ వెలాన్సియను చిత్తు చేసిన నిఖత్ జరీన్ అంచనాలను నిజం చేస్తూ పసిడి పోరుకు చేరుకుంది. మూడు రౌండ్లలోనూ వాలెన్సియపై తిరుగులేని ఆధిపత్యం చాటిన నిఖత్ ఐదుగురు న్యాయమూర్తుల ఏకగ్రీవ విజేతగా నిలిచింది. ఇక మహిళల 48 కేజీల విభాగంలో యువ చాంపియన్ నీతూ అదరగొట్టింది. దిమ్మదిరిగే పంచ్‌లతో ప్రత్యర్థులను హడలెత్తించి, రిఫరీలు మ్యాచ్‌ను నిలిపివేసి తనను విజేతగా ప్రకటించటం నీతూకు పరిపాటిగా వస్తోంది. కానీ సెమీఫైనల్లో నీతూ భిన్నమైన పోటీ ఎదుర్కొంది. 5-2తో కజకిస్థాన్ బాక్సర్‌ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించింది.

టోక్యో ఒలింపిక్స్ మెడలిస్ట్ లవ్లీనా బొర్గొహైన్ సైతం సెమీఫైనల్లో సత్తా చాటింది. చైనా బాక్సర్ లీ క్వియాన్‌పై 4-1తో గెలుపొందింది. ఈ టోర్నీలో కొత్త విభాగంలో పోటీపడుతున్న లవ్లీనా బొర్గొహైన్ గొప్పగా రాణించింది. చైనా బాక్సర్‌ను చిత్తు చేసి ఫైనల్స్‌కు చేరుకుంది. 81 కేజీల విభాగంలో స్వీటీ సైతం చెలరేగింది. ఆస్ట్రేలియా బాక్సర్‌పై 4-3తో పైచేయి సాధించింది. కానీ చివరి రౌండ్లో ఆధిపత్యం చూపిన స్వీటీ ఫైనల్స్ బెర్త్‌ను ఎగరేసుకుపోయింది.





శ్రీకాంత్ ఔట్

- స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్

బసెల్ : తెలుగు తేజం, మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ పోరాటానికి తెరపడింది. స్విస్ ఓపెన్‌తో ఫామ్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించిన శ్రీకాంత్ ఆశలు ఆవిరయ్యాయి. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లోనే శ్రీకాంత్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. హాంగ్‌కాంగ్ ఆటగాడి చేతిలో వరుస గేముల్లో శ్రీకాంత్ పరాజయం పాలయ్యాడు. 20-22, 17-21తో క్వార్టర్స్ బెర్త్ కోసం పోరాడినా ఫలితం దక్కలేదు. తొలి గేమ్ విరామ సమయానికి 11-10తో ముందంజలో నిలిచిన శ్రీకాంత్.. 20-16తో గేమ్ పాయింట్ దగ్గర నిలిచాడు. ఇక్కడ వరుసగా విలువైన పాయింట్లు చేజార్చుకున్న శ్రీకాంత్ 20-22తో తొలి గేమ్ కోల్పోయాడు. ఇక రెండో గేమ్‌లో హాంగ్‌కాంగ్ షట్లర్ లీ జోరు తగ్గలేదు. 5-5, 6-6 తర్వాత శ్రీకాంత్ ఏ దశలోనూ ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయాడు. మరో షట్లర్ మిథున్ మంజునాథ్ 18-21, 10-21తో చైనీస్ తైపీ షట్లర్ చేతిలో కంగుతిన్నాడు.

ఆ బాధ్యత ఆటగాళ్లదే!

- ఐపీఎల్‌లో పని భారంపై రోహిత్ శర్మ

చెన్నై : ఐపీఎల్16లో పని భారం మేనేజిమెంట్ బాధ్యత ఆటగాళ్లదేనని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డే అనంతరం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. వరల్డ్‌కప్ కోసం ఫిట్‌నెస్ నిలుపుకోవాల్సిన బాధ్యత ఆటగాళ్లపై ఉందని అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'భారత క్రికెటర్ల పని ఒత్తిడి, పని భారం మేనేజ్‌మెంట్ బాధ్యత ఇప్పుడు పూర్తిగా ఐపీఎల్ ప్రాంఛైజీల చేతుల్లోనే ఉంది. ఐపీఎల్ సమయంలో ఆటగాళ్లను ప్రాంఛైజీలు సొంతం చేసుకున్నాయి. వరల్డ్‌కప్ ప్రాబబుల్స్ జాబితాలో ఉన్న ఆటగాళ్ల వినియోగంపై జట్లకు ఇప్పటికే సమాచారం అందించాం. కానీ, అంతిమంగా ప్రాంఛైజీలు, ఆటగాళ్లే ఈ అంశంలో నిర్ణయం తీసుకోవాలి. జట్టులో ఎవరూ చిన్నవారు లేరు, ఫిట్‌నెస్ గురించి వారికే బాగా తెలుసు. ఏమైనా ఇబ్బంది అనిపిస్తే తక్షణమే సమాచారం అందించాలి. 1-2 మ్యాచులకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించాలి. కానీ ఇది జరుగుతుందని నేను అనుకోవటం లేదు. ప్రపంచకప్‌లో కీలకంగా మారనున్న క్రికెటర్లు ఆ విషయాన్ని గమనంలో ఉంచుకుని ఐపీఎల్‌లో ఫిట్‌నెస్ జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ విషయంలో ఆటగాళ్లదే బాధ్యత' అని రోహిత్ శర్మ అన్నాడు. ఇక ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో మూడు మ్యాచుల్లోనూ తొలి బంతికే వికెట్ కోల్పోయిన సూర్యకుమార్ యాదవ్‌కు రోహిత్ శర్మ మద్దతుగా నిలిచాడు. ' ఈ విషయాన్ని ఎలా చూడాలో నాకు తెలియదు. కానీ సూర్య కుమార్ మూడు మంచి బంతులకు అవుటయ్యాడు. సూర్య స్పిన్ బాగా ఆడతాడు. చివరి 15-20 ఓవర్లు అతడి ఆట శైలికి సరిపోతాయి. అందుకు అతడికి చివరన బ్యాటింగ్‌కు పంపించామని' అని రోహిత్ అన్నాడు.



Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886